ప్రతి అక్షరం - ప్రజల కోసం
# రోమింగ్ న్యూస్
తెలుగు దినపత్రిక
యాదాద్రి భువనగిరి
పేజీలు : 8
సంపుటి : 3
సంచిక : 37
ఆదివారం 7 జూలై 2024 | చీఫ్ ఎడిటర్ : గొట్టిపర్తి భాస్కర్ | HYDERABAD, KARIMNAGAR, KHAMMAM, NALGONDA, NIZAMABAD, WARANGAL, MAHABUBNAGAR.RANGAREDDY, MEDAK, ADILABAD

## ప్రభుత్వ సలహాదారుగా కేకే
### కేబినెట్ ర్యాంక్ కల్పిస్తూ ఉత్తర్వులు



హైదరాబాద్,జూలై 6 : మాజీ ఎంపీ, సీనియర్ నేత కే.కేశవరావు ప్రభుత్వ సలహాదారుగా నియమితులయ్యారు. ఆయనకు కేబినెట్ హోదా కల్పిస్తూ ప్రభుత్వం జీవో జారీ చేసింది. బీఆర్ ఎస్ పార్టీలో సీనియర్ లీడర్ గా, కేసీఆర్ కు సన్నిహితుడిగా కొనసాగిన కేకే .. ఈ మధ్యే ఏఐసిసి చీఫ్

# విభజన సమస్యల పరిష్కారానికి
# రెండు కమిటీలు
## సీఎంలు చంద్రబాబు, రేవంత్‌రెడ్డి భేటీలో నిర్ణయం

విభజన సమస్యలపై సానుకూలంగా సీఎంల భేటీ

హైదరాబాద్‌లో గంటా 45 నిమిషాలు చర్చలు

తొలుత సీఎస్‌లతో అధికారుల కమిటీ

2 రాష్ట్రాల నుంచి ముగ్గురేసి అధికారులు

రెండు వారాల్లో ఈ బృందం చర్చలు

ఈ స్థాయిలో సమస్యలు తేలకపోతే ఇరు రాష్ట్రాల మంత్రులతో కమిటీ

వారు పరిష్కరించిన సమస్యలకు ముఖ్యమంత్రుల ఆమోదం

డ్రగ్స్ కట్టడికి అదనపు డీజీలతో సమన్వయ కమిటీ ఏర్పాటు

విలేకరులతో ఉమ్మడిగా మాట్లాడిన డిప్యూటీ సీఎం భట్టి, మంత్రి అనగాని



.. వివరాలు 2లో

రాష్ట్ర విభజన సమస్యల పరిష్కారానికి రెండు తెలుగు రాష్ట్రాలూ ముందడుగు వేశాయి. ఇందుకోసం రెండు కమిటీలు వేయాలని సీఎంల సమావేశం నిర్ణయించింది. ఇరు రాష్ట్రాల మంత్రులతో ఒక కమిటీ, అధికారులతో మరో కమిటీ నియమిస్తారు. ముందుగా ప్రభుత్వ ప్రధాన కార్యదర్శుల ఆధ్వర్యంలో కమిటీ వేస్తారు. ఇందులో ఒక్కో రాష్ట్రం నుంచి సీఎసతో కలిపి ముగ్గురేసి అధికారులుంటారు. తమ స్థాయిలో పరిష్కారమయ్యే సమస్యలపై ఈ కమిటీ దృష్టి సారిస్తుంది. అప్పటికీ సమస్యలు పరిష్కారం కాకపోతే.. మంత్రులతో మరో కమిటీ వేయాలని సీఎంలు నిర్ణయించారు.



## నేడు గోల్కొండ బోనాలు

భారీగా ఏర్పాట్లు చేసిన ప్రభుత్వం

భారీగా పోలీసు బందోబస్తు

బోనాల ఏర్పాట్లకు మంత్రుల నిధులు విడుదల

ఆలయాలకు చెక్కులు పంపిణీ చేసిన మంత్రులు



హైదరాబాద్,జూలై 6 : తెలంగాణలో ఆషాఢ బోనాల పండుగను ఎంతో భక్తితో చేసుకుంటారు. ఆదివారం గోల్కొండ బోనాలతో పండగలు ప్రారంభం అవుతాయి. తరవాత సికిందరాబాద్ ఉజ్జయిని మహంకాళి అమ్మవారికి బోనమెత్తుతారు. తరవాత

మిగతా 2 లో



## హామీల అమలులో రేవంత్ విఫలం

కాంగ్రెస్‌కు దమ్ముంటే.. ఫిరాయించిన ఎమ్మెల్యే స్థానాల్లో ఎన్నికలకు వెళ్లాలి

26 మంది బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు టచ్‌లో ఉన్నారని చెప్పడం కాదు.. రాజీనామా చేయించి గెలిపించుకోండి

ఉప ఎన్నికలు జరిగితే అన్ని సీట్లూ బీజేపీకే

బీఆర్ఎస్ బాటలోనే కాంగ్రెస్.. ఇదేనా పాంచ్ న్యాయ్?

కేంద్ర మంత్రి పదవితో చేతులు కట్టేసినట్లయింది..

అయినా నా దూకుడు ఆగదు: బండి సంజయ్

వనపర్తి బీజేపీ నాయకుడు శ్రీధర్‌రెడ్డి హత్యపై ఐజీకి ఫోన్

.. వివరాలు 2లో


# బీఆర్ఎస్‌కు వరుస షాక్‌లు

తలలు పట్టుకుంటున్న బీఆర్ఎస్ నేతలు

ఎవరు పార్టీ వీడుతారో అర్థం కాని పరిస్థితి

సైలెంట్‌గా చేరిపోయిన బండ్ల కృష్ణమోమన్ రెడ్డి

తెలంగాణలో అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల తర్వాత ఊహించని పరిణామాలే చోటుచేసుకుంటున్నాయి. ప్రతిపక్ష బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, కీలక నేతలు ఎప్పుడు గులాబీ కండువా తీసేసి.. కాంగ్రెస్ కండువా కప్పుకుంటారో తెలియని పరిస్థితి ఉంది. ఇప్పటికే ఆరుగురు ఎమ్మెల్యేలు, ఆరుగురు ఎమ్మెల్సీలు కారు దిగి హస్తం గూటికి చేరడం.. మరో ఆరుగురు ఎమ్మెల్యేలు రెడీగా ఉన్నారనే వార్తలతో పార్టీ పరిస్థితి ఏంటనేది హైకమాండ్‌కే తెలియక తలలు పట్టుకుంటోంది..! ఈ క్రమంలో గద్వాల ఎ మ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి కూడా సిఎం రేవంత్ సమక్షంలో కాంగ్రెస్ కండువా కప్పుకున్నారు.



హైదరాబాద్,జూలై6 : మూకుమ్మడిగా కాకుండా ఒకకొొక్కరుగా పార్టీని వీడడం అర్థం కావడం లేదు. సరిగ్గా ఈ క్రమంలోనే తెలంగాణ భవన్ వేదికగా జరుగుతున్న బీఆర్ఎస్ కీలక సమావేశానికి పార్టీ సీనియర్ ఎమ్మెల్యేలు డుమ్మా కొట్టడం రాష్ట్ర రాజకీయాల్లో చర్చనీయాంశం అవుతోంది. అసలే మరో ఆరుగురు గులాబీ పార్టీ ఎమ్మెల్యేలు కాంగ్రెస్ కండువా కప్పుకోవడానికి రంగం సిద్ధం

మిగతా 2 లో



## గుట్టలో తిరుమల తరహాలో క్యూకాంప్లెక్స్!

కొండపై మందుబాబుల గుర్తింపునకు బ్రీత్‌ఎనలైజర్లు

యాదగిరిగుట్ట ఈవో భాస్కర్‌రావు వెల్లడి

భువనగిరి , జూలై 6: తిరుమల తరహాలో యాదగిరిగుట్ట ఆలయంలో స్వయంభువులకు ఎదురుగా క్యూకాంప్లెక్స్‌ను ఏర్పాటు చేయాలని అనుకుంటున్నామని యాదగిరిగుట్ట దేవస్థానం ఈవో భాస్కర్‌రావు చెప్పారు. ఈ మేరకు శనివారం విలేకరులతో మాట్లాడిన ఆయన.. ప్రతీ భక్తుడికి ఇకనుంచి నిత్యం శఠగోపం, ఆశీర్వచనం అందజేస్తామని తెలిపారు. భక్తుల కోసం బస్టాండ్ ప్రాంగణంలో కొత్తగా నిర్మించిన మరుగుదొడ్లను ఈ నెల 10న

మిగతా 2 లో



## స్వేచ్ఛా వాణిజ్యాన్ని కొలిక్కి తెద్దాం
### భారత్-యూకే ప్రధానుల అంగీకారం

న్యూఢిల్లీ, జూలై 6: భారత్-బ్రిటన్ దేశాల మధ్య పరస్పర ప్రయోజనకరమైన, స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందాన్ని (ఎఫ్‌టీఏ) వీలైనంత త్వరగా కొలిక్కి తెచ్చే దిశగా పని చేయాలని ఇరు దేశాల ప్రధానులు అంగీకరించారు. యూకే సార్వత్రిక ఎన్నికల్లో ఘన విజయం సాధించి, ప్రధానిగా బాధ్యతలు చేపట్టిన కియర్ స్టార్మర్‌కు మరోసారి అభినందనలు తెలిపిన ప్రధాని మోదీ.. త్వరలో భారత పర్యటనకు రావాలంటూ ఆయన్ను ఆహ్వానించారు. శనివారం ఉదయం స్టార్మర్‌కు మోదీ ఫోన్ చేసి మాట్లాడారు.



## అయోధ్యలో బీజేపీతో పాటు రామాలయ ఉద్యమాన్నీ ఓడించాం

గుజరాత్‌లోనూ ఆ పార్టీకి అయోధ్యగతే

అసెంబ్లీ ఎన్నికల్లో తప్పక ఓడిపోతుంది

ఇది తథ్యం.. రాసిపెట్టుకోండి: రాహుల్

అహ్మదాబాద్, జూలై 6 : అయోధ్యలో బీజేపీ అభ్యర్థిని ఓడించడం ద్వారా.. అడ్వాణీ ప్రారంభించిన రామాలయ ఉద్యమాన్ని ఇండియా కూటమి నీరుగార్చిందని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ వివాదాస్పద వ్యాఖ్యలు చేశారు. గుజరాత్‌లో కూడా బీజేపీకి అయోధ్యలో పట్టిన గతే పడుతుందని, రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో

మిగతా 2 లో

ప్రతి అక్షరం - ప్రజల కోసం
రోమింగ్ న్యూస్
తెలుగు దినపత్రిక
ఆదివారం 7
జూలై 2024





# విభజన సమస్యల పరిష్కారానికి రెండు కమిటీలు

హైదరాబాద్, జూలై 6 : ఈ మంత్రుల కమిటీ పరిష్కరించిన సమస్యలకు ముఖ్యమంత్రుల స్థాయిలో ఆమోదించాలన్న నిర్ణయానికి వచ్చారు. రెండు రాష్ట్రాల మధ్య అపరిష్కృతంగా ఉన్న అంశాలపై శనివారం హైదరాబాద్‌లోని ప్రజాభవన్‌లో ఏపీ సీఎం చంద్రబాబు, తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి సమావేశమయ్యారు. సాయంత్రం 6 గంటలకు ప్రారంభమైన సమావేశం రాత్రి 7.45 గంటల వరకు కొనసాగింది. ఈ సమావేశంలో తెలంగాణ నుంచి సీఎం రేవంత్‌రెడ్డితో పాటు డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, పరిశ్రమలు, ఐటీ, శాసన సభా వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, బీసీ సంక్షేమం, రవాణా శాఖల మంత్రి పొన్నం ప్రభాకర్, ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్‌రెడ్డి, ప్రభుత్వ సలహాదారు(ప్రొటోకాల్) హర్కర వేణుగోపాలరావు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి, ఆర్థిక శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి కె.రామకృష్ణారావు, ఇతర సీనియర్ అధికారులు పాల్గొన్నారు. ఆంధ్ర నుంచి చంద్రబాబుతో పాటు రెవెన్యూ, రిజిస్ట్రేషన్ల శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్, రోడ్లు-భవనాల శాఖ మంత్రి బీసీ జనార్దన్‌రెడ్డి, పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కందుల దుర్గేశ్, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నీరబ్ కుమార్ ప్రసాద్, ఆర్థిక శాఖ ముఖ్యకార్యదర్శి పీయూషకుమార్, ఇతర సీనియర్ అధికారులు పాల్గొన్నారు. బాబు ప్రజాభవన్‌కు రాగానే.. రేవంత్‌రెడ్డి సాదర స్వాగతం పలికారు. ఆయనకు పుష్పగుచ్ఛం ఇచ్చి, శాలువా కప్పి సత్కరించారు. తెలంగాణ ప్రముఖ కవి కాళోజీ నారాయణరావు రాసిన 'నా గొడవ' పుస్తకాన్ని చంద్రబాబుకు బహూకరించారు. రేవంత్, మల్లు భట్టి విక్రమార్కలకు చంద్రబాబు వేంకటేశ్వరస్వామి చిత్ర పటాన్ని బహూకరించారు. భేటీ ముగిశాక భట్టి విక్రమార్క, అనగాని సత్యప్రసాద్ మీడియాకు వివరాలు వెల్లడించారు. విభజన అంశాలపై లోతుగా చర్చించినట్లు తెలిపారు.

'నిజానికి విభజనకు సంబంధించిన చాలా సమస్యలు గత పదేళ్లుగా పరిష్కారానికి నోచుకోలేదు. వీటన్నిటిపై త్వరితగతిన చర్చించుకుని, ముందుకు వెళ్లాలన్న ఉద్దేశంతో ఈ సమావేశాన్ని ఏర్పాటు చేశాం. విభజన చట్టంలో పొందుపరచిన అంశాలు, ఇతరత్రా పరిష్కారానికి నోచుకోని అంశాలు కూడా చర్చకు వచ్చాయి. అయితే... ఈ సమస్యలన్నింటికీ సమాధానాలు, పరిష్కారాలు వెంటనే దొరుకుతాయని అనుకోలేదు. పరిష్కార మార్గాలకు, విధానపరమైన నిర్ణయం తీసుకోవడానికి ఒక వ్యవస్థను ఏర్పాటు చేసుకోవాల్సిన అవసరం ఉంది. అందుకే సీఎంలు కూలంకషంగా చర్చించుకుని ఒక నిర్ణయానికి వచ్చారు. విభజన సమస్యల పరిష్కారానికి ఉన్నత స్థాయి అధికారులతో కూడిన



కమిటీని వేయాలని నిర్ణయించాం. రెండు వారాల్లోగా ఈ కమిటీ సమావేశమై, వారి స్థాయిలో పరిష్కారమయ్యే సమస్యలపై చర్చిస్తుంది. ఈ కమిటీ స్థాయిలో పరిష్కారంకాని సమస్యలు ఏవైనా ఉంటే.. రెండు రాష్ట్రాల మంత్రులతో కూడిన మరో కమిటీని వేయాల నిర్ణయించాం. మంత్రుల కమిటీ కూడా సమావేశాలు నిర్వహించి, వారి స్థాయిలో సమస్యలను చర్చిస్తుంది. ఇది చర్చించి, పరిష్కరించే అంశాలను ముఖ్యమంత్రులిద్దరూ ఆమోదిస్తారు. అప్పటికీ పరిష్కారం కాకపోతే సీఎంల స్థాయిలో మళ్లీ సమావేశాలు నిర్వహించుకుని పరిష్కార దిశగా ముందుకు వెళ్లాలని నిర్ణయించాం' అని భట్టి తెలిపారు. అన్ని అంశాలను చర్చించడానికే ఈ రెండు కమిటీలు వేస్తున్నామని స్పష్టం చేశారు. సీఎంల సమావేశంలో మరో అతి ముఖ్యమైన నిర్ణయం కూడా తీసుకున్నట్లు చెప్పారు. వివిధ సరిహద్దుల నుంచి రకరకాల డ్రగ్స్ వస్తున్నాయని.. వీటి నియంత్రణ కోసం ఇరు రాష్ట్రాల అదనపు డీజీ స్థాయి అధికారులతో సమన్వయ కమిటీ వేయాలని నిశ్చయించామని.. ఈ మహమ్మారి నుంచి రెండు రాష్ట్రాలను కాపాడాలని విధానపరమైన నిర్ణయం తీసుకున్నామని తెలిపారు.



# హామీల అమలులో రేవంత్ విఫలం

హైదరాబాద్, జూలై 6 : 'మీకు ప్రజాబలం ఉన్నట్లయితే ఫిరాయించిన ఎమ్మెల్యేలతో రాజీనామాలు చేయించి ఉప ఎన్నికలకు వెళ్లండి. 26 మంది బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు టచ్‌లో ఉన్నారని చెప్పడం కాదు. ధైర్యముంటే, వారందరితో రాజీనామా చేయించి గెలిపించుకోండి' అని కాంగ్రెస్‌కు బీజేపీ నేత, కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ సవాల్ చేశారు. కేకేతో రాజీనామా సరే.. బీఆర్ఎస్ నుంచి వచ్చిన ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలతో ఎందుకు చేయించలేదు? అని నిలదీశారు. కాంగ్రెస్ మ్యానిఫెస్టోలోని పాంచ్ న్యాయ్ ప్రకారం ఒక పార్టీ గుర్తుపై గెలిచిన నాయకుడు ఫిరాయింపునకు పాల్పడితే అనర్హత వేటు వేయాలని ఉందని.. మరి రాష్ట్రంలో చేస్తున్నది ఏమిటని ఆయన ప్రశ్నించారు. ఒకవేళ ఉప ఎన్నికలు నిర్వహిస్తే అన్ని సీట్లను బీజేపీనే గెలుచుకుంటుందని.. తమ సీట్లు 34కు పెరిగి ప్రధాన ప్రతిపక్షం అవుతామని సంజయ్ పేర్కొన్నారు.

ఏ పార్టీ ఎమ్మెల్యే అయినా చేరాలనుకుంటే రాజీనామా చేసి రావాలనేది బీజేపీ విధానమని, మునుగోడు, హుజూరాబాద్‌లో ఇలానే చేశామని వివరించారు. శనివారం బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో సంజయ్ మీడియాతో చిట్‌చాట్‌గా మాట్లాడారు. బీఆర్ఎస్ బాటలోనే కాంగ్రెస్ ప్రభుత్వం నడుస్తోందని ప్రధాన సమస్యల నుంచి ప్రజల దృష్టి మళ్లించేందుకు బీఆర్ఎస్ ఎమ్మెల్యేను చేర్చుకుంటోందని ఆరోపించారు. బీజేపీ ఎమ్మెల్యేలున్న నియోజకవర్గాలకు.. ఓడిపోయిన కాంగ్రెస్ అభ్యర్థుల ద్వారా అభివృద్ధి పనులు మంజూరు చేయిస్తున్నారని, ఇది ఎంతవరకు సమర్థనీయం? అని ప్రశ్నించారు. కేంద్రం కూడా బీజేపీ పాలిత రాష్ట్రాలకే నిధులిస్తే పరిస్థితి ఎలా ఉంటుందో ఊహించుకోవాలని కాంగ్రెస్ నాయకులకు సంజయ్ సూచించారు. బీఆర్ఎసలాగే వ్యవహరిస్తే కాంగ్రెస్ వారి ఉద్యోగాలు గల్లంతు కావడం ఖాయమని హెచ్చరించారు.

**ఎంఐఎం గోడ మీది పిల్లి..**

వచ్చే జీహెచ్ఎంసీ ఎన్నికల్లో బీజేపీ, ఎంఐఎం మధ్యే పోటీ ఉండబోతోందని సంజయ్ అన్నారు. కాంగ్రెస్, బీఆర్ఎస్.. ఎంఐఎం ఓట్ల కోసం పాకులాడుతాయని విమర్శించారు. ఎంఐఎం గోడ మీది పిల్లి.. ఏ పార్టీ అధికారంలో ఆ పార్టీ పంచన చేరుతుందని మండిపడ్డారు. జీహెచ్ఎంసీ సమావేశంలో ప్రజా సమస్యలపై బీజేపీ కార్పొరేటర్లు ప్రశ్నిస్తే.. మహిళలు అని కూడా చూడకుండా ఎంఐఎం కార్పొరేటర్లు దాడి చేయడం సిగ్గుచేటని విమర్శించారు. బీజేపీ కార్యకర్తలు తలచుకుంటే వారు మిగతా ప్రాంతాలకు వెళ్లగలరా? అని ప్రశ్నించారు. కుటుంబం వ్యాపారాలు కాపాడుకోవడానికి, ఆస్తులు సంపాదించుకోవడానికి సీఎం రేవంత్‌రెడ్డి వద్దకు వెళ్తున్నారు తప్ప, ప్రజా సమస్యలపై కార్పొరేటర్లను ఎప్పుడైనా తీసుకువెళ్లారా?అని ఒవైసీని నిలదీశారు.

ఏడాదిలోగా 2 లక్షల ఉద్యోగాలు ఇస్తామన్న కాంగ్రెస్, ఏడు నెలల్లో ఒక్కరికీ ఉద్యోగం ఇవ్వలేదని ఆరోపించారు. మిగతా 5 నెలల్లో ఇవ్వడం సాధ్యమా? అని సంజయ్ ప్రశ్నించారు. విభజనచట్టంలోని అంశాలపై తెలుగు రాష్ట్రాల సీఎంలు సమావేశం కావడాన్ని స్వాగతిస్తున్నామన్నారు. కానీ.. గతంలో మాదిరిగా చేపల పులుసు, రొయ్యల వేపుడు పేరుతో తెలంగాణకు అన్యాయం జరిగే నిర్ణయాలు తీసుకోవద్దని కోరారు. కొంతమంది గోతికాడ నక్కలా సీఎంల భేటీని అడ్డం పెట్టుకుని సెంటిమెంట్ రెచ్చగొట్టి లబ్ధిపొందాలని చూస్తున్నారని, ఆ అవకాశం ఇవ్వొద్దని కోరారు. కేంద్రమంత్రి పదవితో చేతులు కట్టేసినట్లు అయిందని.. అయినా తన దూకుడు తగ్గదని సంజయ్ సరదాగా వ్యాఖ్యానించారు.

**50రోజులైనా నిందితుల్ని అరెస్ట్‌చేయలేదేం?**

వనపర్తి జిల్లా చిన్నంబావి మండలం లక్ష్మీపూర్ గ్రామ బీజేపీ సీనియర్ నేత శ్రీధర్ రెడ్డి హత్య జరిగి 50 రోజులు కావొస్తున్నా నిందితులను అరెస్ట్ చేయకపోవడం పట్ల బండి సంజయ్ అసహనం వ్యక్తం చేశారు. తక్షణం నిందితులను పట్టుకోవడంతో పాటు తగిన చర్యలు తీసుకోవాలని ఐజీ సుధీర్‌ను ఆదేశించారు. శ్రీధర్‌రెడ్డి తండ్రి బొడ్డు శేఖర్‌రెడ్డి కుటుంబ సభ్యులు సహా పలువురు బీజేపీ నాయకులు శనివారం రాష్ట్ర కార్యాలయంలో సంజయ్‌ని కలిసి వినతిపత్రం అందజేశారు. రాజకీయ ఒత్తిళ్ల కారణంగా, అసలైన నిందితులను వదిలేసి తమ సన్నిహితులను పిలిచి హింసిస్తూ కేసును పక్కదారి పట్టిస్తున్నారని శేఖర్‌రెడ్డి వాపోయారు. వెంటనే స్పందించిన సంజయ్ ఐజీకి ఫోన్ చేశారు. నిందితులను అరెస్ట్ చేయకపోవడానికి కారణాలను తెలుసుకున్నారు.

# నేడు గోల్కొండ బోనాలు

**మొదటి పేజీ తరువాయి**

పాతబస్తీ లాల్‌దర్వాజ అమ్మవారి బోనాలు వరుస ఆదివారాల్లో జరుగుతాయి. గోల్కొండ బోనాల జాతర ఆదివారం నుంచి ప్రారంభం కానుంది. కోటలోని అమ్మవారికి తొలి బోనం సమర్పించడంతో ప్రారంభమయ్యే ఈ వేడుక సిటీలో దాదాపు నెల రోజుల పాటు జరగనుంది. కోటలోని అమ్మవారికి తొ÷-టటెల, ఫలహార బండ్ల ఊరేగింపులు, రంగం, బలిగంప ఊరేగింపు వంటి వాటితో నగర వీధులు కోలాహలంగా మారనున్నాయి. ఈ నెల 14న సికింద్రాబాద్ ఉజ్జయిని మహంకాళి అమ్మవారికి, 21న లాల్ దర్వాజ శ్రీ సింహవాహిని అమ్మవారికి యాత్రికులు బోనాలు సమర్పిస్తారు. తిరిగి గోల్కొండ కోటలో బోనాల సమర్పణతో వేడుక ముగియనుంది. జాతర ప్రారంభ సూచికగా జగదాంబిక అమ్మవారి ఆలయ మార్గంలోని మెట్లకు స్థానికులు శుక్రవారం పూజలు చేశారు. సిటీలో అత్యంత వేడుకగా జరిగే బోనాల జాతర కోసం అన్ని ఏర్పాట్లు చేసినట్లు అధికారులు చెప్పారు. సిటీలోని అమ్మవారి ఆలయాలను అందంగా ముస్తాబు చేసినట్లు వెల్లడించారు. సంబరాలు ప్రశాంతంగా జరిగేలా పలు సెన్సిటివ్ ఏరియాలలో బలగాలను మోహరిస్తున్నట్లు పోలీసులు తెలిపారు. ఆషాడ మాసంలో బోనాల శోభతో రాష్ట్రమంతట కూడా అమ్మవారి ఆలయాల్లో ఆదివారం, గురువారం బోనాలను సమర్పిస్తారు. ఈ నేపథ్యంలో ఈసారి కూడా బోనాల పండుగ ఆదివారం జులై 7 నుంచి ప్రారంభంకానుంది. తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలను రాష్ట్ర, దేశ వ్యాప్తంగా నిలిచేలా ఉత్సవాలు నిర్వహించాలని సీఎం ఆదేశించారని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. శనివారం బేగంపేట హోటల్ హరితా టూరిజం ప్లాజాలో ఆషాఢ మాసం బోనాల దశాబ్ది ఉత్సవాలు 2024కి సంబంధించిన దేవాలయాల కమిటీలకు చెక్కుల పంపిణీ కార్యక్రమం జరిగింది. ముఖ్య అతిథులుగా దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ, హైదరాబాద్ ఇన్చార్జి మంత్రి పొన్నం ప్రభాకర్ హాజరయ్యారు. దశాబ్ది ఉత్సవాల వేళ బోనాలను పటిష్టంగా నిర్వహిస్తామని మంత్రి సురేఖ తెలిపారు. తమకు ఇప్పుడు కలిసి వచ్చిందని అన్నారు. ఈ సందర్భంగా మాట్లాడిన మంత్రి అందరికీ ఆషాఢ మాస బోనాల ఉత్సవాల శుభాకాంక్షలు తెలిపారు. రాష్ట్రమంతా సమృద్ధిగా వర్షాలు పడి, మంచి పంటలు పండాలని ప్రజలంతా సంతోషాలతో ఉండలని అమ్మవారిని కోరుకుంటున్నామన్నారు. జూలై 7వ తేదీ నుండి గోల్కొండ బోనాలతో ఆషాఢ మాస బోనాల ఉత్సవాలు ప్రారంభమవుతాయన్నారు. తెలంగాణ ఆషాఢ మాస దశాబ్ది బోనాల ఉత్సవాలను ఘనంగా జరపడానికి ప్రభుత్వం తరుపున అన్ని ఏర్పాట్లు పూర్తి చేస్తున్నామని మంత్రి పొన్నం ప్రభాకర్ చెప్పారు. అధికారులను, స్థానిక దేవాలయాల కమిటీలను సమన్వయం చేసుకుంటూ ఉత్సవాలు విజయవంతం అయ్యేలా చేస్తున్నామని చెప్పారు. ప్రభుత్వం ఎన్ని ఏర్పాట్లు చేసినా ఉత్సవాల విజయవంతానికి హైదరాబాద్ ప్రజల సహకారం కావాలని అన్నారు. ఏ విధమైన సమస్య రాకుండా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వం తరుపున అధికారులను ఆదేశించామన్నారు. శాంతి భద్రతలను కాపాడుతూ ఉత్సవాలను విజయవంతం చేయడానికి

అందరూ భాగస్వామ్యం కావాలని చెప్పారు. దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ.. సీఎం రేవంత్ రెడ్డితో మాట్లాడి అదనపు నిధులు తీసుకొచ్చారన్నారు. నిర్వహణలో ఎలాంటి లోటుపాట్లు లేకుండా జాగ్రత్త పడాలని సూచించారు. ఇదిలావుంటే ఆషాడమాసంలో గ్రామదేవతలను పూజించే సంప్రదాయం విస్తృతంగా కనపిస్తుంది. ముఖ్యంగా గ్రామాల్లో ఈ సంప్రదాయాలు ఎక్కువగా కనిపిస్తాయి. బోనాల విషయానికొస్తే సికింద్రాబాద్, హైదరాబాద్ తో పాటూ తెలంగాణ వ్యాప్తంగా,రాయలసీమలో కొన్ని ప్రాంతాల్లో ఉండే హిందువులు జరుపుకుంటారు. భాగ్యనగరంలో బోనాలంటే ఆ కళే వేరు. దీన్నే ఆషాడం జాతర అనికూడా పిలుస్తారు. 1869లో జంట నగరాలలో ప్లేగువ్యాధి వ్యాపించినప్పుడు అమ్మవారి ఆగ్రహానికి గురయ్యామని భావించిన ప్రజలంతా అమ్మను శాంతింపజేసేందుకు ఈ పండుగ చేయడం ప్రారంభించారు. ఈ ఉత్సవం ముందుగా గోల్కొండలో కొలువై ఉన్న మహంకాళీ ఆలయం నుంచి ప్రారంభమై సికింద్రాబాద్, పాతబస్తీ ఆలయాల్లో వరుసగా జరుగుతుంది. ఈఉత్సవాల వేడుకల్లో ప్రధానమైనవి 8 అంగాలు.. ఘటోత్సవం, బోనాలు సమర్పించడం మొదలు.. రంగం, నిమజ్జనం వరకు ఉంటాయి. ప్రత్యేకమైన ఘటం (కలశం)లో అమ్మవారిని ఆవాహనచేసి ఊరేగింపుగా తీసుకెళతారు. బోనాలు ప్రారంభమైన మొదటి రోజు( జులై 7నుంచి) నుంచి పద్నాలుగో రోజు వరకూ ప్రతి రోజూ రెండు పూటలా అమ్మవారు కలశం రూపంలో నగరాల్లో, ఊర్లలో తిరుగుతూ భక్తుల నుంచి పూజలందుకుంటుంది. ఘటం అంటే కళశం నగరవీధులగుండా ఉరేగింపుగా తీసుకెళతారు. ఈ ఘటంపై అమ్మవారి రూపాన్ని చిత్రీకరిస్తారు. ఆలయ పూజారి ఒళ్లంతా పసుపు పూసుకుని ఘటాన్ని ఊరేగిస్తారు.. బోనం అంటే భోజనం..అనుక్షణం కాపాడే శక్తి స్వరూపిణికి కృతజ్ఞతా పూర్వకంగా సమర్పించే ఆహారం. ఎవరెవరు ఎలాంటి మొక్కులు తీర్చుకుంటామని మొక్కుకున్నారో అవన్నీ అమ్మకు చెల్లిస్తారు. ముఖ్యంగా చక్కెరపొంగలి, బెల్లపు పొంగలి, కట్టెపొంగలి, పసుపు అన్నం ఇలా వివిధ రకాల ఆహారాన్ని సమర్పిస్తారు. ఇల్లు వాకిలి శుభ్రంచేసి , తలకు స్నానం ఆచరించి, నూతన వస్త్రాలు ధరించి ..నైవేద్యం తయారు చేస్తారు. పసుపు, కుంకుమ, వేపాకులతో అలంకరించిన పాత్రలో అన్నాన్ని ఉంచి దానిపై మూతపెట్టి దీపం వెలిగించి..గుంపుగా వెళ్లి మొక్కులు చెల్లించుకుంటారు. సర్వ రోగనివారిణి అయిన వేపాకులను ఎన్నో ఔషధ గుణాలన్న పసుపునీటిలో ముంచి అమ్మవారికి సమర్పించే ఆచారాన్నే వేపాకు సమర్పించడం అంటారు. వానాకాలం మొదలైన సందర్భంగా వ్యాపించే క్రిమికీటకాలను తరిమికొట్టేందుకు క్రిమినాశినిగా వేపాకు ఉపయోగపడుతుంది... పైగా అమ్మవారికి అత్యంత ప్రీతికరమైన వృక్షం కూడా ఇదే. బోనాలు జరుపుకునే రోజు భక్తులంతా..నియమ నిష్టలతో తయారు చేసిన నైవేద్యాలను తీసుక ొచ్చి బండ్లలో పెట్టిన తర్వాత ఆ బండి ఆలయం చుట్టూ ప్రదక్షిణ చేస్తుంది. దీనినే ఫలహారబండి ఉత్సవం అంటారు. పోతురాజు అంటే ఏడుగులు అమ్మవార్లకు సోదరుడు. బోనాలు పండుగలో పోతురాజులే ప్రత్యేక ఆకర్షణ. ప్రతి బస్తీనుంచి పోతురాజు అమ్మవారి ఆలయం వరకూ విన్యాసాలు చేసుకుంటూ వెళతారు. కాళ్ళకి గజ్జెలుకట్టి, ఒళ్ళంతా పసుపు పూసుకుని, పసుపు నీటిలో ముంచిన ఎర్రటి వస్త్రాన్ని ధరించి...కళ్లకు కాటుక, కుంకుమతో పెద్ద బొట్టు, నడుముకు వేపాకు చుట్టి..పసుపు రంగు కొరటా ఝుళిపించి నాట్యం చేస్తూ ఫలహారం బండి ముందు నడుస్తాడు.

రంగం: బోనాలలో చివరి రోజు జరిగే ముఖ్యమైన ఘట్టం రంగం. అమ్మవారి సన్నిధికి ఎదురుగా ముఖమంటపంలో ఉన్న మాతంగీశ్వరి ఆలయంలో అమ్మవారికి ఎదురుగా ఓ స్త్రీ మట్టి కుండ మీద నిలబడి భవిష్యవాణి చెబుతుంది. దేశ రాజకీయం, వ్యవసాయం, వ్యాధులు, ప్రకృతి వైపరీత్యాల గురించి అమ్మవారు భవిష్యవాణి చెబుతుంది. రంగం ముగిసిన మర్నాడు పోతురాజులు అమ్మవారి సన్నిధిలో భక్తితో తాండవం చేస్తారు. ఆ సందర్భంలో సొరకాయ, ఎర్ర గుమ్మడికాయ వంటి కూరగాయల్ని పగుల గొట్టి అమ్మవారికి బలి ఇస్తారు. అప్పట్లో జంతువులను బలిచ్చేవారు.బలిచ్చే కార్యక్రమం అయిపోయిన తర్వాత అమ్మవారి చిత్రపటాన్ని అలంకరించి కలశాలతో పాటూ ఏనుగుపై ఎక్కించి మంగళవాయిద్యాల మధ్య ఊరేగించి నిమజ్జనం చేస్తారు

# డాక్టర్ బాబు జగ్జీవన్‌రామ్‌కు ఘనంగా నివాళి



యాదగిరిగుట్ట, రోమింగ్ న్యూస్: మాజీ భారత ఉప ప్రధాని,స్వతంత్ర సమరయోధుడు సంఘసంస్కర్త పీడిత వర్గాల ఆశాజ్యోతి డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ వర్ధంతి సందర్భంగా యాదగిరిగుట్ట పట్టణ కేంద్రంలో ని డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ విగ్రహానికి ఎమ్మార్పీఎస్ మరియు దళిత సంఘాల ఆధ్వర్యంలో ఘనంగా పులా మాలలు వేసి నివాళులర్పించడం జరిగింది సందర్భంగా మరియు దళిత సంఘాల నాయకులు మాట్లాడుతూ డా.బాబూ జగజ్జీవన్ రామ్ వివిధ కేంద్ర మంత్రి పదవులు చేపట్టి దేశానికి చేసిన సేవలు మరువలేనివని,హరిత విప్లవ పితామహుడుగా, తంతి తపాలా శాఖ మంత్రిగా, రక్షణ మంత్రిగా అనేక కేంద్ర మంత్రి పదవులకు అలంకరించి ఆ పదవులకే వన్నె తీసుకువచ్చిన ఘనత ఆయనకే చెందుతుందని చెప్పారు. దేశానికి ఆయన చేసిన సేవలకు గాను ఆయనకి భారతరత్న పురస్కారం ఇచ్చి ఆయన గౌరవాన్ని మరింత ఇనుమడింపజేయాలని ఆకాంక్షించారు... ఈ కార్యక్రమంలో జాతీయ నాయకులు మంద శంకర్ మాదిగ, యాదగిరిగుట్ట 3వ వార్డ్ కౌన్సర్ బూడిద సురేందర్, యాదాద్రి దేవస్థానం మేడి శివకుమార్ నాయకులు బూడిద జానీ.గుర్రం మహేందర్ దళిత నాయకులు సాధువెల్లి కుమార్ పట్టణ అధ్యక్షులు ఆకారపు లక్ష్మీ నారాయణ శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ సలహాదారుగా కేకే

**మొదటి పేజీ తరువాయి**

మల్లికార్జున ఖర్గే సమక్షంలో కాంగ్రెస్ లో చేరారు. తర్వాత రాజ్యసభ సభ్యత్వానికి రాజీనామా చేశారు. కేకే కూతురు జిహెచ్ఎంసి మేయర్ గా ఉన్న గద్వాల్ విజయలక్ష్మి కూడా బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్ లో చేరిన సంగతి తెలిసిందే. కెకె రాజ్యసభ ఎంపీగా తన పదవీకాలం ఇంకా రెండేండ్లు మిగిలి ఉండగానే రాజీనామా చేశారు. తాను బీఆర్ఎస్ పార్టీ నుంచి రాజ్యసభ సభ్యుడిగా ఎన్నికయ్యానని... ఇప్పుడు కాంగ్రెస్ పార్టీలో చేరడంతో నైతిక విలువలకు కట్టుబడి రాజీనామా చేశాను అని తెలిపారు. 2026 ఏప్రిల్ 9 వరకు రాజ్యసభ ఎంపీగా కేకే పదవీకాలం ఉంది. బీఆర్ఎస్ సెక్రటరీ జనరల్‌గా పని చేసిన కేకే..జూలై 3న కాంగ్రెస్‌లో చేరారు. గతంలో కాంగ్రెస్ లోనే సుదీర్ఘకాలం ఉన్న ఆయన.. పీసీసీ చీఫ్‌గా పని చేశారు. తిరిగి కాంగ్రెస్‌లో చేరడంతో సిఎం ఆయనకు సలహాదారు పదవిని కట్టబెట్టారు.

# బీఆర్ఎస్‌కు వరుస షాక్‌లు

**మొదటి పేజీ తరువాయి**

చేసుకున్నారనే వార్తల నేపథ్యంలో భేటీ జరగడం.. ఈ సమావేశానికి కొందరు ఎమ్మెల్యేలు రాకపోవడంతో ఏదో తేడా కొడుతోందనే అనుమానాలకు తావిచ్చినట్లయ్యింది. తొలిరోజు సమావేశానికి రాలేదు సరే.. రెండో రోజు కూడా హాజరుకాకపోవడంతో పార్టీ మార్పు పక్కా అనే వార్తలు గుప్పుమంటున్నాయి. జీహెచ్ఎంసీ కౌన్సిల్ సమావేశం జరుగనున్న నేపథ్యంలో అనుసరించాల్సిన వ్యూహాలపై శుక్రవారం నాడు తెలంగాణ భవన్‌లో వేదికగా కీలక సమావేశం నిర్వహించడం జరిగింది. అయితే.. ఈ సమావేశానికి పలువురు ఎమ్మెల్యేలు హాజరుకాకపోగా శనివారం జరిగన కౌన్సిల్ సమావేశానికి రాకపోవడంతో పలు అనుమానాలకు తావిస్తోంది. కౌన్సిల్ భేటీకి ఎమ్మెల్యేలు సబితా ఇంద్రారెడ్డి, ప్రకాష్ గౌడ్, మహిపాల్ రెడ్డి డుమ్మా కొట్టారు. కౌన్సిల్ భేటీకి కచ్చితంగా హాజరుకావాలని అధిష్ఠానం నుంచి ఎమ్మెల్యేలకు స్పష్టమైన ఆదేశాలు ఇచ్చినప్పటికీ హాజరుకాకపోవడం గమనార్హం. దీంతో ఈ ముగ్గురు ఎమ్మెల్యేలు ఏమయ్యారు..? బీఆర్ఎస్‌కు బై బై చెప్పడానికి రంగం సిద్ధం చేసుకున్నారా..? లేకుంటే మరేదైనా కారణాలతో డుమ్మా కొట్టారా అనేది తెలియట్లేదు.రాష్ట్ర రాజధాని పరిధిలో బీఆర్ఎస్‌కు 14 మంది ఎమ్మెల్యేలున్నారు. వీరిలో ఏడుగురు శక్రవారం తెలంగాణ భవన్‌లో నిర్వహించిన సమావేశానికి రాలేదు. గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో 24 నియోజక వర్గాలకుగాను 16 బీఆర్ఎస్ గెలుచుకుంది. కండువాల మార్పిడి సీజన్ నడుస్తోన్న సమయంలో ఒకరోజు ముందు సమాచారమిచ్చి మరీ బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులు సమావేశమయ్యారు. ఈ మీటింగ్‌కు హైదరాబాద్‌లోనే ఉండి కూడా కొందరు ఎమ్మెల్యేలు రాకపోవడం పార్టీ మారుతారనే వార్తలకు బలం చేకూరుతోంది. నిన్నటి సమావేశానికి.. తలసాని శ్రీనివాస్‌యాదవ్ (సనత్‌నగర్), పద్మారావు (సికింద్రాబాద్), ప్రకాష్‌గౌడ్ (రాజేంద్రనగర్), సుధీర్‌రెడ్డి(ఎల్బీనగర్), మాగంటి గోపినాథ్(జూబ్లీహిల్స్), ముఠా గోపాల్ (ముషీరాబాద్), కాలేరు వెంకటేష్(అంబర్‌పేట) హాజరయ్యారు. అయితే.. అరెకపూడి గాంధీ(శేరిలింగంపల్లి), మాధవరం కృష్ణారావు(కూకట్‌పల్లి), బండారి లక్ష్మారెడ్డి(ఉప్పల్), మర్రి రాజశేఖర్‌రెడ్డి(మల్కాజ్‌గిరి), కేపీ వివేకానందగౌడ్ (కుత్బుల్లాపూర్), సబితా ఇంద్రారెడ్డి(మహేశ్వరం), గూడెం మహిపాల్‌రెడ్డి (పటాన్‌చెరు)లు రాలేదు. దీంతో ఇవాళ అయినా.. కౌన్సిల్‌కు వస్తారనుకుంటే రాకపోవడంతో ఏదో తేడా కొడుతోందనే మాటలు గట్టిగా వినిపిస్తున్నాయి.

# గుట్టలో తిరుమల తరహాలో క్యూకాంప్లెక్స్!

**మొదటి పేజీ తరువాయి**

ప్రారంభిస్తామని ప్రకటించారు. అలాగే, శ్రావణమాసంలోపు అన్నదాన సత్ర భవనాన్ని ప్రారంభిస్తామన్నారు. ఈ నెల 14న వన మహోత్సవంలో భాగంగా 2వేల మొక్కలు నాటనున్నట్లు తెలిపారు. 15న స్వాతి నక్షత్రం సందర్భంగా ఉదయం 6.05గంటలకు జరిగే గిరి ప్రదక్షిణలో పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొనాలని పిలుపునిచ్చారు. కాగా, ఈనెల 5న కొండపైన బాత్‌రూంలో మద్యం సీసాలు, గుట్కా ప్యాకెట్లు పడేసిన ఆకుల గణేశ్ అనే వ్యక్తిని గుర్తించి పోలీసులకు అప్పగించామని ఈవో ప్రకటించారు. క్యూకాంప్లెక్స్‌లో తినుబండారాలు విక్రయించేందుకు అనుమతి పొందిన గుజ్జ శ్రీను అనే కాంట్రాక్టర్ వద్ద గణేశ్ పని చేస్తుంటాడని చెప్పారు. కాగా, ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా ఉండేందుకు. కొండపై మద్యం సేవించిన వారిని గుర్తించేందుకు బ్రీత్ అనలైజర్లను అందుబాటులోకి తెస్తున్నామన్నారు.

# అయోధ్యలో బీజేపీతో పాటు రామాలయ ఉద్యమాన్నీ ఓడించాం

**మొదటి పేజీ తరువాయి**

ఆ పార్టీ కచ్చితంగా ఓడిపోతుందని, కాంగ్రెస్ అధికారంలోకి వస్తుందని ధీమా వ్యక్తం చేశారు. శనివారం రాహుల్‌గాంధీ గుజరాత్ పీసీసీ(జీపీసీసీ) కార్యాలయంలో పార్టీ కార్యకర్తలతో సమావేశం అయ్యారు. "అయోధ్యలో బీజేపీ అభ్యర్థి ఓడిపోతారని ఎవరైనా ఊహించారా.. వారాణసీలో మోదీకి అంతతక్కువ మెజారిటీ వస్తుందనుకున్నారా. అలాగే.. గుజరాత్‌లో కూడా మార్పు రానుంది" అని వ్యాఖ్యానించారు. గుజరాత్ ప్రజలు భయపడవద్దన్నారు. రాహుల్‌గాంధీ లోక్‌సభలో చేసిన 'హిందూ' వ్యాఖ్యలపై బీజేపీ శ్రేణులు ఇటీవల జీపీసీసీ ఆఫీసు వద్ద నిరనస ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా రెండు పార్టీల కార్యకర్తల మధ్య ఉద్రిక్తత చోటుచేసుకుంది. కార్యాలయంలో కొద్ది భాగం ధ్వంసమైంది. ఈ నేపథ్యంలోనే ఆయనశనివారం గుజరాత్‌లో పార్టీ కార్యకర్తలతో భేటీ అయ్యారు. "వాళ్లు(బీజేపీ) మన ఆఫీసును ధ్వంసం చేశారు.

మనల్ని బెదిరించాలని చూశారు. కానీ, రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో వారి ప్రభుత్వమే ధ్వంసం కాబోతోంది. ఇది తథ్యం. రాసిపెట్టుకోండి" అని అన్నారు. అయోధ్య ప్రజలు మోదీపై ఆగ్రహంతో ఉన్నారని రాహుల్ ఈ సందర్భంగా చెప్పారు. ఎయిర్‌పోర్టు కోసం సేకరించిన భూములకు సంబంధించి రైతులకు అక్కడి ప్రభుత్వం ఇంకా పరిహారం చెల్లించలేదన్నారు. మోదీ ఈ లోక్‌సభ ఎన్నికల్లో తొలుత అయోధ్యలోనే పోటీ చేయాలని భావించారని, కానీ ఓడిపోతారన్న సమాచారం ఉండటంతో ఆ ఆలోచనను విరమించుకొని వారాణసీలో పోటీ చేశారని చెప్పారు. పార్టీ కార్యకర్తలతో సమావేశం అనంతరం రాహుల్ గాంధీ.. గుజరాత్ గడిచిన రెండుమూడేళ్లలో జరిగిన పెద్ద పెద్ద ప్రమాదాల్లో చనిపోయినవారి కుటుంబసభ్యులను కలిశారు. రాజ్‌కోట్ గేమింగ్ జోన్ ప్రమాదం, 20222లో మోర్బీ బ్రిడ్జి కూలిన ఘటన, వడోదరలో పడవ మునిగిన ఘటనలో ప్రాణాలు కోల్పోయినవారి కుటుంబాలను రాహుల్ కలిసి మాట్లాడారు. వారి సమస్యలను పార్లమెంటులో ప్రస్తావిస్తానన్నారు





## విద్యుదాఘాతంతో కాడెద్దు మృతి



కేసముద్రం, జులై 06 రోమింగ్ న్యూస్): మహబూబాబాద్ జిల్లా కేసముద్రం మండలం అన్నారం గ్రామ శివారులో కిష్టాపురం రైతు భూక్యా వీరన్న చెందిన సుమారు డెబ్బైవెల విలువగల కాడె ఎద్దు మేత కోసం వెళ్లి విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ సంబంధించిన లెవెన్ కె.వి తీగలు తగిలి అక్కడికక్కడే మృతి వ్యవసాయ సీజన్ కావడంతో మృతి చెందిన కాడె ఎద్దు వద్ద రైతు భూక్యా వీరన్న దంపతులు బోరుమని విలాపించారు.

## నిత్య అన్నదాన పథకానికి విరాళం




శ్రీశైలం, జూలై 6 ( రోమింగ్ న్యూస్) శాశ్వత అన్నప్రసాద పథకానికి విరాళం రూ.1,11,111/-లను శ్రీ పి. శ్రీనివాసరావు, విజయవాడ వారు అందజేశారు. ఈ మొత్తాన్ని పర్యవేక్షకులు ఎ. నాగరాజుకు అందజేయడం జరిగింది. వారికి శ్రీ స్వామి అమ్మవార్ల శేష వస్త్రములు మరియు తీర్థ ప్రసాదములు అందజేయడం అయినది.

## అక్రమంగా తరలించిన ఎరువు బస్తాలు సీజ్

### ఎరువుల డీలర్ పై కేసు నమోదు:



కేసముద్రం జులై 06 (రోమింగ్ న్యూస్): పి ఏ సి ఎస్ దన్నసరి యొక్క కేసముద్రం సేల్ పాయింట్ నుండి 45 బస్తాల యూరియా అక్రమంగా పిఏసిఎస్ దన్నసరి సేల్స్ ఇంచార్జ్ ఇనగల సుధీష్ వాంకుడోత్ భీకనా గ్రామం సబ్ స్టేషన్ తండా కేసముద్రం మండలం ఆటో ద్వారా 45 బస్తాల యూరియా ఆర్ఎఫ్ సి ఎల్ కంపెనీ సంబంధించి, మాదూరి దినేష్ ఎరువుల వ్యాపారి వెంకటేశ్వర ఫెర్టిలైజర్స్ పెస్టిసైడ్స్ అండ్ సీడ్స్ ద్వారా అక్రమంగా తరలించినట్టుగా,మండల వ్యవసాయ అధికారి కేసముద్రం బి వెంకన్న మరియు అసిస్టెంట్ రిజిస్టర్, మహబూబాద్ జిల్లా ఎం ప్రవీణ్ కుమార్ విచారణలో తేలగ ఈరోజు పిఏసిఎస్ ధన్నసరి కేసముద్రం పాయింట్ మరియు వెంకటేశ్వర ఎరువుల దుకాణాన్ని తనిఖీ చేసి 45 బ్యాగులలో 25 బ్యాగులను ముగ్గురు రైతులకు విక్రయించగా మిగిలిన 20 బస్తాల యూరియా వెంకటేశ్వర ఎరువుల దుకాణంలో నిలువ ఉంచగా,మండల వ్యవసాయ అధికారి బి వెంకన్న ప్రాపర్ పంచనామా నిర్వహించి సీజు చేయడం జరిగింది.సీజ్ చేసిన 20 బస్తాల యూరియాను సమీపంలో ఉన్న ఋషి ఫెర్టిలైజర్ షాప్ యందు బాండ్ ఆఫ్ కస్టడీ నిర్వహించి భద్రపరచడం జరిగింది అట్టి డీలర్ పై ఎరువుల నియంత్రణ చట్టం 1985 ప్రకారం,6ఏ కేసు నమోదు చేయడం జరిగింది. ఇట్టి వివరాలను జిల్లా ఉన్నతాధికారులకు తదుపరి శాఖపలమైన చర్యల గురించి నివేదిక పంపనున్నట్లు తెలిపారు.అదేవిధంగా ధనసరి సొసైటీ యందు అక్రమంగా యూరియాను తరలించిన సేల్స్ ఇన్చార్జి తినగల సుదీప్ ను పాలకవర్గం ఆదేశాలమేరకు శాశ్వతంగా తొలగించడం జరిగింది.ఈ కార్యక్రమంలో కేసముద్రం మండలవ్యవసాయ అధికారి బి వెంకన్న,అసిస్టెంట్ రిజిస్ట్రార్ ఎం ప్రవీణ్,పిఏసిఎస్ సీఈఓ గోపాల మల్లారెడ్డి పాల్గొన్నారు

## అంగన్వాడీ టీచర్స్ , ఆయాల రిటైర్మెంట్ బెనిఫిట్స్ పెంచాలి : సిఐటియు జిల్లా కార్యదర్శి కల్లూరి మల్లేశం



భువనగిరి,జూలై6(రోమింగ్ న్యూస్) : అంగన్వాడి టీచర్లకు, ఆయాలకు సమ్మె సందర్భంగా ప్రభుత్వమిచ్చిన హామీని అమలు చేయాలని సిఐటియు జిల్లా కార్యదర్శి కల్లూరి మల్లేశం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు .
శనివారం అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ సిఐటియు ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కార్యదర్శి కల్లూరి మల్లేశం మాట్లాడుతూ అంగన్వాడి ఉద్యోగులు 24 రోజులుగా సమ్మె చేశారని అప్పటి ప్రభుత్వం, అధికారులు చర్చలు జరిపి ఐదు లక్షల టీచర్స్ కి రెండు లక్షలు అంగన్వాడీ ఆయా కి రిటైర్మెంట్ బెనిఫిట్స్ ఇవ్వాలని డిమాండ్స్ పెట్టగా రెండు లక్షల అంగన్వాడీ టీచర్లకు ఆయాకు లక్ష రూపాయలు ఇస్తామని హామీ ఇచ్చారని వాటిని నెరవేర్చాలని డిమాండ్ చేశారు. 65 సంవత్సరాల వరకు అంగన్వాడీ కేంద్రానికి సేవ చేసిన ఉద్యోగులకు కనీస గౌరవ మర్యాదలలో కూడిన రిటైర్మెంట్ బెనిఫిట్స్ పెంచి ఇవ్వాలని డిమాండ్ చేశారు. కానీ గత ప్రభుత్వం దొంగచాటుగా ఇచ్చిన జీవో నెంబర్ 10 ప్రకారం టీచర్లకు లక్ష , ఆయాలకు 50 వేలు ఇస్తామని టిఆర్ఎస్ విధానాన్ని అమలు చేస్తామని నేటి కాంగ్రెస్ ప్రభుత్వం చెప్తున్నదని ఇది సరైనది కాదని రిటైర్మెంట్ బెనిఫిట్స్ పెంచే వరకు పోరాటం కొనసాగుతుందని తెలియజేశారు .అనంతరం జిల్లా కలెక్టర్, స్త్రీ,శిశు సంక్షేమ శాఖ జిల్లా అధికారి గారికి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి మాయ కృష్ణ, అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి సిలువేరు రామకుమారి, అంగన్వాడీ యూనియన్ నాయకులు ఉపేంద్ర, మురలమ్మ, పుష్పమ్మ, నిర్మలప్రకాష్, సరస్వతి, పూల బాయ్, అంజమ్మ, రోషమ్మ పాల్గొన్నారు.

# ఎన్నికల హామీలను అమలు చేయాలి

## సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు జి నాగయ్య




కేసముద్రం జులై 06 (రోమింగ్ న్యూస్): కేసముద్రం మండల కేంద్రంలో హర హర గార్డెన్ లో మూడో రోజు సిపిఎం రాజకీయ శిక్షణ శిబిరాలు ముగింపుసందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి సభ్యులు గుణగంటి రాజన్న అధ్యక్షతన నిర్వహించిన సభలో జి నాగయ్య ముఖ్య అతిథిగా పాల్గొన్నరు.ఈ సందర్భంగా ఆయన మాట్లాతూ ఈ దేశాన్ని కీ స్వాతంత్రం వచ్చి 75 ఏళ్లు పూర్తి చేసుకున్న నేటికీ ప్రజల బతుకులు మారలేదని నాగయ్య ఆవేదన వ్యక్తం చేశారు.మోడీ ప్రభుత్వం వచ్చుక పేదలపై భారాలు పెరిగాయని దీంతో పేద మధ్యతరగతి ప్రజలు జీవన పరిణామాలు దెబ్బతింటున్నాయని ఆరోపించారు.రాష్ట్ర ప్రభుత్వం తప్పుతోవ పట్టిస్తుందని గత ఎన్నికల ముందుఅంగన్వాడీలు సమ్మె చేస్తున్న విషయం కాంగ్రెస్ తెలిసిందే అంగన్వాడీల పదవి విరమణ బెనిఫిట్స్ పై సమ్మె చేస్తుండగా గత ప్రభుత్వం కొన్ని వాగ్దానాలు హామీలు ఇచ్చిందన్నారు.అంగన్వాడీలు తీవ్రఆందోళనకుగురవుతున్నారని 20 సంవత్సరాల నుండి 35 సంవత్సరాల వరకు పని చేసి పదవి విరమణ సమయంలో కనీసం భద్రత కోరుకుంటున్నారన్నారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఏమాత్రం పట్టించుకోవడం లేదని దుయ్యబట్టారు. అంతేకాకుండా తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఆంధ్ర ప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుముఖ్యమంత్రుల సమావేశం జరగనుంది రాష్ట్ర విభజన అయి పది సంవత్సరాల తర్వాతఇద్దరుముఖ్యమంత్రులు సమావేశం జరుగుతుంది చట్టబద్ధమైన విభజన హామీలు తక్షణమే అమలు చేయాలి. ఇద్దరు ముఖ్యమంత్రులు కేంద్ర ప్రభుత్వంచే రెండు రాష్ట్రాలకు సంబంధించిన హామీలను అమలు చేయాలి.భద్రాచలం ప్రాంతంలో ఉన్న గ్రామాల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వాలు ఒక మంచి మార్గం చూపించాలని.ఆ గ్రామాల అభివృద్ధి చేయడంలో ఇద్దరు ముఖ్యమంత్రి మంచి ఆలోచన చేసి అభివృద్ధి చేయాలని వారు డిమాండ్ చేశారు.తెలంగాణ రాష్ట్రానికి రావలసిన బయ్యారం ఉక్కు కర్మాగారాన్ని ఏర్పాటు చేయాలని,గిరిజన యూనివర్సిటీని కేంద్ర ప్రభుత్వంనుంచి తీసుకురావాలని కాజీపేట కోచ్ ఫ్యాక్టరీని ఏర్పాటు చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని ఒప్పించి తెలంగాణకు రావలసిన విభజన హక్కులను కేంద్రంపై ఒత్తిడి తెచ్చి తీసుకురావాలని డిమాండ్ చేశారు రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఎన్నికలలో ఇచ్చిన హామీలను అమలు చేయాలని మహిళకు 28 2500 రూపాయల పింఛన్ ఉపాధి హామీ కార్మికులకు 12 వేల రూపాయలు ఒకసంవత్సరానికి అందజేస్తామని గ్యాస్ సబ్సిడీ రాష్ట్రంలో ఉన్న అందరికీ అమలు చేయాలని అదేవిధంగా కౌలు రైతుల సమస్యలు పరిష్కరిస్తామని హామీ ఇచ్చిన రాష్ట్ర ప్రభుత్వం వాటిని ఏడు మాసాలు పూర్తవుతున్న ఇప్పటివరకు అమలు చేయకుండా కాలయాపన చేస్తుందని కౌలు రైతుల సమస్యలు పరిష్కరించకపోతే బిఆర్ఎస్ కు పట్టిన గతే పడుతుందని ఎద్దేవ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం సీజనల్ వ్యాధులుప్రబలుతున్న క్రమంలో చికెన్ గున్యా,డెంగ్యూ వ్యాధులపై ప్రజలను అప్రమత్తం చేసి అవగాహన కల్పించాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఆరోగ్య శాఖ ద్వారా మెడికల్ క్యాంపులు ఏర్పాటు చేసి ప్రజలకు అవగాహన కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు వృద్ధులకు ఇవ్వాల్సిన 4000 రూపాయల పెన్షన్ను కాలయాపన చేయకుండా అమలు చేయాలని డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి సాదుల శ్రీనివాస్ మాట్లాడుతూ రాబోయే కాలంలో ప్రజా సమస్యలే పరిష్కారంగా ప్రజా పోరాటాలు నిర్వహిస్తామని అందుకోసం పార్టీ క్యాడర్ ను రాజకీయ చైతన్యం కలిగించే విధంగా మూడు రోజులపాటు కేసముద్రంలో విజయవంతంగా శిక్షణ శిబిరాలు నిర్వహించిన ఆహ్వాన సంఘం కమిటీకి ఆయన ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా మహబూబాబాద్ జిల్లా కార్యదర్శి సాదుల శ్రీనివాస్, జిల్లా నాయకులు మార్తినేని పాపారావు,అల్వాల వీరయ్య, స్వర్ణపు సోమన్న,శెట్టి వెంకన్న, ఆకుల రాజు,మంద రాజన్న కందునూరు శ్రీనివాస్,సమ్మెట రాజమౌళి,కుంట ఉపేందర్, గాడి పెల్లి ప్రేమల,కుర్ర మహేష్,గునుగంటి మోహన్, హరినాయక్ బొల్లం అశోక్ దుడ్డేల రామ్మూర్తి,సీతారాం నాయక్,కందునూరి కవిత,జిల్లా భవన నిర్మాణ కార్మిక నాయకులు తాడబోయిన శ్రీశైలం,భాగ్యమ్మ మండల నాయకులు కేసముద్రం సిపిఎం పార్టీ కార్యదర్శి మోడం వెంకటేశ్వర్లు, చాగంటి కిషన్,జయరాజ్, దుండి వీరన్న, నక్క సైదులు, కోటయ్య,తదితరులు పాల్గొన్నారు.

## డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ కి ఘనంగా నివాళి



భువనగిరి ,జూలై6(రోమింగ్ న్యూస్ ) మాజీ భారత ఉప ప్రధాని,స్వతంత్ర సమరయోధుడు సంఘసంస్కర్త పీడిత వర్గాల ఆశాజ్యోతి డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ వర్ధంతి పట్టణ కేంద్రంలో ని డాక్టర్ బాపూజీ విగ్రహానికి దళిత సంఘాల ఆధ్వర్యంలో ఘనంగా పులా మాలలు వేసి నివాళు లర్పించారు. ఎమ్మార్పీఎస్ రాష్ట్ర సహాయ కార్యదర్శి ఇటుకల దేవేందర్ మాదిగ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో భువనగిరి మున్సిపల్ చైర్మన్ పోతంశెట్టి వెంకటేశ్వర్లు, దళిత సంఘాల నాయకులు నాగారం అంజయ్య, బట్టు రామచంద్రయ్య, మాజీ మున్సిపల్ చైర్మన్ బర్రె జహంగీర్ నాయకులు మాట్లాడుతూ జగజ్జీవన్ రామ్ వివిధ కేంద్ర మంత్రి పదవులు చేపట్టి దేశానికి చేసిన సేవలు మరువలేనివని,హరిత విప్లవ పితామహుడుగా, తంతి తపాలా శాఖ మంత్రిగా, రక్షణ మంత్రిగా అనేక కేంద్ర మంత్రి పదవులకు అలంకరించి ఆ పదవులకే వన్నె తీసుకువచ్చిన ఘనత ఆయనకే చెందుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ ఎనబోయిన ఆంజనేయులు, మాజీ వైస్ చైర్మన్ చింతల కృష్ణయ్య, సుదర్శన్, గ్యాస్ చిన్న, నల్ల కృష్ణ, బండారు రవివర్ధన్, సిర్పంగ శివలింగం, జనగాం పాండు, కర్తల శ్రీనివాస్, బాణోత్ వెంకట్ నాయక్, అజీమ్, ఈరపాక నర్సింహ, దుబ్బ రామకృష్ణ, కోళ్ల జహంగీర్, జాలిగం శివ, కొత్త నర్సింహ, దర్గాయి దేవేందర్, శివ పాల్గొన్నారు.

**బిజెపి ఆధ్వర్యంలో...**

భారతీయ జనతా పార్టీ భువనగిరి పట్టణ ఎస్సీ మోర్చా ఆధ్వర్యంలో బిజెపి పట్టణ అధ్యక్షులు రత్నపురం బలరాం, ఎస్సీ మోర్చా పట్టణ అధ్యక్షులు దాసరి స్వామి, బీజేవై అధ్యక్షులు కానుకుంట్ల రమేష్, ఎస్సీ మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి మేడికోటేష్, ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షులు బుగ్గ దేవేందర్, ఎస్సీ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు ఎర్రవెల్లి నాగరాజు, భువనగిరి పట్టణ ప్రధాన కార్యదర్శి రత్నపురం శ్రీశైలం, పట్టణ కార్యదర్శి కలకొండ రాము, ఓబిసి మోర్చా పట్టణ అధ్యక్షులు ఉషా కిరణ్, భువనగిరి పట్టణ కార్యదర్శి రాజు చారి, గాయపాక పృధ్వి పాల్గొన్నారు.

## 13న భువనగిరిలో పూరి జగన్నాధుని రథయాత్ర..

### భారీగా హాజరుకానున్న విదేశీ కృష్ణ భక్తులు...




భువనగిరి, జూలై6 (రోమింగ్న్యూస్) : ఈ నెల 13న భువనగిరిలో పూరి జగన్నాధుని రథయాత్ర నిర్వహిస్తున్నట్లు హైదరాబాద్ కూకట్ పల్లి ఇస్కాన్ టెంపుల్ చైర్మన్ గిరి గోవర్ధన్ దాస్ తెలిపారు. శనివారం స్థానిక కన్యకాపరమేశ్వరి దేవాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ హరే కృష్ణ హరే రామ నామమే మానవాళికి శ్రేయస్కరమని కృష్ణ తత్వ బోధనలు ప్రపంచంలోని అన్ని దేశాలలో అత్యంత భక్తి శ్రద్ధలతో కృష్ణ నామమును జపిస్తున్నారని చెప్పారు. జగన్నాధుని రథయాత్రకు భారీ సంఖ్యలో ప్రజలు భక్తుల తోపాటు విదేశీ భక్తులు కూడా పాల్గొంటారని తెలిపారు. ఈ రథయాత్ర భువనగిరి పట్టణ హైదరాబాద్ చౌరస్తా నుండి జగదేవ్పూర్ చౌరస్తా మీదుగా ప్రిన్స్ చౌరస్తా వినాయక చౌరస్తా నుండి పాత బస్టాండ్ సాయిబాబా మందిరం వరకు మధ్యాహ్నం 3 గంటల 30 నిమిషాలకు జగన్నాథుని రథయాత్ర ప్రారంభమై సాయంత్రం 6 గంటల వరకు కొనసాగుతుందన్నారు. గత ఏడాది కంటే మరింత పెద్ద జగన్నాథ రథయాత్రను ఇస్కాన్ టెంపుల్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. ఈ సమావేశంలో గిరి గోవర్ధన్ దాస్, మహా శృంగాదాస్ , విశ్వాంబరా విశాల్ దాస్ , హరి గోపాల్ దాస్, హారిక, ఓక్సానా, దేవరూపా, కన్యకా పరమేశ్వరి టెంపుల్ చైర్మన్ కూరెళ్ళ జనార్దన్ గుప్తా, బెలిదే ఆనంద్, జిల్లా రాజు, భక్తులు శ్రీదేవి, నాగమణి,గణేష్, వెంకన్న, బాలరాజు పాల్గొన్నారు.

## మృతును కుటుంబానికి బియ్యం పంపిణీ..




భువనగిరి,జూలై6(రోమింగ్ న్యూస్ )భువనగిరి మండలం గ్రామం చందుపట్లలలో నిరుపేద కుటుంబానికి చెందిన చాట్ల ఎల్లయ్య ఈ మధ్యకాలంలో అనారోగ్య కారణం తో మృతి చెంద చెందాడు. నిరుపేద కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ మాజీ మండల అధ్యక్షులు, మాజీ సర్పంచ్ చిన్నం శ్రీనివాస్ వారికి 50 కేజీల బియ్యం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా అతను మాట్లాడుతూ నిరుపేద కుటుంబాలకు కాంగ్రెస్ పార్టీ ఎల్లవేళలా అండగా ఉంటుందని అన్నారు. కాంగ్రెస్ పార్టీ జెండా బడుగు బలహీన వర్గాలకు ఎల్లవేళలా అండగా ఉ ంటుంది అని అనడం జరిగింది. గ్రామంలో ఏ కష్టం వచ్చినా పేదలు, నిరుపేద కుటుంబాలకు నేను ఎల్లవేళలా అండగా ఉంటానని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో చిదరకంటి సురేష్, రాచమల్ల నరేష్ సుబ్బూర్ బీరప్ప, తోటకూరి మల్లయ్య, ఒంటెద్దు బాల నరసింహ, భువనగిరి కిష్టయ్య, వల్లపు కిష్టయ్య, జమ్ముల యాద నరసయ్య, మూషపాక ఎల్లేష్ వారి కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ స్వామి అమ్మవార్ల దర్శనార్థమై వచ్చినటువంటి ఆంధ్రప్రదేశ్ హైకోర్టు జడ్జి



శ్రీశైలం, జూలై 6 (రోమింగ్ న్యూస్ ): శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి వార్ల దర్శనార్థమై వచ్చినటువంటి ఆంధ్రప్రదేశ్ హైకోర్టు జడ్జ్ రవీంద్రబాబు దంపతులు వారికి ఆలయ రాజగోపురం వద్ద ఆలయ మర్యాదలతో ఆలయ ఈవో డి. పెద్దిరాజు స్వాగతం పలికి శ్రీ స్వామి అమ్మ వార్ల దర్శనం గావించి, అనంతరం ఆశీర్వచన మండపం నందు వేద పండితులచే ఆశీర్వచనం గావించి శ్రీ స్వామి అమ్మవార్ల శేష వస్త్రములు , తీర్థ ప్రసాదములు మరియు చిత్రపటాన్ని అందజేయడమైనది.

## యూనిటీ ఫార్మసి కళాశాలలో ఘనంగా వీడ్కోలు సమావేశం



భువనగిరి,జూలై6(రోమింగ్ న్యూస్) : రాయగిరి గ్రామంలోని యూనిటీ ఫార్మసి కళాశాలలో బీఫార్మసీ చివరి సంవత్సరం విద్యార్థులకు శనివారం ఘనంగా వీడ్కోలు సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన కళాశాల కరెస్పాండెంట్ ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు భవిష్యత్తులో ఎలా కష్టపడాలి ఎలా పేరు సంపాదించాలి అని వివరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ గోవర్ధన్ రెడ్డి, కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ అంపటి శ్రీనివాస్, పీజీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సరిత, ఏవో సునీత,రాజీవ్ అమర్నాథ్, అనిత సాహితీ, దివ్య, ప్రియాంక, అమూల్య మౌనిక,తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థిని విద్యార్థులు నృత్య ప్రదర్శనతో అలరించారు.

## బాలుడు కంటి ఆపరేషన్ కు ఆర్థిక సహాయం అందజేసిన డా.ర్యాకల శ్రీనివాస్



భువనగిరి,జూలై6(రోమింగ్ న్యూస్): బాలుడు కంటి ఆపరేషన్ కు ర్యాకల శ్రీనివాస్ ఆర్థిక సహాయం అందజేశారు. మండలంలోని తాజ్పూర్ గ్రామానికి చెందిన షేక్ షరీఫ్ కుమారుడైన షేక్ యాకుబ్ పాషా (4)గత కొద్ది కాలం నుండి కంటి జబ్బు తో బాధపడుతు హైదరాబాద్ లో ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో కంటి ఆపరేషన్ చికిత్స కోసం చేరారు. ఈ విషయం తెలుసుకున్న అదే గ్రామానికి చెందిన సమాజ సేవకులు డాక్టర్ ర్యా కల శ్రీనివాస్ తక్షణమే స్పందించి ఆర్థిక సహాయం అందజేశారు. ఆపరేషన్ విజయవంతం కాగానే బాలుడు తండ్రి షరీఫ్ మాట్లాడుతూ గ్రామంలో ఎవరికి ఏ ఆపద వచ్చినా ఆదుకునే నాయకుడు, ఆపద్బాంధవుడు, నిస్వార్థపరుడు శ్రీనివాస్ అని తెలిపారు.

ప్రతి అక్షరం - ప్రజల కోసం
రోమింగ్ న్యూస్
తెలుగు దినపత్రిక
ఆదివారం 7
జూలై 2024





# అన్ని సమస్యలపై కమిటీల్లో చర్చ

**పరస్పర అవగాహనతో పరిష్కారానికి కృషి**

**అధికారుల కమిటీలో చర్చించి నిర్ణయాలు**

**పరిష్కారం కాకపోతే మంత్రుల కమిటీలో చర్చ**

**ఆ తరవాత సిఎంల కమిటీలో నిర్ణయాలు**

**వివరాలు వెల్లడించిన భట్టి, అనగాని**



హైదరాబాద్,జూలై 6 : సీఎంల భేటీలో అనేక అంశాలపై లోతుగా చర్చలు జరిగాయని.. పదేళ్లుగా పరిష్కారం కాని అంశాలపై చర్చించినట్లు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క తెలిపారు. ఉన్నత స్థాయి అధికారులతో కమిటీ ఏర్పాటు చేశామన్నారు. ఈ కమిటీలో సీఎస్, ముగ్గురు సభ్యులు ఉంటారని చెప్పారు. సమస్యలు త్వరగా పరిష్కరించుకోవాలని నిర్ణయించామని అన్నారు. కమిటీ పరిష్కరించలేని సమస్యలపై మంత్రులతో కమిటీ వేస్తామని వెల్లడించారు. కమిటీల ద్వారా విభజన సమస్యలకు పరిష్కార మార్గాలు అన్వేషిస్తామని తెలంగాణ ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క తెలిపారు. ప్రజాభవన్‌లో తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రుల సమావేశం ముగిసిన తర్వాత భేటీ వివరాలను భట్టి విక్రమార్క, ఏపీ మంత్రి అనగాని సత్య ప్రసాద్ మీడియాకు వెల్లడించారు. గత పదేళ్లుగా పరిష్కారానికి నోచుకోని అంశాలపై సమావేశంలో మాట్లాడుకున్నాం. రెండురాష్ట్రాల ముఖ్యమంత్రులు కూలంకషంగా చర్చించిన తర్వాత ఒక నిర్ణయానికి వచ్చాం. ఇరు రాష్ట్రాలకు చెందిన అధికారులతో కూడిన ఉన్నత స్థాయి కమిటీ వేయాలని నిర్ణయించాం. సీఎస్‌లు, ముగ్గురు అధికారులతో రెండు వారాల్లోగా కమిటీ ఏర్పాటు చేస్తాం. వీరి స్థాయిలో పరిష్కారం కాని సమస్యలపై మంత్రులతో మరో కమిటీని వేయాలని తీర్మానించాం. అక్కడ కూడా పరిష్కారం కాని అంశాలుంటే ముఖ్యమంత్రుల స్థాయి-ంలో పరిష్కార మార్గం కనుగొనాలని నిర్ణయించాం అని వివరించారు.. అలాగే డ్రగ్స్, సైబర్ నేరాల కట్టడికి రెండు తెలుగు రాష్ట్రాలు సంయుక్తంగా కార్యాచరణ చేపట్టాలని నిర్ణయించాం' అని భట్టి విక్రమార్క వెల్లడించారు. ఏపీ మంత్రి సత్యప్రసాద్ మాట్లాడుతూ.. తెలుగు జాతి హర్షించే రోజు అని వ్యాఖ్యానించారు. విభజన సమస్యలను చర్చల ద్వారా పరిష్కరించుకునేందుకు సీఎంలు ముందుకు రావడం శుభపరిణామమన్నారు. డ్రగ్స్, గంజాయి నిర్మూలనకు ఏపీలోనూ చర్యలు తీసుకుంటున్నట్టు వివరించారు. తెలంగాణ మంత్రులు శ్రీధర్‌బాబు, పొన్నం ప్రభాకర్, ఏపీ మంత్రులు బీసీ జనార్దన్‌రెడ్డి, కందుల దుర్గేశ్ తదితరులు మీడియా సమావేశంలో పాల్గొన్నారు. విభజన సమస్యలపై ప్రజా భవన్‌లో రెండు గంటలపాటు ఏపీ సీఎం చంద్రబాబు, తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి చర్చించారు. ఇరు రాష్ట్రాల మంత్రులతో ఉప సంఘం వేయాలని నిర్ణయం తీసుకున్నారు. శాఖలవారీగా చర్చల కోసం అధికారులతో మరో కమిటీ వేస్తామని సూత్రప్రాయంగా తెలిపారు. చర్చల ద్వారా, పట్టు విడుపులతో సమస్యలు పరిష్కరించుకోవాలని సమావేశంలో ముఖ్యమంత్రులు అంగీకారం తెలిపారు. నీటి పంపిణీపై మరోసారి సమావేశం కావాలని నిర్ణయం తీసుకున్నారు. భద్రాచలం నుంచి ఆంధ్రప్రదేశ్‌లో కలిపిన ఏడు మండలాల్లో గల 5 గ్రామాలను తెలంగాణకు ఇవ్వాలని చంద్రబాబును రేవంత్ రెడ్డి అడిగారని తెలిసింది. ఎటపాక, గుండాల, పురుషోత్తపట్నం, కన్నాయిగూడెం, పిచ్చుకలపాడు పంచాయతీలను విలీనం చేయాలని కోరినట్టు సమాచారం. ఇదే అంశంపై కేంద్ర హోం శాఖకు లేఖ రాయాలని తెలంగాణ ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని తెలిసింది. హైదరాబాద్‌లో కొన్ని భవనాలు తమకు కేటాయించాలని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కోరింది. అందుకు తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి తిరస్కరించారని వార్తలు వస్తున్నాయి.

# నలుగురు సభ్యుల చోరీ ముఠా అరెస్ట్

హైదరాబాద్,జూలై 6 : శామీర్‌పేట్‌లోని చోరీలకు పాల్పడుతున్న ముఠాను పోలీసులు అరెస్టు చేశారు. నలుగురు సభ్యులను ఎస్‌వోటీ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. వారిని శామీర్‌పేట్ పోలీసులకు అప్పగించారు. వ్యాపారవేత్తలు, సినిమా నిర్మాతల ఇళ్లను లక్ష్యంగా చేసుకుని ఈ చోరీలకు పాల్పడుతున్నట్లు పోలీసులు తెలిపారు. కర్ణాటక నుంచి హైదరాబాద్‌కు వచ్చిన ముఠా సభ్యులు శామీర్‌పేట్ పోతాయిపల్లి గ్రామంలోని ఓ వ్యాపారి నివాసంలో చోరీకి ముఠా ప్రణాళికలు సిద్ధం చేసుకున్నారని... దాని భగ్నం చేసినట్లు పోలీసులు వెల్లడించారు. ముఠా సభ్యుల నుంచి కత్తులు, మూడు ద్విచక్రవాహనాలు, ఒక కారును స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. మరో నలుగురు పరారీలో ఉన్నట్లు పోలీసులు పేర్కొన్నారు.

# సికింద్రాబాద్-గోవా మధ్యనేరుగా బైవీక్లీ

## రైల్వే శాఖ నిర్ణయంపై కిషన్ రెడ్డి కృతజ్ఞతలు

హైదరాబాద్,జూలై 6 : తెలుగు రాష్ట్రాలనుంచి గోవా వెళ్లే ప్రయాణికులకు కేంద్ర ప్రభుత్వం తీపికబురు చెప్పింది. సికింద్రాబాద్ నుంచి వాస్కోడగామా(గోవా) వెళ్లేందుకు కొత్త ఎక్స్‌ప్రెస్ రైలును ప్రారంభించనుంది. దీంతో ఇక నేరుగా గోవాకు సర్వీస్ అందుబాటులోకి రానుంది. రైల్వేశాఖ నిర్ణయంపై కేంద్రమంత్రి కిషన్ రెడ్డి కృతజ్ఞతు తెలిపారు. ఇప్పటివ రకు వారానికి ఒక రైలు 10 బోగీలతో సికింద్రాబాద్ నుంచి బయలుదేరి గుంతకల్ చేరుకుని అక్కడ తిరుపతి నుంచి గోవాకు వెళ్లే మరో 10 బోగీలతో కలిపి ఒక నూతన రైలుగా మారి గోవాకు ప్రయాణం సాగించేది. ఇది కాకుండా కాచిగూడ - యలహంక మధ్య వారానికి 4 రోజులు ప్రయాణం సాగించే రైలుకు గోవాకు వెళ్ళే 4 కోచ్‌లను కలిపేవారు. ఈ 4 కోచ్ లను తిరిగి గుంతకల్ వద్ద షాలిమార్ - గోవా మధ్యన తిరిగే రైలుకు కలిపి ప్రయాణం సాగించేవారు. ఇప్పుడు సికింద్రాబాద్-వాస్కోడగామా (గోవా) మధ్య బైవీక్లీ ఎక్స్‌ప్రెస్ రైలును ప్రారంభిస్తున్నట్లు రైల్వేశాఖ ప్రకటించడంతో ప్రధాని మోదీ, రైల్వే శాఖమంత్రి అశ్వినీవైష్ణవ్‌లకు కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ధన్యవాదాలు తెలిపారు. హైదరాబాద్ చుట్టపక్కల ప్రాంతాల నుంచి గోవా వెళ్లే పర్యటకుల సంఖ్య క్రమంగా పెరుగుతోంది. ఈ నేపథ్యంలో నూతన సర్వీసు అందుబాటులోకి రావడం పట్ల ప్రయాణికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. సికింద్రాబాద్-గోవా బై-వీక్లీ ఎక్స్‌ప్రెస్ రైలు సికింద్రాబాద్, కాచిగూడ, షాద్‌నగర్, జడ్చర్ల, మహబూబ్‌నగర్, గద్వాల్, కర్నూల్ సిటీ, డోన్, గుంతకల్, బళ్లారి, హోస్పేట, కొప్పల్, గడగ్, హుబ్బళ్లి, ధార్వాడ్, లోండా, క్యాసిల్ రాక్, కులెం, సాన్వోర్‌డెమ్, మడగావ్ జంక్షన్లలో ఆగుతూ.. వాస్కోడగామా చేరుకుంటుందని రైల్వేశాఖ వెల్లడించింది.

# బల్కంపేట ఎల్లమ్మ కళ్యాణోత్సవం

## పక్కాగా ఏర్పాట్లు చేయాలన్న ఎమ్మెల్యే తలసాని



హైదరాబాద్,జూలై 6 : బల్కంపేట ఎల్లమ్మ కళ్యాణోత్సవం పురస్కరించుకుని వచ్చే భక్తులు ఎలాంటి ఇబ్బందులకు గురికాకుండా అన్ని ఏర్పాట్లు చేయాలని మాజీమంత్రి, సనత్ నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ అధికారులను ఆదేశించారు. ఈ నెల 9 వ తేదీన బల్కంపేట ఎల్లమ్మ అమ్మవారి కళ్యాణం జరగనున్న నేపథ్యంలో వివిధ శాఖల అధికారులతో కలిసి ఆయన ఆలయ పరిసరాల్లో పర్యటించారు. ఈ సందర్భంగా తలసాని మాట్లాడుతూ.. ప్రతి ఏడాది నిర్వహించే అమ్మవారి కళ్యాణాన్ని వీక్షించేందుకు లక్షలాదిమంది భక్తులు వస్తుంటారని, వారు ఎలాంటి అసౌకర్యానికి గురికాకుండా చూడాల్సిన బాధ్యత అధికారులదేనని స్పష్టం చేశారు. 2014కు ముందు అమ్మవారి కళ్యాణాన్ని ఆలయం లోపల నిర్వాహించేవారని, తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత ఆలయం ముందు, పక్కన రెండు భారీ రేకుల షెడ్లను నిర్మించి ఆలయం ముందు రేకుల షెడ్డు కింద అత్యంత ఘనంగా వేలాదిమంది భక్తుల సమక్షంలో ఘనంగా నిర్వహిస్తూ వస్తున్న విషయాన్ని గుర్తుచేశారు. వివిధ ప్రాంతాల్లో ఉన్న వారు కూడా అమ్మవారి కళ్యాణాన్ని వీక్షించే విధంగా ప్రసార మాధ్యమాల ద్వారా ప్రత్యక్ష ప్రసారం చేయడం జరిగిందని తెలిపారు. అమ్మవారి కళ్యాణానికి ఇంకా రెండు రోజులు మాత్రమే గడువు ఉన్నందున పనులను మరింత వేగవంతం చేయాలని ఆదేశించారు. ఆలయ పరిసరాల్లో ఎలాంటి సీవరేజ్ లీకేజీలు లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని వాటర్ వర్క్స్ అధికారులను ఆదేశించారు. కళ్యాణానికి వచ్చే లక్షలాది మంది భక్తులకు ఆలయ పరిసరాల్లో పలు స్వచ్ఛంద సంస్థల ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాలు నిర్వహిస్తారని, వారి అవసరాలకు సరిపడా నీటిని సరఫరా చేసేందుకు చర్యలు తీసుకోవాలని సూచించారు. అదేవిధంగా అమ్మవారి దర్శనం సందర్భంగా భక్తులు తోపులాటకు గురికాకుండా పటిష్టమైన బారికేడ్లను ఏర్పాటు చేయాలని చెప్పారు. శాంతి భద్రతల పర్యవేక్షణ లో భాగంగా అవసరమైన ప్రాంతాల్లో సీసీ కెమెరాల ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఆలయ పరిసరాల్లోని ప్రజలు కూడా అధికారులకు అన్ని విధాలుగా సహకరించాలని కోరారు. అమ్మవారి కళ్యాణం, రథోత్సవం జరిగే రెండు రోజులపాటు భక్తులు ఎలాంటి ఇబ్బందులకు గురికాకుండా ట్రాఫిక్ డైవర్షన్ చేపట్టాలని ట్రాఫిక్ పోలీసులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో లా అండ్ ఆర్డర్ ఏసీపీ వెంకటరమణ, ఆర్ అండ్‌బీ ఈఈ రవీంద్ర మోహన్, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ వెంకట్, జీహెచ్ఎంసీ డీసీ జగన్, ఈఈ ఇందిర, వాటర్ వర్క్స్ జీఎం హరి శంకర్, ఈవో అంజన కుమారి, ఆలయ చైర్మన్ సాయిబాబా, మాజీ కార్పొరేటర్ నామన శేషుకుమారి, బీఆర్ఎస్ పార్టీ డివిజన్ అధ్యక్షుడు హన్మంతరావు, ఆలయ కమిటీ సభ్యులు అశోక్ యాదవ్, కూతురు నర్సింహ తదితరులు పాల్గొన్నారు.

ఈ నెల 9 వ తేదీన జరగనున్న బల్కంపేట ఎల్లమ్మ అమ్మవారి కళ్యాణం సందర్భంగా అమ్మవారికి పోచంపల్లి చేనేత పట్టువస్త్రాలను సమర్పించారు. పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో ఆలయ ఆవరణలో మగ్గంపై నేసిన వస్త్రాలను శనివారం పద్మశాలి సంఘం సభ్యులు ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ సమక్షంలో ఆలయ ఈవో, చైర్మన్లకు అందజేశారు.

# సిఎంల భేటీపై బిఆర్ఎస్ అక్కసు

**సమస్యలు పరిష్కారం కావడం వారికి ఇష్టం లేదు**

**గత పదేళ్ల పాలనా కాలమే ఇందుకు నిదర్శనం**

**కెసిఆర్ తీరు దారుణంగా ఉందన్న తీన్మార్ మల్లన్న**

హైదరాబాద్,జూలై 6 : ఇరు తెలుగు రాష్ట్రాల సమస్యలను పరిష్కరించే విదంగా ఇద్దరు సిఎంలు భేటీ కావడం శుభపరిణామమని కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న అన్నారు. ఇరు రాస్ట్రాల ప్రజలు కలిసిమెలసి జీవించాలన్న ఆకాంక్ష ఇండుదలో ఉందన్నారు. రాష్ట్ర విభజన నేపథ్యంలో పరిష్కారం కానీ సమస్యలపై తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రులు నారా చంద్రబాబు నాయుడు, రేవంత్‌రెడ్డి.. శనివారం సాయంత్రం ప్రజాభవన్‌లో భేటీ అవుతున్నారు. ఈ నేపథ్యంలో ఈ అంశంపై కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న హైదరాబాద్‌లో స్పందించారు. ఇలా ఈ ఇద్దరు ముఖ్యమంత్రుల భేటీ శుభసూచకమని తెలుగు రాష్ట్రాల ప్రజలు భావిస్తున్నారన్నారు. రాష్ట్రాలు విడిపోయినా.. అన్నదమ్ముల వలె విభజన హామీల పరిష్కారం కానీ అంశాలు పరిష్కారం కోసం ఈ చర్చ జరుగుతుందని చెప్పారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి తెలంగాణ రాష్ట్రం పట్ల ఉన్న ప్రేమ అందరికీ అర్థమవుతుందన్నారు. ప్రజల ఆకాంక్షల మేరకు తెలుగు ముఖ్యమంత్రులు మాట్లాడుతుంటే.. దీనిని రాజకీయంగా ఉపయోగించుకొని బురద చల్లాలని బీఆర్ఎస్ పార్టీ నేతలు చూస్తున్నారని మండిపడ్డారు. సీఎంల భేటీ.. కేసీఆర్‌తోపాటు ఆయన పరివారానికి నచ్చడం లేదన్నారు. గత ముఖ్యమంత్రులు కేసిఆర్, జగన్‌లు పదేళ్లు స్వార్థ రాజకీయాల తప్ప.. సమస్యల పరిష్కారం కోసం కనీసం చర్చ కూడా చేయలేదని ఈ సందర్భంగా తీన్మార్ మల్లన్న గుర్తు చేశారు. అలాగే నగరి ఎమ్మెల్యే ఆర్కే రోజా ఇంట్లో చేపల పులుసు తిని రాయలసీమను రతనాల సీమ చేస్తా అని సీఎం కేసిఆర్ గతంలో చెప్పారన్నారు. అయితే కేసీఆర్ ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలోనే తెలంగాణలోని ఏడు మండలాలను ఆంధ్రాలో కలిపారని.. మరి ఆ విషయాన్ని నేడు ఇంతగా రచ్చ చేయడం చూస్తుంటే.. హంతకులే సంతాపం తెలిపినట్లుగా ఉందని బీఆర్ఎస్ నేతల వైఖరిపై తీన్మార్ మల్లన్న నిప్పులు చెరిగారు. పార్టీలు వేరు, ప్రభుత్వాలు వేరని ఆయన స్పష్టం చేశారు. కాంగ్రెస్ పార్టీ తెలంగాణ ప్రజల ఆకాంక్షల కోసం పని చేస్తుందన్నారు. ఆంధ్రా నుంచి రావాల్సిన వాటా వదిలిపెట్టి ఇక్కడి సంపద అక్కడికి బీఆర్ఎస్ నేతలు తరలించారని ఆరోపించారు. ఇక బీఆర్ఎస్ అధినేత కేసీఆర్.. ఇప్పటికైనా ప్రతిపక్ష పాత్ర పోషిస్తే బాగుంటుందని తీన్మార్ మల్లన్న ఈ సందర్భంగా అభిప్రాయపడ్డారు. ఇరు రాష్ట్రాల సీఎంలా భేటీని వివాదం చేయాలని చూస్తున్నారంటూ బీఆర్ఎస్ నేతల వైఖరిపై మండిపడ్డారు. తెలంగాణలో బీఆర్ఎస్ పార్టీ ఆర్థిక, భూ దోపిడీ చేసిందని.. ఆ పార్టీ ప్రజా సమస్యలపై ఎప్పుడు ఆలోచన చేయలేదన్నారు. అంతేకాదు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన తెలంగాణను.. కుక్కలు చింపిన విస్తరి చేశాడంటూ కేసీఆర్‌పై తీన్మార్ మల్లన్నా ఈ సందర్భంగా నిప్పులు చెరిగారు. కేసిఆర్ పార్టీ దినదిన గండం అన్నట్లు సాగుతుందన్నారు. కేసిఆర్ గతంలో చేసిన పాపాలను సీఎం రేవంత్ రెడ్డి కడగల్సిన పరిస్థితి ఉందన్నారు. గతంలో సీఎంలు కేసిఆర్, జగన్‌లు చీకటి భేటీ లయ్యేవారన్నారు. ప్రతి దానిలో కేసిఆర్ కుటుంబం రాజకీయ ప్రయోజనాలు చూస్తుందన్నారు. కానీ రేవంత్ రెడ్డి మాత్రం ప్రజల ప్రయోజనాలు చేస్తున్నారని వివరించారు. తెలంగాణ ఆకాంక్షను నెరవేర్చేందుకు కృషి చేస్తున్నా సీఎం రేవంత్ రెడ్డికి తెలంగాణ ప్రజల తరుపున తీన్మార్ మల్లన్న ధన్యవాదాలు తెలిపారు.

# నేర చట్టాలపై చిందబంరం వ్యాఖ్యలు

**అవగాహన లేకుండా చేసినట్లుగా ఉన్నాయి**

**ఉపరాష్ట్రపతి ధన్‌ఖడ్ తీవ్ర ఆవేదన**

న్యూఢిల్లీ,జూలై 6 : బ్రిటిష్ వలస పాలన నాటి నేర న్యాయవ్యవస్థను ప్రక్షాళన చేస్తూ రూపొందించిన మూడు నేర చట్టాలపై కాంగ్రెస్ సీనియర్ నేత, కేంద్ర మాజీ మంత్రి పి. చిదంబరం చేసిన వ్యాఖ్యలపై ఉప రాష్ట్రపత్రి జగదీప్ ధన్‌ఖడ్ మండిపడ్డారు. పార్లమెంట్ విజ్ఞతను అవమానించేలా ఆయన మాట్లాడారని ఆగ్రహం వ్యక్తం చేశారు. పార్ట్ టైమర్లు ఈ మూడు కొత్త చట్టాలను రూపొందించారని.. ఇటీవల ఓ జాతీయ మీడియా సంస్థకు ఇచ్చిన ఇంటర్వ్యూలో పి. చిదంబరం వ్యాఖ్యానించారు. దీనిపై తీవ్రంగా స్పందించిన ధన్‌ఖడ్ ఆయన వ్యాఖ్యలను ఖండించారు. 'ఈ రోజు ఉదయం దినపత్రికలో వచ్చిన ఓ వ్యాసం చూసి నా హృదయం ఎంతో బరువెక్కింది. కొత్త నేర చట్టాలను పార్ట్ టైమర్లు రూపొందించారని కాంగ్రెస్ నేత వ్యాఖ్యానించారు. ఆయన గతంలో ఆర్థిక మంత్రిగా పనిచేశారు. ఎంతో ప్రతిభావంతుడిగా పేరుతెచ్చుకున్న ఆయన ఇటువంటి వ్యాఖ్యలు చేయడం ఆశ్చర్యానికి గురి చేసింది' అని ధన్‌ఖడ్ అసహనం వ్యక్తం చేశారు. పార్లమెంట్ సభ్యులను అవమానించేలా, వారి పరువుకి నష్టం కలిగించేలా మాట్లాడకండి. దయచేసి ఆయన వ్యాఖ్యలను వెనక్కి తీసుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నా. నా అభ్యర్థనను కాంగ్రెస్ నేత పరిగణనలోకి తీసుకుంటారని ఆశిస్తున్నా' అని అన్నారు. తిరువనంతపురంలోని స్పేస్ సైన్స్ అండ్ టెక్నాలజీలో జరిగిన ఓ కార్యక్రమంలో పాల్గొన్న ధన్‌ఖడ్ ఈ వ్యాఖ్యలు చేశారు. వలసవాద తత్వం నుంచి బయటపడేసిన ఈ నూతన చట్టాలను పార్లమెంట్ ఆమోదించినందుకు గర్విస్తున్నానని పేర్కొన్నారు.

# బాధిత కుటుంబాలకు అండగా ఉంటా

## గేమ్‌జోన్ బాధితులకు రాహుల్ పరామర్శ

అహ్మదాబాద్,జూలై 6 : కాంగ్రెస్ అగ్రనేత, ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ గుజరాత్ లో పర్యటిస్తున్నారు. కొన్నేళ్లలో వివిధ ఘటనలు, ప్రమాదాల్లో మృతి చెందిన బాధిత కుటుంబాలను కలిసి పరామర్శించారు. వారికి అండగా ఉంటానని హామీ ఇచ్చారు. లోక్‌సభలో సమస్యలపై ప్రజల తరఫున గళమెత్తుతానని మాటిచ్చారు. ఇటీవల రాజ్‌కోట్‌లోని గేమ్‌జోన్‌లో అగ్నిప్రమాదంలో ప్రాణాలు కోల్పోయిన వారి కుటుంబాలను రాహుల్ గాంధీ పరామర్శించినట్లు కాంగ్రెస్ తెలిపింది. 2022లో మోర్బి వంతెన కూలడం, రాజ్‌కోట్‌లోని టీఆర్‌పీ గేమ్ జోన్‌లో అగ్నిప్రమాదం, ఇతర ప్రమాదాలకు ప్రభావితమైన బాధితులు కాంగ్రెస్ కార్యాలయంలోని రాహుల్‌ని కలిసి సమస్యలను చెప్పుకున్నారు. ఆయా ప్రమాదాలకు కారణమైన నిందితులు స్వేచ్ఛగా తిరుగుతున్నారని.. ఏళ్లుగా పోరాడుతున్నా తమకు న్యాయం జరగడం లేదని మొరపెట్టుకున్నారు. బాధితుల సమస్యలను విన్న రాహుల్.. వారి తరఫున లోక్‌సభలో గళమెత్తు తానంటూ హామీ ఇచ్చారు. న్యాయం జరిగేంత వరకు పోరాడుతానంటూ బాధిత కుటుంబాలకు మాటిచ్చారు.

# ఇక ఏటా రెండుసార్లు టెట్

## ఆదేవాలు జారీచేసిన విద్యాశాఖ

హైదరాబాద్,జూలై 6 : టీచర్ పోస్టులకు ప్రిపేరయ్యే అభ్యర్థులకు టీ సర్కార్ వెసులుబాటు కల్పించింది. ఇప్పటినుంచి ఏడాదికి రెండుసార్లు టెట్ (టీచర్ ఎలిజిబిలిటీ టెస్ట్ ) నిర్వహిస్తామని తెలిపింది. ఈ మేరకు రాష్ట్ర విద్యాశాఖ అధికారంగా ఉత్తర్వులు జారీ చేసింది. ప్రతి ఏడాది జూన్ లో ఒకసారి, డిసెంబర్ లో ఒకసారి టెట్ పరీక్ష నిర్వహించనున్నారు. మరోవైపు ఒక అభ్యర్థి ఎన్నిసా÷-లంల్గ÷నా టెట్ ఎగ్జామ్ రాసుకోవచ్చని ఉత్తర్వుల్లో తెలియజేసింది. టెట్ పరీక్ష పాస్ అయిన వారు మాత్రమే డీఎస్సీ రాసేందుకు అవకాశం కల్పించనున్నారు. టెట్ మార్కులను డీఎస్సీలో వెయిటేజీగా ఇవ్వనున్నారు.

# సూరత్‌లో కుప్పకూలిన భవనం

## 15మందికి తీవ్ర గాయాలు

గాంధీనగర్,జూలై 6 : గుజరాత్ లో పెను ప్రమాదం చోటుచేసుకుంది. సూరత్ పట్టణంలోని సచిన్ పాలీ ప్రాంతంలో ఓ ఆరంతస్తుల భవనం కుప్పకూలింది. ఈ ఘటనలో 15 మందికి గాయాలైనట్లు అధికారులు తెలిపారు. శిథిలాల కింద పలువురు చిక్కుకుపోయి ఉండొచ్చనే ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి. సమాచారం అందుకున్న వెంటనే ఘటనాస్థలానికి చేరుకున్న సహాయ బృందాలు.. శిథిలాలు తొలగించే పనిలో నిమగ్నమయ్యాయి. భవనం అప్పటికే శిథిలావస్థకు చేరుకుందని, కొన్ని రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు కూలిపోయినట్లు భావిస్తున్నామని అధికారులు తెలిపారు. పూర్తి వివరాలు వెల్లడికావాల్సి ఉంది.

# ఆర్టీసీ బస్సులో పురుడు పోసిన మహిళకు సన్మానం

## పుట్టిన బిడ్డకు జీవితకాంల ఉచిత బస్ పాస్



హైదరాబాద్,జూలై 6 : ఆర్టీసీ బస్సులో గర్భిణికి పురుడుపోసి మానవత్వం చాటుకున్న సంస్థ సిబ్బందిని టీజీఎస్ఆర్టీసీ యాజమాన్యం అభినందించింది. హైదరాబాద్ బస్ భవన్‌లో శనివారం ఉన్నతాధికారులతో కలిసి సంస్థ ఎండీ వీసీ సజ్జనర్ వారిని ఘనంగా సన్మానించారు. బస్సులో జన్మించిన చిన్నారికి తమ బస్సుల్లో జీవిత కాలం ఉచితంగా ప్రయాణించేలా బస్ పాస్‌ను అందిస్తున్నట్లు ప్రకటించారు. ఆర్టీసీ బస్సులు, బస్ స్టేషన్‌లలో పుట్టిన పిల్లలకు జీవిత కాలపు ఉచిత బస్ పాస్‌ను ఇవ్వాలని గతంలో యాజమాన్యం తీసుకున్న నిర్ణయం మేరకు.. ఈ ఆడబిడ్డకు బర్త్ డే గిఫ్ట్‌గా లైఫ్ టైం ఫ్రీ బస్ పాస్‌ను మంజూరు చేస్తున్నట్లు వెల్లడించారు. హైదరాబాద్‌లోని ముషీరాబాద్ డిపోకు చెందిన 1 జెడ్ రూట్ బస్సులో శుక్రవారం ఉదయం శ్వేతా రత్నం అనే గర్భిణీ ఆరాంఘర్‌లో ఎక్కారు. బహదూర్‌పూర వద్దకు రాగానే ఆమెకు పురిటి నొప్పులు తీవ్రమయ్యాయి. ఈ విషయాన్ని గమనించిన కండక్టర్ ఆర్.సరోజ అప్రమత్తమై మహిళా ప్రయాణికుల సాయంతో సాధారణ ప్రసవం చేశారు. ఆమె పండంటి ఆడ బిడ్డకు జన్మనిచ్చారు. డెలివరీ అనంతరం అనంతరం మెరుగైన వైద్యం కోసం బస్సులోనే సమీపంలోని గవర్నమెంట్ మెటర్నిటీ ఆస్పత్రికి తరలించారు. తల్లీబిడ్డా క్షేమంగా ఉన్నట్లు వైద్యులు వెల్లడించారు. సమయస్ఫూర్తితో స్పందించి.. సకాలంలో కాన్పు చేసిన కండక్టర్ సరోజ సేవలను ఈ సందర్భంగా టీజీఎస్ఆర్టీసీ ఎండీ వీసీ సజ్జనర్ ప్రశంసించారు. ఏ మాత్రం ఆలస్యం చేయకుండా తల్లీబిడ్డను బస్సులోనే మెటర్నిటీ ఆస్పత్రికి తీసుకెళ్లిన డ్రైవర్‌ను కూడా అభినందించారు. కండక్టర్ చాకచక్యంగా వ్యవహరించడం తోనే తల్లీబిడ్డా క్షేమంగా ఉన్నారని అన్నారు. ఈ సన్మాన కార్యక్రమంలో సంస్థ సీవోవో డాక్టర్ రవిందర్, జాయింట్ డైరెక్టర్ అపూర్వ రావు, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్లు మునిశేఖర్, కృష్ణకాంత్, హైదరాబాద్ ఆర్ఎం వరప్రసాద్, ముషీరాబాద్ డీఎం కిషన్, తదితరులు పాల్గొన్నారు.

# ఓటమి భయంతో సర్పంచ్ ఎన్నికల నిర్వహణపై వెనక్కు

## కాంగ్రెస్ ప్రభుత్వంపై బిజెఎల్పి నేత మహేశ్వర్ రెడ్డి విమర్శలు

హైదరాబాద్,జూలై 6 : ఓటమి భయంతో సర్పంచ్ ఎన్నికలను రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించడం లేదని బీజేఎల్పీ నేత మహేశ్వరరెడ్డి తెలిపారు. లోకల్ బాడీలు లేకపోతే కేంద్రం నుంచి నిధులు రావని తెలిసినా కూడా ఎన్నికలు నిర్వహించడం లేదన్నారు. పారిశుద్ధ్య కార్మికులకు ఏడు నెలల నుంచి జీతాలు రావడం లేదన్నారు. మంత్రులు, ఎమ్మెల్యేలు పల్లె బాట కార్యక్రమానికి వెళ్లాలన్నారు. ప్రభుత్వం పంచాయతీ కార్యదర్శులతో పల్లె ప్రగతిని నడుపుతోందన్నారు. కాంట్రాక్టర్లు, మంత్రుల కంపెనీలకు ఇవ్వడానికి నిధులు ఉంటాయని.. పారిశుద్ధ్య కార్మికుల జీతాలు ఇవ్వడానికి చేతులు రావని మహేశ్వర రెడ్డి విమర్శించారు.

ప్రతి అక్షరం - ప్రజల కోసం
రోమింగ్ న్యూస్
తెలుగు దినపత్రిక
ఆదివారం 7
జూలై 2024



# 22నుంచి పార్లమెంట్ బడ్జెట్ సమావేశాలు

**ఆగస్టు 12 వరకు బడ్జెట్ సమావేశాలు**

**23న బడ్జెట్ ప్రవేశ పెట్టనున్న నిర్మలా సీతారామన్**

**వివరాలు వెల్లడించిన కేంద్రమంత్రి కిరణ్ రిజిజు**

న్యూఢిల్లీ,జూలై 6 : సార్వత్రిక ఎన్నికల ఫలితాల్లో విజయం సాధించి, నరేంద్రమోదీ నేతృత్వంలో మూడోసారి ఎన్డీయే కూటమి కొలువుదీరిన వేళ..ఇటీవలే పార్లమెంట్ సమావేశాలు ప్రారంభం అయ్యాయి. ఉభయ సభలను ఉద్దేశించి రాష్ట్రపతి ప్రసంగించారు. ఈ క్రమంలో కొత్త ప్రభుత్వం జులై 23న బడ్జెట్‌ను పార్లమెంట్‌లో ప్రవేశపెట్టనుంది. 2024-25 ఆర్థిక సంవత్సరానికిగానూ ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ మరోమారు బడ్జెట్‌ను సమర్పించనున్నారు. ఈ విషయాన్ని పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి కిరణ్ రిజిజు ఎక్స్ వేదికగా వెల్లడించారు. ఈ నేపథ్యంలో జులై 22 నుంచి ఆగస్టు 12 వరకు బడ్జెట్ సమావేశాలు జరుగుతాయని తెలిపారు. ఎన్నికల సంవత్సరం కావడంతో ఈ ఏడాది ఫిబ్రవరి 1న నిర్మలమ్మ ఓటాన్ అకౌంట్ బడ్జెట్‌ను ప్రవేశపెట్టిన సంగతి తెలిసిందే. ఇప్పుడు కొత్త ప్రభుత్వం ఏర్పడటంతో పూర్తి స్థాయి బడ్జెట్‌ను తీసుకొస్తున్నారు. మోదీ 3.0లో ప్రవేశపెట్టనున్న తొలి బడ్జెట్ ఇదే. దీంతో వరసగా ఏడుసార్లు బడ్జెట్ సమర్పించిన ఘనతను నిర్మలా సీతారామన్ అందుకోనున్నారు. ఇప్పటి వరకు మొరార్జీ దేశాయ్ వరసగా ఆరుసార్లు బడ్జెట్ సమర్పించారు. 2019లో రెండోసారి మోదీ అధికారంలోకి వచ్చిన తర్వాత సీతారామన్‌కు ఆర్థిక శాఖ బాధ్యతలు అప్పగించారు. మాజీ ప్రధాని ఇందిరాగాంధీ తర్వాత బడ్జెట్ ప్రవేశపెట్టిన రెండో మహిళగా గుర్తింపు పొందారు. ఎప్పటిలా సూట్‌కేసులో కాకుండా రాజముద్ర ఉన్న ఎరుపు రంగు వస్త్రంలో బడ్జెట్ ప్రతులను తీసుకొచ్చే కొత్త సంప్రదాయానికి శ్రీకారం చుట్టారు. పార్లమెంటు బడ్జెట్ సమావేశాలు బడ్జెట్ సమర్పణ తేదీలను కేంద్ర పార్లమెంటరీ వ్యవహారాల శాఖ మంత్రి కిరణ్ రిజిజు శనివారంనాడు ప్రకటించారు. జూలై 22వ తేదీన బడ్జెట్ సమావేశాలు ప్రారంభమై ఆగస్టు 12వ తేదీతో ముగుస్తాయని,బడ్జెట్ సమావేశాల రెండో రోజైన జూలై 23న కేంద్రబడ్జెట్‌ను పార్లమెంటులో ప్రవేశపెడతారని సామాజిక మాధ్యమం 'ఎక్స్'లో మంత్రి తెలిపారు. భారత ప్రభుత్వం సిఫారసుల మేరకు పార్లమెంటుబడ్జెట్ సమావేశాలు జరిపేందుకు రాష్ట్రపతి ఆమోదం తెలిపారు. 2024-25 కేంద్ర బడ్జెట్‌ను జూలై 23వతేదీన లోక్‌సకు సమర్పిస్తాం' అని రిజిజు తెలిపారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ సారథ్యంలోని ఎన్డీయే ప్రభుత్వం మూడోసారి అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రవేశపెడుతున్న తొలి బడ్జెట్ ఇదే కావడం విశేషం. ఈసారి బడ్జెట్‌లో పలు చారిత్రక నిర్ణయాలు తీసుకోనున్నారనే అంచనాలు కూడా బలంగానే ఉన్న నేపథ్యంలో ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ప్రవేశపెట్టే బడ్జెట్‌పై సర్వత్రా ఆసక్తి నెలకొంది.

# అవినీతి కేసులో గుంతకల్లు డిఆర్ఎం

**వినీత్ సింగ్‌ను అరెస్ట్ చేసిన సిబిఐ**

**కంట్రాక్టర్ నుంచి లంచం డిమాండ్ చేయడంతో అరెస్ట్**

అనంతపురం,జూలై 6 : అవినీతి కేసులో గుంతకల్లు డీఆర్ఎం వినీత్ సింగ్‌ను సీబీఐ అధికారులు అరెస్ట్ చేశారు. కడప జిల్లాకు చెందిన ఓ రైల్వే కాంట్రాక్టర్‌ను రైల్వే అధికారులు లంచం డిమాండ్ చేశారు. ఈ క్రమంలో రైల్వే అధికారులపై సీబీఐకి కాంట్రాక్టర్ రమేష్ రెడ్డి ఫిర్యాదు చేశారు. కాంట్రాక్టర్ ఫిర్యాదు మేరకు రెండు రోజుల పాటు అధికారులు తనిఖీలు చేపట్టారు. అనంతరం గుంతకల్లు డీఆర్ఎం వినీత్‌తో పాటు, కుందా ప్రదీప్ బాబు, అక్కిరెడ్డి, బాలాజీ, లక్ష్మీపతి రాజులను సీబీఐ అదుపులోకి తీసుకుంది. గుంతకల్ రైల్వే డివిజన్ పరిధిలో జరిగిన కాంట్రాక్ట్ పనుల్లో రైల్వే అధికారులు కోట్ల రూపాయల్లో అవినీతికి పాల్పడినట్లు అధికారులు గుర్తించారు. ఇందులో భాగంగా గుంతకల్లు డీఆర్ఎం వినీత్ సింగ్‌లతో పాటు మిగిలిన వారిని అరెస్ట్ చేసిన సీబీఐ అధికారులు.. వారిని వైద్య పరీక్షల నిమిత్తం ఆస్పత్రికి తరలించారు. అక్కడ వైద్య పరీక్షలు ముగిసిన అనంతరం అరెస్టు అయిన రైల్వే అధికారులను సికింద్రాబాద్ తరలిస్తున్నారు. గుంతకల్లు రైల్వే డీఆర్ఎం కార్యాలయం వివిధ విభాగాల్లో సీబీఐ సోదాలు చేసింది. రైల్వే డీఆర్ఎం వినీత్‌సింగ్ నివాసంలో తనిఖీలు పూర్తయ్యాయి. సింగ్ నివాసంలో భారీగా బంగారం, నగదు పట్టుబడింది. ఎనిమిది మంది సిబ్బందిని సీబీఐ అధికారులు అదుపులోకి తీసుకున్నారు. గుంతకల్లు డీఆర్ఎం వినీత్‌సింగ్, డీఎఫ్ఎం ప్రదీప్ బాబు, సిబ్బంది రాజు, ప్రసాద్, బాలాజీ సీబీఐ అదుపులో ఉన్నారు. నిందితులను వైద్య పరీక్షల నిమిత్తం గుంతకల్లు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. వైద్య పరీక్షల అనంతరం వారిని సీబీఐ కోర్టుకు తరలించనున్నారు. గుంతకల్లు డీఆర్ఎం కార్యాలయంలో భాగమైన ఆర్థిక విభాగంలో పనిచేస్తున్న సిబ్బంది నివాస గృహాల్లో సికింద్రాబాద్‌కు చెందిన సీబీఐ అధికారులు తనిఖీలు చేశారు. ఆర్థిక విభాగంలో పని చేస్తున్న సీనియర్ డివిజన్ ఫైనాన్స్ మేనేజర్(డీఎఫ్ఎం) ప్రదీప్‌బాబుతో పాటు మరికొందరు సిబ్బంది అవినీతికి పాల్పడుతున్నారనే ఆరోపణలు రావడంతో సీబీఐ అధికారులు గత మూడు రోజుల నుంచి గుంతకల్లులో మకాం వేశారు. కదిరి ప్రాంతంలో రైల్వే మోరీ పనులకు సంబంధించి ఆ ప్రాంతానికి చెందిన గుత్తేదారులకు పనిని అప్పగించడానికి ఉత్తర్వులు ఇచ్చేందుకు ప్రదీప్‌బాబుతో పాటు కొందరు సిబ్బంది డబ్బును డిమాండ్ చేసినట్లు సమాచారం. దీంతో సీబీఐ అధికారులు తనిఖీ చేసి అక్రమాలకు పాల్పడుతున్న సిబ్బంది గృహాల్లో దాడి చేసి..భారీగా నగదు, బంగారం స్వాధీనం చేసుకున్నారు.

# నీట్ యూజి కౌన్సిలింగ్ వాయిదా

**తదుపరి ఉత్వర్వులు ఇచ్చేవరకు నిలిపివేత**

న్యూఢిల్లీ,జూలై 6 : వైద్యవిద్య కోర్సుల్లో ప్రవేశాల కోసం నిర్వహించిన నీట్ యూజీ 2024 పరీక్షలో అక్రమాల వ్యవహారం తీవ్ర దుమారం రేపిన విషయం తెలిసిందే. ఈ వివాదం వేళ నీట్ యూజీ కౌన్సెలింగ్‌ను జాతీయ టెస్టింగ్ ఏజెన్సీ వాయిదా వేసింది. వాస్తవానికి ఈ కౌన్సెలింగ్ పక్రియ శనివారం నుంచే ప్రారంభం కావాల్సి ఉండగా.. తదుపరి నోటీసులు ఇచ్చేంత వరకు దాన్ని వాయిదా వేస్తున్నట్లు ఎన్‌టీఏ వెల్లడించింది. కొత్త తేదీలను కేంద్ర విద్యాశాఖ త్వరలోనే ప్రకటిస్తుందని తెలిపింది. కాగా.. నీట్ కౌన్సెలింగ్‌ను వాయిదా వేసేందుకు సుప్రీంకోర్టు నిరాకరించినప్పటికీ ఎన్‌టీఏ ఈ నిర్ణయం తీసుకోవడం గమనార్హం. ఈ ఏడాది మే 5వ తేదీన దేశవ్యాప్తంగా నీట్ యూజీ 2024 పరీక్ష నిర్వహించారు. అయితే పరీక్ష పేపర్ లీక్ అవడంతో పాటు పరీక్ష నిర్వహణలో అవకతవకలు చోటుచేసుకున్నట్లు వార్తలు రావడంతో దేశవ్యాప్తంగా ఆందోళనలు జరిగాయి. ఫలితాల్లో ఏకంగా 67 మందికి జాతీయస్థాయిలో మొదటి ర్యాంకు రావడంపైనా పలు అనుమానాలు వ్యక్తమయ్యాయి. నీట్ అభ్యర్థుల్లో 1563 మందికి గ్రేస్ మార్కులు కలపడం, ఓఎంఆర్ షీట్లు అందకపోవడం, న్యాయస్థానం పర్యవేక్షణలో దర్యాప్తు సహా నీట్‌ను రద్దు చేయాలన్న డిమాండ్లతో సుప్రీం కోర్టులో దాదాపు 26 పిటిషన్లు దాఖలయ్యాయి. నీట్-యూజీ పరీక్షను రద్దు చేయడం హేతుబద్ధం కాదు. దీనిపై గతంలో విచారణ జరిపిన న్యాయస్థానం.. కౌన్సెలింగ్ వాయిదా వేయాలన్న పిటిషనర్ల అభ్యర్థులను తోసిపుచ్చింది. మరోవైపు, సుప్రీం ఆదేశాల మేరకు ఇటీవల గ్రేస్ మార్కులు కలిపిన విద్యార్థులకు మళ్లీ పరీక్ష నిర్వహించి సవరించిన నీట్ ర్యాంకుల జాబితాను ఎన్‌టీఏ విడుదల చేసింది. ఈ క్రమంలోనే అక్రమాల ఆరోపణలపై కేంద్రం, ఎన్‌టీఏ శుక్రవారం సర్వోన్నత న్యాయస్థానానికి అఫిడవిట్లు సమర్పించాయి. నీట్-యూజీ పరీక్షను రద్దు చేయడం వల్ల నిజాయతీ కలిగిన లక్షల మంది అభ్యర్థులు నష్టపోతారని కేంద్రం సుప్రీంకోర్టు (÷ాబూస।ప। అనీబీసబి)కు తెలిపింది. పెద్ద ఎత్తున అక్రమాలు జరిగినట్లు రుజువులు లేనప్పుడు ఆ చర్య చేపట్టడం హేతుబద్ధం కాదని స్పష్టం చేసింది. ఈ పిటిషన్లపై జులై 8న తదుపరి విచారణ జరగనుంది. ఈ పరిణామాల వేళ కౌన్సెలింగ్‌ను వాయిదా వేయడం గమనార్హం.

# దేవభూమిలో వరదబీభత్సం

**కొండచరియలు విరిగి ఇద్దరు మృతి**

**హైదరాబాద్‌కు చెందిన వారిగా గుర్తింపు**

నైనిటాల్,జూలై6 : దేవభూమిగా పేరొందిన ఉత్తరాఖండ్‌ను వర్షాలు ముంచెత్తుతున్నాయి. దీంతో పలు చోట్ల కొండచరియలు విరిగిపడ్డాయి. చమోలీ జిల్లాలో చోటుచేసుకున్న ఘటనలో హైదరాబాద్‌కు చెందిన ఇద్దరు యాత్రికులు మృతిచెందినట్లు అక్కడి పోలీసులు వెల్లడించారు. కర్ణప్రయాగ, గౌచర్ మధ్యలోని బద్రీనాథ్ నేషనల్ హైవేపై శనివారం ఈ ప్రమాదం చోటుచేసుకుంది. హైదరాబాద్‌కు చెందిన నిర్మల్ షాహీ (36), సత్య నారాయణ (50) బద్రీనాథ్ ఆలయాన్ని దర్శించుకుని బైక్‌పై తిరిగొస్తుండగా.. మార్గమధ్యంలో కొండచరియలు విరిగి వారిపై పడ్డాయి. దీంతో వారిద్దరూ అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయినట్లు పోలీసులు తెలిపారు. మృతదేహాలను శిథిలాల నుంచి బయటకు తీసి పోస్ట్‌మార్టం నిమిత్తం ఆసుపత్రికి తరలించారు. భారీ వర్షాల కారణంగా ఉత్తరాఖండ్ వ్యాప్తంగా ప్రధాన నదులన్నీ ప్రమాదకర స్థాయిలో ప్రవహిస్తున్నాయి. అటు కొండచరియలు విరిగిపడటంతో బద్రీనాథ్ నేషనల్ హైవే పలు చోట్ల ధ్వంసమై రాకపోకలు నిలిచిపోయాయి. రుద్రప్రయాగ్-కేదార్‌నాథ్ జాతీయ రహదారిపై కూడా రాకపోకలను నిలిచాయి. శని, ఆదివారాల్లోనూ భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశముందని వాతావరణ శాఖ అధికారులు అంచనా వేశారు. ముందజాగ్రత్త చర్యగా రుద్రప్రయాగ్‌లో అన్ని స్కూళ్లకు నేడు సెలవు ప్రకటించారు. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచించారు.

# ఇంద్రకీలాద్రిపై ఆషాఢ ఉత్సవాలు

**తొలిసారెను సమర్పించిన వైదిక కమిటీ**

విజయవాడ,జూలై 6 : ప్రసిద్ధ పుణ్యక్షేత్రం ఇంద్రకీలాద్రి కనకదుర్గమ్మ సన్నిధిలో ఆషాడ మాసోత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈరోజు నుంచి ఆగస్టు 4 వరకు ఈ మాసోత్సవాలు జరుగనున్నాయి. ఈ సందర్భంగా అమ్మవారికి వైదిక కమిటీ సభ్యులు తొలిసారెను సమర్పించారు. మేళ తాళాలతో మంగళ వాయిద్యాలతో అమ్మవారికి కమిటీ సభ్యులు సారెను సమర్పించారు. అమ్మవారికి పసుపు, కుంకుమ, చీర, జాకెట్, చలిమిడి, గోరింటాకును భక్తులు సమర్పించారు. ఆషాడ మాసం తొలిరోజు కావడంతో ఇంద్రకీలాద్రి భక్తులతో కిక్కిరిసింది. ఆషాడ మసోత్సవాల సందర్భంగా నెలరోజుల పాటు ఇంద్రకీలాద్రి భక్తులతో కిటకిటలాడనుంది. అలాగే అమ్మవారికి శివస్వామి సారెను సమర్పించారు. 116 మంది భక్తులతో కలిసి వచ్చి అమ్మవారికి సారెను సమర్పించారు. ఆషాడ మాసం నెలరోజుల పాటు అమ్మవారికి భక్తులు సారెను సమర్పించనున్నారు. ఆషాడ మాసోత్సవాల సందర్భంగా భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా ఆలయ అధికారులు అన్ని ఏర్పాట్లు చేశారు. దుర్గమ్మను సారెను సమర్పిం చేందుకు పెద్ద సంఖ్యలో భక్తులు తరలిరానున్నారు.

# నియోజకవర్గానికో నాలెడ్జ్ సెంటర్

**యువతకు స్కిల్ శిక్షణ కోసం ఏర్పాటు**

**బడ్జెట్ సన్నాహక సమావేశంలో డిప్యూటి సిఎం**

**సీతక్కతో కలసి సమీక్షించిన భట్టి విక్రమార్క**

**మిషన్ భగీరథ నిధుల దుర్వినియోగంపై ఆరా**

**ప్రతి ఆవాసానికి మంచినీరు అందించాలని ఆదేశాలు**



హైదరాబాద్,జూలై 6 : రాష్ట్రంలోని ప్రతి నియోజకవర్గంలో అంబేద్కర్ నాలెడ్జ్ సెంటర్లను ప్రారంభించనున్నట్లు డిప్యూటీ సీఎం మల్లు భట్టి మల్లు విక్రమార్క అన్నారు. ఇసచివాలయంలో మంత్రి సీతక్కతో కలిసి బడ్జెట్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోటీ పరీక్షల కోచింగ్‌కు నిపుణులైన వారితో ఉచితంగా గ్రామీణ యువతకు శిక్షణ ఇప్పిస్తామన్నారు. నాలుగు నెలల్లో ఈ నాలెడ్జ్ సెంటర్ల నిర్మాణాలు పూర్తవుతాయన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించే అంశాన్ని సీరియస్‌గా తీసుకోవాలన్నారు. యువత ఉపాధి లేక ఇబ్బందులుపడుతున్నారన్నారు. ఫీజు రీయింబ్స్‌మెంట్ పథకం అందుబాటులోకి వచ్చాకి వేలాది మంది బీటెక్ పూర్తి చేసి స్కిల్స్ లేక గ్రామాల్లోనే ఉండిపోతున్నారన్నారు. గ్రామీణాభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో కొనసాగుతున్న స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్లను పాత ఉమ్మడి జిల్లా కేంద్రాల్లో ఏర్పాటు చేయాలని ఆదేశించారు. మిషన్ మిషన్ భగీరథ పథకం పనితీరుపై ఈ నెల 15 వరకు నివేదిక ఇవ్వాలని కోరారు. మిషన్ భగీరథ నీటిని వినియోగించుకునే అంశం గ్రామసభల్లో ఓ ఎజెండాగా చేర్చాలని మంత్రి సీతక్క అధికారులను ఆదేశించారు. తెలంగాణ డ్రింకింగ్ వాటర్ సప్లై కార్పొరేషన్‌తో అన్ని ఆవాసాలను అనుసంధానం చేయాలని మంత్రి సీతక్క కీలక ఆదేశాలు జారీ చేశారు. మిగిలిపోయిన అన్ని ఆవాసాలకు రక్షిత మంచి నీరు అందించేలా చర్యలు చేపట్టాలన్నారు. అడవుల్లో నివసించే ప్రజలకు సైతం కుళాయి నీళ్లు అందించాలని ఆదేశించారు.అడవుల్లో విద్యుత్ లైన్లు వేసేందుకు కేంద్ర అటవీ శాఖ అనుమతులు ఇవ్వడం లేదని, అడవుల్లో ఉన్న ఆవాసాల్లో సోలార్ ప్లాంట్లు ఏర్పాటు చేసి బోర్ల ద్వారా తాగునీటి సౌకర్యాన్ని కల్పించాలని ఆదేశించారు. నీటి సోర్స్ పాయింట్లు దగ్గర్లో ఉండేలా చూసుకోవాలన్నారు. గ్రామపంచాయతీల్లో ఓవర్ హెడ్ ట్యాంకులను ప్రతి 15 రోజులకు శుభ్ర పరచాలని సూచించారు. ప్రభుత్వం సరఫరా చేస్తున్న తాగునీటినీ వినియోగించే విధంగా ప్రజలకు నమ్మకం కలిగించాలని మంత్రి సీతక్క ఆదేశించారు. కాగా.. పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ బడ్జెట్ ప్రతిపాదనలపై సన్నాహక సమావేశం నిర్వహించారు. డిప్యూటీ సీఎం, ఆర్థిక మంత్రి మల్లు భట్టి విక్రమార్క, మంత్రి సీతక్క అధ్యక్షతన ఈ సమావేశం జరిగింది. ఈ ఆర్థిక సంవత్సరానికి అవసరమైన బడ్జెట్ ప్రతిపాదనలను ఆర్థిక శాఖకు పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ అధికారులు నివేదించారు. ఈ ఆర్థిక సంవత్సరానికి 51 వేల కోట్ల బడ్జెట్‌ను పీఆర్ అండ్ ఆర్డీ ప్రతిపాదించింది. గత బడ్జెట్లో పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖకు రూ.23 వేల కోట్లు కేటాయింపులు జరిగాయని తెలిపారు. చేయూత కింద పింఛన్ల మొత్తాన్ని పెంచాలని పీఆర్ అండ్ ఆర్డీ అధికారులు ప్రతిపాదనలు పంపించారు. చేయూత పథకం కోసం 22 వేల కోట్లు అవసరం అవుతాయని అంచన వేశారు. ప్రస్తుతం ఆసరా పెన్షన్ల కోసం రూ. 12 వేల కోట్లను ప్రభుత్వం ఖర్చు చేస్తుందన్నారు. గ్రామీణ రహదారుల బ్జడెట్‌ను రెట్టింపు చేయాలని ప్రతిపాదించారు. మహిళా స్వయం సంఘాల లోన్ బీమా, ప్రమాద బీమా కోసం అవసరమైన నిధులను కేటాయించాలని విజ్ఞప్తి చేశారు.

# మంత్రి శ్రీధర్ బాబుతో విపక్ష ఎమ్మెల్యే భేటీ

**నియోజవర్గ అభివృద్ధికి సహకరించాలని వినతి**

**ఎమ్మెల్యేలు కలవడంపై సర్వత్రా చర్చ**



హైదరాబాద్,జూలై 6 : రంగారెడ్డి జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి శ్రీధర్‌బాబును శనివారం భారాస ఎమ్మెల్యేలు సుధీర్‌రెడ్డి, వివేకానందగౌడ, అరికెపూడి గాంధీ, మాధవరం కృష్ణారావు, లక్ష్మారెడ్డి, రాజశేఖర్‌రెడ్డి కలిశారు. నియోజకవర్గాల్లో అభివృద్ధి పనులకు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ఈమేరకు నియోజకవర్గాల్లో అభివృద్ధి పనుల సంబంధించిన ప్రతిపాదనలను ఎమ్మెల్యేలు మంత్రికి అందజేశారు. జీహెచ్ఎంసీకి నిధులు విడుదల చేయాలని కోరారు. కొత్త ప్రభుత్వం ఏర్పాటైనప్పటి నుంచి జీహెచ్ఎంసీకి నిధులు ఇవ్వలేదని మంత్రి దృష్టికి తెచ్చారు. సచివాలయంలో మంత్రి శ్రీధర్ బాబును ఈ ఆరుగురు బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు కలిశారు. నియోజకవర్గాల్లో అభివృద్ధి పనులకు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. అభివృద్ధి పనులు ప్రతిపాదనలను మంత్రి శ్రీధర్ బాబుకు అందించారు ఎమ్మెల్యేలు. జీహెచ్ఎంసీకి నిధులు విడుదల చేయాలని మంత్రిని కోరారు. కొత్త ప్రభుత్వం ఏర్పాటైన నుంచి జీహెచ్ఎంసీకి నిధులు ఇవ్వలేదన్నారు. కూకట్ పల్లి నియోజకర్గంలోని చెరువులు, కుంటల్లో పెరిగిపోయిన గుర్రపు డెక్క తొలగించాలని.. దోమలను నివారించాలని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు కోరారు. నియోజకర్గంలోని అన్ని డివిజన్ లలో ఎలక్ట్రికల్ పోల్స్, వీధి దీపాలు ఏర్పాటు చేయాలన్నారు. కూకట్ పల్లి, మూసాపేట్ సర్కిళ్ళ పరిధిలో నెలకొన్న శానిటేషన్ సమస్యలు పరిష్కరించాలని, అలాగే కూకట్ పల్లి నియోజకవర్గం లో అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేయాలని కోరారు. ఎమ్మెల్యే ల విజ్ఞప్తికి సానుకూలంగా స్పందించిన మంత్రి శ్రీధర్ బాబు రాజకీయాలకు అతీతంగా పనులు చేయడం జరుగుతుందన్నారు.

తప్పకుండా మీ సమస్యలను తీరుస్తామని హామీ ఇచ్చారు. ఇదిలావుంటే బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు మంత్రిని కలవడం రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది. ఇప్పటికే ఏడుగురు బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఆరుగురు ఎమ్మెల్సీలు కాంగ్రెస్ లో చేరిన సంగతి తెలిసిందే. ఈ క్రమంలో ఈ ఆరుగురు ఎమ్మెల్యేలు కూడా రేపో మాపో బీఆర్ఎస్ ను వీడి కాంగ్రెస్ లో చేరుతారనే ప్రచారం జరుగుతోంది. బీఆర్ఎస్ కు చెందిన 20 మంది ఎమ్మెల్యేలు కాంగ్రెస్ లో చేరుతారని ఇప్పటికే పలువురు మంత్రులు చెప్పిన సంగతి తెలిసిందే..



# హత్రాస్ ఘటన దిగ్భ్రాంతి కలిగించింది

**మృతుల కుటుంబాలకు అండగా ఉంటాం**

**మీడియా ముందుకు వచ్చిన భోలే బాబా**

న్యూఢిల్లీ,జూలై 6 :ఉత్తర్‌ప్రదేశ్‌లో జరిగిన హాథ్రస్ తొక్కిసలాట ఘటన యావత్ దేశాన్ని దిగ్భ్రాంతికి గురిచేసిన సంగతి తెలిసిందే. దాంతో 'భోలే బాబా పేరు దేశమంతా మార్మోగిపోయింది. ఈ నేపథ్యంలో ఆయన తొలిసారి మీడియా ముందుకు వచ్చారు. ఆ దుర్ఘటనపై తీవ్ర విచారం వ్యక్తం చేశారు. 'జులై 2 ఘటనతో మేం చాలా వేదనకు గురయ్యాం. ఈ క్లిష్ట సమయంలో ఆ భగవంతుడు బాధను భరించే శక్తిని ఇవ్వాలని ప్రార్థిస్తున్నాను. తొక్కిసలాటకు బాధ్యులైన వారు శిక్ష నుంచి తప్పించుకోలేరని నేను నమ్ముతున్నాను. నాకు ప్రభుత్వంపై విశ్వాసం ఉంది. మృతులు, గాయపడిన కుటుంబాలకు అండగా ఉండాలని కమిటీ సభ్యులకు సూచించాను' అని మీడియా ముందు మాట్లాడారు.అలీగఢ్‌తోపాటు హాథ్రస్ జిల్లాలోని పలు ప్రాంతాల్లో ప్రతి మంగళవారం సత్సంగ్ పేరుతో బాబా ఆధ్యాత్మిక కార్యక్రమాలు చేపడుతుంటారు. వేల సంఖ్యలో భక్తులు హాజరవుతుంటారు. కొన్నిసార్లు లక్షల్లో జనం వస్తుంటారు. జులై 2న హాథ్రస్‌లో నిర్వహించిన సత్సంగ్‌కు 80వేల మందికి ఏర్పాట్లు చేయగా.. రెండున్నర లక్షలమంది హాజరయ్యారు. 'సేవాదర్ ఆర్మీ'గా పిలిచే బృందం ఈ కార్యక్రమాలను నిర్వహిస్తోంది. ఇక ఆ రోజు ముఖ్యసేవాదర్‌గా ఉన్న దేవ్‌ప్రకాశ్ మధుకర్ శుక్రవారం రాత్రి దిల్లీలో పోలీసుల ముందు లొంగిపోయాడు. పోలీసులు నమోదుచేసిన ఎఫ్ఐఆర్‌లో అతడే ప్రధాన నిందితుడిగా ఉన్నాడు.

# ఉనికి కోసమే కాంగ్రెస్, బిజెపిల విమర్శలు

**అభివృద్ధి అంటే ఏమిటో చూపిన కెసిఆర్**

సిద్దిపేట,జూలై 6 : ఉమ్మడి ఎపిలో తెలంగాణలో అన్నివర్గాలకు అన్యాయమే జరిగిందని, ఎరువులు, విత్తనాలు, కరెంటు కోసం రోడ్లెక్కిన విషయం తెలిసిందేనని అటవీ అభివృద్ధిశాఖ మాజీ ఛైర్మన్ గజ్వేల్ బిఆర్ఎస్ నేత వంటేరు ప్రతాపరెడ్డి అన్నారు. మిషన్ భగీరథ, మిషన్ కాకతీయ వంటి ఎన్నో కొత్త పథకాలను తెచ్చిన కేసీఆర్ ప్రజల గుండెల్లో గూడు కట్టుకొని ఉన్నారన్నారు. ఇంటింటికి మంచినీరు, నిరంతర కరెంట్, సాగునీటి ప్రాజెక్టుల నిర్మాణం కెసిఆర్ ఘనత అన్నారు. ఉనికికోసమే కాంగ్రెస్,బిజెపి నేతలు కెసిఆర్‌పై విమర్శలు చేస్తున్నారని అన్నారు. ఇప్పుడు కావాలనే విమర్శలు చేస్తున్నారని అన్నారు. స్వార్థరాజకీయాల కోసమే బిజెపి విమర్శలు చేస్తున్నారని అన్నారు. ఉనికిని చాటుకుంటున్నారని ధ్వజమెత్తారు. ఉ ద్యమ సమయంలో ఆంధ్ర ప్రాంత నాయకులకు వంత పాడుతూ తెలంగాణకు ద్రోహం చేసిన విషయం ప్రజలు ఇంకా మరచిపోలేదని తెలిపారు. రాష్ట్రంలో కెసిఆర్ చేసిన అబివృద్ధిని చూసి ఓర్వలేని వారు విమర్శలు చేస్తున్నాయని వంటేరు విమర్శించారు.

# నిధులు పక్కదారి పట్టాయి

హైదరాబాద్,జూలై 6 : రెండున్నర దశాబ్దాల కాలంలో ఎస్సీ, ఎస్టీ సబ్‌ప్లాన్ నిధులు సుమారు రూ.70 వేల కోట్లు పక్క దారి పట్టాయని ఎమ్మార్పీఎస్ నేతలు అన్నారు. దళిత, గిరిజనుల సంక్షేమంపై గత ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేకుండా పోయిందన్నారు. కేసీఆర్ ప్రభుత్వం చాలాకాలం తరవాత దళితుల సంక్షేమం గుర్తుకు వచ్చిందా? అని ప్రశ్నించారు. ఇదిలావుంటే ఎస్సీ వర్గీకరణకు చట్టబద్ధతపై చిత్తశుద్ధి ఉంటే అఖిలపక్ష కమిటీని దిల్లీకి తీసుకెళ్లాలని ఎమ్మార్పీఎస్ నేతలు డిమాండ్ చేశారు. కొంతమంది ఉద్దేశపూర్వకంగా రాజకీయ విమర్శలు చేస్తున్నారని పేర్కొన్నారు.



# తెలుగు రాష్ట్రాల సమస్యలపై సత్వరం స్పందించాలి

పేరుకు ఎన్‌డిఎ ప్రభుత్వం అయినా పూర్తి మెజార్టీతో బిజెపికి ఉండడంతో గత పదేళ్లుగా బిజెపి చెప్పిన విధంగానే ప్రభుత్వం నడిచింది. ఇంతకాలం దాని మాటే సాగుతూ వచ్చింది. అయితే ఇప్పుడు ఎన్‌డిఎ పక్షాలది పైచేయిగా ఉంది. ఈ క్రమంలో బడ్జెట్‌కు ముందు ఇరు తెలుగు రాష్ట్రాల సిఎంలు, మంత్రులు ప్రధాని మోడీ సహా, కేంద్రమంత్రులను కలిశారు. బడ్జెట్‌లో కేటాయింపులు పెంచాలని కోరారు. విభజన సమస్యలను పరిష్కరించాలని విన్నవించారు. తెలంగాణ పరిస్థితి ఎలా ఉన్నా ఎపి సిఎం చంద్రబాబు మాటకు విలువ ఇస్తారా లేదా అన్నది చూడాలి. నష్టపోయిన ఎపిని ఆదుకోవాలని చంద్రబాబు అభ్యర్థిం చారు. గత రెండ్రోజులుగా ఢిల్లీలో మకాం వేసిన చంద్రబాబు ప్రధాని మోడీ, నిర్మలా సీతారామన్, రాజ్‌నాథ్ సింగ్, నడ్డా తదితరులను కలిసి ఎపికి ఇతోధిక సాయం అందించాలని కోరారు. ఇదే తరహాలో తెలంగాణ సిఎం రేవంత్ రెడ్డి కూడా ప్రధాని మోడీ, కేంద్రమంత్రులను కలిసి విన్నవించారు. ఇలాంటి విషయాల్లో ఇక దాటవేత ధోరణులు పనికిరావు. నేరుగ ఆసాయం అందించాలి. ఇరు తెలుగు రాష్ట్రాల పురోగతికి తోడ్పడాలి. ఇంతుకుముందు మిత్రపక్షాలుగా ఉన్న కొన్ని పార్టీలు కేవలం నామమాత్రంగా ప్రభుత్వంలో కొనసాగాయి. దీంతో మోడీ నిర్ణయాలను ప్రశ్నించలేక పోయారు. ఇప్పుడలా ఉంటుందా లేదా అన్నది త్వరలోనే తేలనుంది. బడ్జెట్ కేటాయింపులతో పాటు, రాష్ట్రాలు ప్రతిపాదించే అంశాలకు ఏ మేరకు విలువ ఇస్తారన్నది కూడా చూడాలి. తెలంగాణ సిఎం రేవంత్ రెడ్డి కూడా ప్రధాని మోడీని, కేంద్రమంత్రులను కలిసి పలు అంశాలను ప్రస్తావించారు. ఇవి ఏ మేరకు అమలు చేస్తారన్నది కూడా చూడాలి. గతంలో ఎన్‌డిఎ పక్షాల సమావేశాలు..చర్చలు ఉండేవి. వాజ్‌పేయ్ హయాంలో అన్ని పక్షాలను కలుపుకుని పోయే అవకాశం ఉండేది. పార్టీలో కూడా చర్చలు ఉండేవి. కానీ మోడీ పగ్గాలు చేపట్టాక గత పదేళ్లలో అలాంటి అవకాశం లేదు. పార్టీలోనూ, ప్రభుత్వంలోనూ ఏకపక్ష నిర్ణయాలపై ఎవరిని అడగాలో ఎవరికీ తెలియదు. పూర్తి మెజార్టీతో నరేంద్రమోడీ అధికారం చేపట్టిన తరవాత పదేళ్లుగా ఎన్‌డిఎ పార్టీలకు సంకటంగా మారింది. సొంత పార్టీలోనూ ఆయనను ఎదరించేవారు కరువయ్యారు. దీంతో ప్రధానిగా మోడీ నిర్ణయాలు తీసుకుం టున్నారే తప్ప వాటి పర్యవసానాలను పరిశీలించలేదు. దీంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నా వాటిని పట్టించుకోకుండా ఆర్థిక సంస్కరణల పేరుతో బురిడీ కొట్టించారు. ఇప్పుడు ఎన్‌డిఎ పక్షాలది కొంత మెరుగ్గా ఉంది. వారికి ప్రశ్నించే అవకాశం ఉంది. ముఖ్యంగా ఎపి సిఎం చంద్రబాబు, పవన్ కళ్యాణ్‌లు నిలదీసే అవాకాశం ఉంది. నితీశ్ కుమార్‌కు కూడా అంతే అవకాశం ఉంది. ఈ క్రమంలో ఆయా రాష్ట్రాలు ప్రతిపాదించే అంశాలను మోడీ ఎలా పరిష్కరిస్తారో చూడాలి. అమరావతి నిర్మాణం, పోలవరం, విశ్వాఖ ఉక్కు ఫ్యాక్టరీల విషయంలో వ్యూహం ఎలా ఉండబోతున్ననేది చూడాలి. మోడీ ఏకపక్ష నిర్ణయాల కారణంగానే మొన్నటి ఎన్నికల్లో ప్రజలు తగిన విధంగా తీర్పు ఇచ్చారు. అయితే తనకు బలముందున్న ధోరణి ప్రవర్తిస్తే ప్రజలు తమకు సమయం వచ్చినప్పుడు తమ నిర్ణయం తీసుకంటారని రుజువు చేశారు. దేశంలో దారుణమైన పరిస్థితులు ఉన్నాయి. వ్యక్తిగతంగా నష్టపోయే ప్రమాదేమీ మోడీకి లేకపోవచ్చు. ఇలా ఒంటెద్దు పోకడలతో పోతే నష్టపోయేది బిజెపి మాత్రమే. నియంతృత్వ పోకడలు విడనాడకుంటే వాజ్‌పేయి, అద్వానీ లాంటి అతిరథ మహారథులు తీర్చిదిద్దిన బిజెపికి ఎదురీత తప్పకపోవచ్చు. తెలంగాణలో బిజెపిని వ్యతిరేకించే వారు మళ్లీ కాంగ్రెస్ పంచన చేరుతున్నాయని, వ్యక్తులు కూడా చేరుతారని గమనించాలి. పప్పు ముద్దంటూ రాహుల్ ను ఇంతకాలం విమర్శిస్తూ వచ్చిన నేతలకు కర్నాటక ఫలితాలు చెంపదెబ్బకొట్టి చూపాయి. ఈ ప్రమాదాలను బిజెపి ద్వయం గుర్తించడం లేదు. ఇంకా కాంగ్రెస్‌ను విమర్శిస్తూ పోవడం

కన్నా ప్రజలను గుర్తించి పనిచేసుకుంటూ పోవాలి. ఇకపోతే పెద ధోరణిలో మోడీ కూడా మిత్రపక్షాలను పెద్దగా పట్టించుకోకపోతే ముప్పు వాటిల్లే ప్రమాదం లేకపోలేదు. ఇకనుంచయినా ఎన్‌డిఎ పక్షాలతో చర్చించి నిర్ణయాలు తీసుకోవడం మంచిది. ఆంధ్రప్రదేశ్ పునర్వ్యవస్థీకరణ చట్టంలో ఇచ్చిన హామీలను నెరవేర్చకపోవడంపై గతంలో టీడీపీ అసంతృప్తి వ్యక్తం చేసినా దానికి తగ్గట్లుగా కార్యాచరణకు దిగలేదు.

వాజపేయి హయాంలో ఎన్డీఏ నిర్మాణం జరిగినా అప్పుడు రాష్ట్రాలకు విలువ ఉండేది. కానీ మోడీ అధికారంలోకి వచ్చాక రాష్ట్రాలకు అవకాశాలు దక్కడం లేదు. ప్రధాని మోడీ అనుసరిస్తున్న నిరంకుశ నిర్లక్ష్య వైఖరి వల్లే ఈ పరిస్థితి తలెత్తింది. విపక్షాలు ఏకతాటిపైకి రావడంతో బీజేపీకి కొంత బలం తగ్గింది. పూర్తిస్థాయి మెజార్టీని సంపాదించుకోలేక పోయింది. ఏపీ విభజన జరిగినపుడు ప్రత్యేక హోదా కల్పిస్తామని పార్లమెంటు వేదికపైనే వాగ్దానం చేశారు. దాన్ని అమలు చేయకపోవడం సరైనది కాదు. బీజేపీ సంకీర్ణ ధర్మాన్ని పాటించకుండా బెదరింపు ధోరణిలో ప్రవర్తించింది.మోడీ వ్యవహార శైలి ఇలాగే ఉంటే దేశంలో బిజెపికి ఎదురీత తప్పకపోవచ్చు. అందువల్ల ఇప్పుడు రాష్ట్రాలను, ఎన్‌డిఎ పక్షాలను విశ్వాసంలోకి తీసుకోవాలి. రాష్ట్రాల్లో అభివృద్ధి పనులు వేగవంతం చేయాలి.. ఇరు రాష్ట్రాల సిఎంలు ఇచ్చిన వినతి పత్రాలపై సత్వర చర్యలు తీసుకోవాలి. అది రాష్ట్రాల పురోగతిలో ప్రభావం చూపగలదు. అందుకు మోడీ వేగంగా నిర్ణయాలు తీసుకోవాలి.

# సిఎంల భేటీ ప్రత్యక్షప్రసారం

**మాజీమంత్రి బొత్స డిమాండ్**

**ఘాటుగా కౌంటర్ ఇచ్చిన టిడిపి మంత్రులు**

అమరావతి,జూలై 6 : తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రులకు సమావేశానికి సంబంధించి వైసీపీ నేత, మాజీ మంత్రి బొత్స సత్యనారాయణ చేసిన ట్వీట్‌పై టీడీపీ నేతలు స్ట్రాంగ్ కౌంటర్ ఇచ్చారు. పారదర్శకత కోసం, ప్రజలకు వాస్తవాలు తెలియడానికి ముఖ్యమంత్రలు సమావేశాన్ని ప్రత్యక్ష ప్రసారం చేస్తే బాగుంటుందంటూ బొత్స ట్వీట్ చేశారు. ఈ ట్వీట్‌పై మంత్రి అచ్చెన్నాయుడు ట్విట్టర్(ఎ) వేదికగా స్ట్రాంగ్ కౌంటర్ ఇచ్చారు. భలే జోకులేస్తున్నారు బొత్స గారు..! పారదర్శకత గురించి మీరు.. జగన్ మాట్లాడితే నవ్విపోతారు.. వద్దులెండీ..? పారదర్శకతకు పాతరేసిందే మీరు.. మీ పార్టీ. ప్రెస్ మీట్లు కూడా లైవ్ కాకుండా ఎడిట్ చేసి ఇవ్వాలని ఆదేశించే నాయకత్వంలో మీరు పని చేస్తున్నారు. దయచేసి పారదర్శకత.. వాస్తవాలు వంటి పెద్ద పెద్ద పదాలు మీరు వాడొద్దు.. ప్రజలకు అన్ని విషయాలు తెలుసు..సమావేశమయ్యాక.. అన్ని తెలుస్తాయి' అని అచ్చెన్నాయుడు తెలిపారు.

మాజీ మంత్రి బొత్స సత్యనారాయణ చేసిన ట్వీట్‌పై టీడీపీ ఎమ్మెల్యే అమర్నాథ్ రెడ్డి కూడా కౌంటర్ ఇచ్చారు. పారదర్శకత కోసం, ప్రజలకు వాస్తవాలు తెలియడానికి ముఖ్యమంత్రల సమావేశాన్ని ప్రత్యక్ష ప్రసారం చేస్తే బాగుంటుందంటూ బొత్స ట్వీట్ చేశారు. దీనిపై అమర్నాథ్ స్పందిస్తూ.. 'ఆవేశపడకు బొత్సా.. అక్కడ ఉంది జగన్ కాదు, చంద్రబాబు.. మీ జగన్ రాగానే, ఏ చర్చలు లేకుండా అప్పనంగా ఏపీ భవనాలు అప్పగించింది మర్చిపోలేదు.. ఢిల్లీలో ఏపీ భవన్ ఇచ్చేస్తాని చెప్పిన మాటలు మర్చిపోలేదు' అంటూ వ్యాఖ్యలు చేశారు. బందర్ పోర్టులో వాటా ఇస్తామని చెప్పిన విషయం మర్చిపోలేదన్నారు. తాళాలు పగలగొట్టి ఏపీ ఆయుష్ భవనాన్ని స్వాధీనం చేసుకుంటే నోరు మూసుకున్న విషయం మర్చి పోలేదన్నారు. పోలవరం నీళ్ళు కేసీఆర్ తీసుకుని వెళ్తామని చెప్పిన మాట మర్చిపోలేదని ఆయన అన్నారు. పోలవరం ఎత్తు తగ్గించమని జగన్‌కు చెప్పానని కేసీఆర్ చెప్పింది మర్చిపోలేదన్నారు. కేసీఆర్ కాళ్ళ మీద విజయసాయి రెడ్డి పడిన విషయం మర్చిపోలేదని విమర్శించారు. చంద్రబాబు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రిగా ఏపీ ప్రయోజనాల కోసమే పని చేస్తారని స్పష్టం చేశారు. సీనియర్ నేతగా రెండు తెలుగు రాష్ట్రాల బాగు కోసమే పని చేస్తారన్నారు. 'మీ లాగా కేసులు కోసం, ఆస్తులు కాపాడుకోవలసిన పని ఆయనకు లేదు అంటూ అమర్నాథ్ రెడ్డి తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు.

# సిఎంల భేటీ మంచి పరిణామం

**ఎపి మంత్రి సత్యకుమార్ వెల్లడి**

విజయవాడ,,జూలై 6 : ముఖ్యమంత్రుల భేటీపై ఆరోగ్య శాఖ మంత్రి వై.సత్య కుమార్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. శనివారం మీడియాతో మాట్లాడుతూ.. తెలుగు రాష్ట్రాల సీఎంల భేటి శుభ పరిణామమని అన్నారు. విభజన చట్టంలోని అంశాలు నీటి సమస్యలపై స్నేహపూర్వకంగా చర్చలు జరగాలన్నారు. రాజకీయాలకు తావు లేకుండా సమస్యల పరిష్కారానికి సీఎంలు ముందుకు రావడం అభినందనీయ మన్నారు. రెండు ప్రాంతాల మధ్య వైశమ్యాలు పెంచుతూ కేసీఆర్ అధికారంలోకి వచ్చారని విమర్శించారు. కేసీఆర్ విద్వేషపూరితమైన వాతావరణాన్ని నెలకొల్పారని మండిపడ్డారు. ఇప్పటి వరకు రాజకీయ లబ్ది కోసం ప్రయత్నించారన్నారు. గతంలో ముఖ్యమంత్రుల సహకారం లేక కేంద్రం ఏమీ చెయ్యలేక పోయిందని తెలిపారు. చట్టప్రకారమే అన్ని పంపకాలు జరగాలన్నారు. చట్టాన్ని కాదని డిమాండ్లు పెడితే దానిపై చర్చ జరగాలన్నారు. లక్ష పదివేల కోట్ల అప్పుతో ఏపీ ఉందని.. అన్యాయం జరిగింది ఏపీకే అని చెప్పుకొచ్చారు. రాజధాని లేని రాష్ట్రం ఏపీ అని అన్నారు. డిమాండ్లు పెట్టడంలో తప్పులేదు కానీ అత్యాశపరమైన డిమండ్లు కరెక్ట్ కాదన్నారు. అన్ని సమస్యలను ఇద్దరు కలిసి పరిష్కరించుకోవాలని సూచించారు. ఇప్పటి వరకు అన్యాయం జరిగిన రాష్ట్రం ఏపీ వైపే కేంద్రం ఉందన్నారు. పోలవరం, రైల్వే జోన్‌కు కేంద్రం సహకారం ఉందని మంత్రి సత్యకుమార్ పేర్కొన్నారు.

# విశాఖ ఉక్కుపై స్థానిక బిజెపి పోరాడాలి

**కేంద్ర నిర్ణయం అమలు కాకుండా చూడాలి**

**కార్మిక సంఘాలు, నేతల డిమాండ్**

విశాఖపట్టణం,జూలై 6 : విశాఖ స్టీల్‌ప్లాంట్ ప్రైవేటీకరణకు కేంద్ర ప్రభుత్వం దూకుడుగా వెళ్తుండగా, అదే స్థాయిలో కార్మికవర్గం ప్రతిఘటన ఉద్యమాన్ని తీవ్రతరం చేసింది. గత ఐదేళ్లుగ ఆప ఓరాటాలు చేశారు. దీనిని అడ్డుకునేందుకు అన్ని పార్టీలు పోరాటం చేస్తున్నాయి. కార్మిక సంఘాలు ఈ విషయంలో ముందున్నాయి. కేంద్రం కార్యరంగంలోకి దిగకుండా సమిష్టిగా పోరాడాయి. ఇప్పుడు ఎపిలో తెలుగుదేశం అధికారంలోకి రావడంతో పాటు, బిజెపి కూడా భాగస్వామి కావడంతో ఇక బిజెపిపై పెద్ద బాధ్యత ఉంది. ప్రైవేటీకరణ పక్రియ సాఫీగా సాగేందుకు కేంద్ర ప్రభుత్వం నిర్ణయించిన వేళ బిజెపి నేతలు దీనిని అడ్డుకోవాలి. ప్రజల ఆందోళనలు పట్టించుకోకుండా ముందుకే వెళ్లాలన్న పట్టుదలతో వెలితే ఎదురుదాడి తప్పక పోవచ్చు. ఈ నేపథ్యంలో విశాఖ ఉక్కు పరిరక్షణ పోరాట కమిటీ ఆధ్వర్యాన స్టీల్‌ప్లాంట్ కార్మికులు పెద్ద ఎత్తున ఆందోళనలను కొనసాగిస్తూనే ఉన్నారు. కేంద్రానికి వ్యతిరేకంగా పెద్ద పెట్టున నిరసనలు తెలుపుతున్నారు. మరోవైపు కార్మికుల నిరాహారదీక్షలు సాగుతున్నాయి. స్టీల్‌ప్లాంట్ ప్రైవేటీ కరణకు వ్యతిరేకంగా చేపట్టిన ఉద్యమం వేడెక్కుతోంది. స్టీల్‌ప్లాంట్ పరిరక్షణ ఉద్యమంలో భాగంగా పోరాట కమిటీ సమాయత్తమవుతోంది. వేలాది మంది ఉద్యోగులు, కార్మికులతో ర్యాలీ నిర్వహించి తమ నిరసనలు తెలియచేస్తూనే ఉంది. ఉక్కు పరిరక్షణ పోరాట కమిటీ చేస్తున్న పోరాటాలకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యక్షంగా సహకరించాలని కార్మికవర్గం కోరుతోంది. ఎంపీలు, ఎమ్మెల్యేలు, ప్రజా ప్రతినిధులు ఉద్యమం లో పాల్గొనాలని, రాష్ట్రానికి చెందిన ఎంపీలంతా పార్లమెంట్‌లో ఉక్కు ప్రైవేటీకరణ అంశం లెవనెత్తి, ఈ నిర్ణయాన్ని ఉపసంహరించుకునే విధంగా ఒత్తిడి తేవాలని పోరాట కమిటీ విజ్ఞప్తి చేసింది. ఉక్కు మంత్రిత్వ శాఖ నిర్ణయాలతో ఉద్యోగులు, కార్మికుల్లో ఆగ్రహం కట్టలు తెంచుకుంది. ఎట్టి పరిస్థితు ల్లోనూ ప్రైవేటీకరణ ను అంగీకరించబోమని నినదించాయి. స్టీల్‌ప్లాంట్ ప్రైవేటీకరణ ప్రకటన వెలువడిన మరుక్షణం నుంచే ఇక్కడ ఉద్యమం ప్రారంభమయింది. ఉక్కు కార్మిక సంఘాలు, వివిధ అసోసియేషన్లు, అధికారుల సంఘాలు కలసి ఉక్కు పరిరక్షణ పోరాట కమిటీగా ఏర్పడ్డారు. రిలే నిరాహార దీక్షలు కొనసాగుతున్నాయి. ప్లాంట్ ప్రైవేటీకరణపై పార్లమెంట్‌లో ఆర్థిక మంత్రి చేసిన ప్రకటనతో జాతీయ రహదారి దిగ్బంధం లాంటి కార్యక్రమాలు నిర్వహించిన తమ నిరసన తెలిపారు. ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా ఆందోళనలు కొనసాగు తున్నా కేంద్రం పట్టించుకోకుండా సలహాదారుల ప్రకటన చేయడంతో పోరాట కమిటీ భవిష్యత్తు ఉద్యమ కార్యాచరణను రూపొందిస్తోంది. స్టీల్‌ప్లాంట్ ప్రైవేటీకరణ నిర్ణయం వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేస్తూ ఢిల్లీలోను ఆందోళనలు చేశారు. పోరాట కమిటీ నాయకులు మాట్లాడుతూ పోరాటాన్ని మరింత ఉధృతం చేయడానికి రాజకీయ ప్రముఖులను కలిసి మద్దతు కూడగడతామని తెలిపారు. ఎంతో ప్రతిష్టాత్మకమైన, ప్రాణత్యాగాలతో ఏర్పడిన విశాఖ స్టీల్‌ను కేంద్రం తెగనమ్ముతంటేఎలా చూస్తూ ఊరుకుంటారని

మండిపడ్డారు. విశాఖ కోసం అవసరమైతే బిజెపి నేతలు పదవులు వదలుకోవాలని సిపిఐ నేత రామకృష్ణ అన్నారు. అప్పుడే విశాఖ ఉక్కును కాపాడుకోగలమని అన్నారు. విశాఖ ఉక్కును ప్రయ-ఎవేటీకరణ కాకుండా అడ్డుకునే శక్తి వారికే ఉందని చొరవ తీసుకోవాలని, లేకపోతే పశ్చాత్తాపపడాల్సి వస్తుందని చెప్పారు. స్టీల్‌ప్లాంట్ ప్రయివేటీకరణ నోటిఫికేషన్‌ను వెనక్కు తీసుకునేంతవరకు కార్యాచరణ ఉండాల్సిందేనని ఉద్ఘాటించారు. స్టీల్‌ప్లాంట్ పరిరక్షణకు ప్రభుత్వం ప్రత్యక్ష పోరాటం చేయాలన్నారు.

# దాడులతో హింసాకాండకు దిగడం దారుణం

**రేపు మీకు కూడా ఇదే గతి పడుతుంది జాగ్రత్త**

**కడప రిమ్స్‌లో వైసిపి కార్యకర్తకు జగన్ పరామర్శ**

**టిడిపి కక్షపూరిత దాడులకు పురిగొల్పుతోందని విమర్శలు**

పులివెందుల,జూలై 6 : దాడుల సంప్రదాయాన్ని ఆపాలని, లేకపోతే రేపు మీకు ఇలాంటే గతి పడుతుందని వైఎస్సార్ సీపీ అధినేత, ఏపీ మాజీ సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఘాటు వ్యాఖ్యలు చేశారు. వైఎస్ జగన్ శనివారం కడప జిల్లా పర్యటనకు వెళ్లారు. ఈ క్రమంలో కడప రిమ్స్‌కు వెళ్లి వెంపల్లిలో ప్రత్యర్థుల దాడిలో గాయపడిన వైసీపీ కార్యకర్త అజయ్‌కుమార్ రెడ్డిని వైఎస్ జగన్ పరామర్శించారు. బాధితుడికి తాము అండగా ఉంటామని, ఎవరికి భయపడాల్సిన అవసరం లేదని ధైర్యం చెప్పారు. బాధితుడి గాయాలు, మెడికల్ కండీషన్ పై వైద్యులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం వైఎస్ జగన్ మీడియాతో మాట్లాడుతూ.. '25 ఏళ్ల యువకుడు అజయ్ కుమార్ రెడ్డిని టీడీపీ శ్రేణులు దారుణంగా కొట్టాయి. ఎందుకంటే తను వైఎస్సార్ సీపీ పార్టీకి ఓటు వేశాడని, అదే పనిగా కావాలని వాహనాల్లో వెంప్లలెకు వచ్చి అతడి బైక్ అడ్డుకుని దాడికి పాల్పడ్డారని వైఎస్ జగన్ ఆరోపించారు. పాతికేళ్ల యువకుడిపై ఎందుకంత కోపం, వైసీపీకి సంబంధించిన వ్యక్తులు కనిపిస్తే ఇలాగే దాడులు చేస్తారా అని మాజీ సీఎం వైఎస్ జగన్ ప్రశ్నించారు. ఇలా దాడులు చేసి అమాయకులపై నిర్దాక్షిణ్యంగా దాడులు చేసి ఆసుపత్రి పాలు చేస్తే మీకు కలిగే ప్రయోజనం ఏముంది, ఏం సాధిస్తున్నారో అర్థం కావడం లేదన్నారు.

ఎన్నో ఎన్నికలు జరిగాయి, కానీ పులివెందులలో తొలిసారి తమకు ఓటు వేయని వారిపై ఇలాంటి దాడులు చేయడం కరెక్ట్ కాదు. రాష్ట్ర వ్యాప్తంగా ఇలాంటి భయాందోళన కలిగించే చర్యలకు దిగుతున్నారు. ఇప్పుడు మీరు వేస్తున్న బీజం, చేసే పనులు రేపు పొద్దున టీడీపీ కార్యకర్తలకు చుట్టుకుంటుంది. ఇలా భయందోళన కల్పిస్తే తనకు ప్రయోజనం ఉందని భావిస్తున్నారు. కానీ చంద్రబాబు దయచేసి ఈ చెడు సంప్రదాయాన్ని తప్పకుండా ఆపేయండి. ఎప్పటికీ మీరే అధికారంలో ఉండరు. శిశుపాలుడి పాపాల్లా పెరిగిపోతున్నాయి. వీటిని గమనిస్తున్న ప్రజలు, ఇప్పుడు దెబ్బతిన్న వారు రేపు అటువైపు ఇలాంటి దాడులు చేయడానికి చంద్రబాబు బీజం వేస్తున్నారు. నాయకులుగా మేం ఇలాంటి చర్యలకు దిగకూడదు. దయచేసి వీటిని ఇక్కడితో ఆపేయాలి. లేకపోతే భవిష్యత్తులో టీడీపీ శ్రేణులపై దాడులకు ఇవి ప్రేరేపిస్తున్నాయని' వైఎస్ జగన్ సంచలన వ్యాఖ్యలు చేశారు. ధ్యాహ్న భోజన పథకం సరిగ్గా అమలు కావడం లేదని వైఎస్ జగన్ ఆరోపించారు. 90 మంది చిన్నారులు ఆసుపత్రుల్లో చేరుతున్నారు. వారికి బ్యాగులు, కిట్లు సైతం సరిగ్గా పంపిణీ చేయడం లేదని విమర్శించారు. మాకు రావాల్సిన 10 శాతం ఓట్లు మీకు ఎందుకు పడ్డాయంటే, చంద్రబాబు ఇచ్చిన మోసపూరిత హామీలే కారణం. స్కూళ్లు ప్రారంభమయ్యాయి. కానీ అమ్మ ఒడి డబ్బులు ఇంకా అకౌంట్లో వేయడం లేదన్నారు. ప్రతి ఇంటికి రూ.3 వేల నిరుద్యోగ భృతి కోసం జాబ్స్ లేని యువత ఆశగా ఎదురుచూస్తోంది. కావాలంటే ఇలాంటి హామీలు నెరవేర్చాలి కానీ తమకు ఓటు వేయలేదనన కక్షతో దాడులు చేయడం సరికాదని వైఎస్ జగన్ హితవు పలికారు.

# రసాభాసగా గ్రేటర్ కార్పోరేషన్ సమావేశం

**బిజెపి, బిఆర్‌ఎస్ కార్పోరేటర్ల ఆందోళన**

**మేయర్ పోడియం చుట్టుముట్టి రాజీనామాకు డిమాండ్**

**ప్లకార్డులు ప్రదర్శించిన బిఆర్‌ఎస్ కార్పోరేటర్లు**

హైదరాబాద్,జూలై 6 : గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ తొమ్మిదో కౌన్సిల్ సమావేశం రసాభాసగా మారింది. బీఆర్ఎస్ ,బీజేపీ కార్పొరేటర్లు సమావేశం ప్రారంభానికి ముందే ప్రధాన కార్యాలయం ఆవరణలో ఆందోళనకు దిగారు. అనంతరం శనివారం ఉదయం 10 గంటలకు సమావేశం ప్రారంభం కాగా.. నిరసనలతో కొద్ది నిమిషాల్లోనే మీటింగ్ గందరగోళంగా మారింది. బీఆర్ఎస్ కార్పొరేటర్లు మేయర్ పోడియాన్ని చుట్టుముట్టారు. ఆమె పార్టీ ఫిరాయింపులను ప్రోత్సహిస్తున్నారని.. మేయర్ రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. బీఆర్ఎస్ సభ్యుల తీరుపై మేయర్ విజయలక్ష్మి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఫిరాయింపులను ప్రోత్సహించిందే బీఆర్ఎస్ పార్టీ అని మేయర్ అన్నారు. పరిస్థితి అదుపులోకి రాకపోవడంతో సమావేశం నుంచి వెళ్లిపోయారు. మీటింగ్ 15 నిమిషాలు వాయిదా వేశారు. ఈ క్రమంలో బీఆర్ఎస్ కార్పొరేటర్లు మేయర్‌కు వ్యతిరేకంగా ప్లకార్డులు ప్రదర్శించి నిరసన తెలిపారు. వాయిదా అనంతరం సమావేశాలు తిరిగి ప్రారంభం కాగా.. నేతలు తమ పరిధిలోని సమస్యలను ఏకరవు పెట్టారు. బల్దియా కౌన్సిల్ సమావేశానికి కాంగ్రెస్ ,బీఆర్ఎస్, ఎంఐఎం, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఎక్స్ అఫీషియో సభ్యులు, బీజేపీ నేతలు హాజరయ్యారు. కాగా, మేయర్, డిప్యూటీ మేయర్లపై అవిశ్వాస తీర్మానం పెట్టేందుకు బీఆర్ఎస్ నేతలు సిద్ధమయ్యారు. మేయర్ గద్వాల విజయలక్ష్మితో పాటు డిప్యూటీ మేయర్ శ్రీలత, మరికొంత మంది కార్పొరేటర్లు బీఆర్ఎస్‌ను వీడి కాంగ్రెస్‌లో చేరడంతో వీరి రాజీనామాకు పట్టుబట్టాలని బీఆర్ఎస్ నిర్ణయించింది. ఈ క్రమంలో బీఆర్ఎస్‌కు చెందిన గ్రేటర్ ప్రజా ప్రతినిధులు ఈ సమావేశానికి హాజరు కావాలని నిర్దేశిరచింది. పార్టీ మారిన మేయర్ రాజీనామా డిమాండ్, ఇతర సమస్యలపై బహిరంగంగా ప్రశ్నించేందుకు బీఆర్ఎస్ నేతలు సిద్ధమయ్యారు.150 మంది కార్పొరేటర్లలో ఇద్దరు ఎంఐఎం కార్పొరేటర్లు ఎమ్మెల్యేలు. మరో ఇద్దరు ఎర్రగడ్డ, గుడిమల్కాపూర్ కార్పొరేటర్లు చనిపోయారు. ప్రస్తుతం 47 మంది బీఆర్ఎస్ కార్పొరేటర్లతో పాటు ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఎక్స్ అఫీషియో సభ్యులు ఉన్నారు. ఎంఐఎంకు 41 మంది, బీజేపీకి 39, కాంగ్రెస్‌కు 19 మంది సభ్యులున్నారు. దాదాపు నాలుగున్నర నెలల తర్వాత జరుగుతున్న కౌన్సిల్ సమావేశంలో ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా అన్ని పార్టీలకు సంబంధించి 23 ప్రశ్నలతో సుదీర్ఘంగా చర్చ సాగేలా సభ సిద్ధమైంది. ఈ క్రమంలో సమావేశం ప్రారంభం కాగానే.. బీఆర్ఎస్ కార్పొరేటర్ల నిరసనతో సభ రసాభాసగా మారింది. అనంతరం నగరంలో పారిశుద్ధ్యం సరిగ్గా లేదని.. మేయర్ సహా అధికారులు చోద్యం చూస్తున్నారని బీజేపీ నేతలు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇతర నేతలు సైతం జీహెచ్ఎంసీ పరిధిలోని సమస్యలు ఏకరవు పెట్టారు. వానా కాలం సమీపించినా నాలాల్లో పూడిక తీత పనులు జరగట్లేదని ఆందోళనకు దిగారు. చెరువులు కబ్జాకు గురవుతున్నాయని.. ఖాళీ పైపులు, గుర్రపు డెక్కలతో కొందరు కార్పొరేటర్లు నిరసన తెలిపారు. ప్రజలు అనారోగ్యాల బారిన పడుతున్నా.. అధికారులు పట్టించుకోవడం లేదని మండిపడ్డారు. సమస్యల పరిష్కారానికి డిమాండ్ చేశారు.

# భద్రాద్రి అభివృద్ధిపై పడని అడుగులు

**మాస్టర్‌ప్లాన్ వెనక్కి పోయినట్లేనా?.. పట్టింపు లేని నేతలు**

భద్రాద్రికొత్తగూడెం,జూలై 6 : యాదాద్రి తరహాలోనే భద్రాద్రిని కూడా అద్భుత పుణ్యక్షేత్రంగా తీర్చిదిద్దే సంకల్పానికి ముహూర్తం కుదరడం లేదు. మరోవైపు పోలవరంతో భద్రాద్రికి ముప్పు అన్న ఆందోళన వస్తోంది. ఈ రెడు విషయాలపై ఎలాంటి స్పందనా కానరావడం లేదు. మరోవైపు భద్రాద్రి రక్షణకు చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు. భద్రాచలం ఆలయ అభివృద్ధికి సంబంధించిన మాస్టర్‌ప్లాన్ రూపకల్పన పై గతంలో భద్రాచలానికి వచ్చి అధికారులు,నాటి మంత్రి తుమ్మల తదితరులతో చర్చించి, పలుసూచనలు చేశారు. ఆలయ అధికారులు, దేవస్థానం పండితులు, స్తపతులతో కలిసి భద్రాద్రి అభివృద్ధి మాస్టర్ ప్లాన్ గురించి చర్చించారు. కానీ అవన్నీ పక్కకుపోయాయి. తుమ్మల రాజకీయంగా ఇప్పుడు మళ్లీ బలంగా ఉన్నందున ఆయన దీనిని ముందుకు తీసుకుని వెళ్లాలని అన్నారు. గతంలో ప్రకటించిన వంద కోట్ల అభివృద్ధి నిధులతో చేపట్టబోయే పనుల కోసం ప్రస్తుతం మాస్టర్‌ప్లాన్ రూపొందించాలని స్థానికులు కోరుతున్నారు. యాదాద్రి లాగా భద్రాద్రిని పునర్నించాలని కోరుతున్నారు. భద్రాద్రి ఆలయాన్ని జాతీయస్థాయిలో ప్రముఖ పుణ్యక్షేత్రంగా తీర్చిదిద్దాలన్నదే తెలంగాణ ప్రభుత్వ సంకల్పంగా ఉందని నాటి మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ప్రకటించారు. ఇప్పుడు ఆయన కూడా మంత్రిగా ఉన్నందున చొరవ తీసుకోవాలని అన్నారు. ఏళ్లు దాటినా కార్యాచరణ గడపదాటలేదు. ఇక్కడ ఏటా శ్రీరామ నవమి, సీతారామ చంద్రస్వామి కల్యాణ వేడుకలు అంగరంగ వైభవంగా జరుగుతాయి. అయినా ఆలయ అభివృద్ధి ప్రణాళిక మాత్రం ముందుకు సాగడం లేదు. ఆలయ అభివృద్ధిని చేపట్టి భద్రాద్రిని పర్యాటక కేంద్రంగా తీర్చి దిద్దాలని స్థానికులుకోరుతున్నారు.

# మందకొడిగా పన్ను వసూళ్లు

**బకాయిలు రాబట్టడంలో నిర్లక్ష్యం**

హైదరాబాద్,జూలై 6 : జంటనగరాల్లో ఇంటిపన్నుల వసూళ్లు మందగించాయి. గ్రామాలు, పట్టణాల్లో ఇంటిపన్ను వసూళ్లు మందకొడిగా సాగుతున్నాయి. పట్టణాలు విస్తరించడం,కొత్తగా మున్సిపాలిటీలు ఏర్పడ్డా ప్రజల ఆదాయవనరులు పెరగడం లేదు. దీంతో పట్టణాల్లో వ్యాపారాలు చితికి పోతున్నాయి. పురపాలికలు రోజురోజుకు విస్తరిస్తుండగా, ఆ మేరకు ఆదాయం రావడం లేదు. పట్టణం అభివృద్ధి చెందడంతో పాటు ఓవైపు మాల్స్, వ్యాపార సముదాయాలు, మరోవైపు ఇళ్ల నిర్మాణాలు పెరుగుతున్నాయి. కానీ ఆ స్థాయిలో ఆదాయం మాత్రం పెరగడం లేదు. మున్సిపాలిటీల పరిధిలోని దుకాణాల విషయంలో కొందరు అద్దె చెల్లిస్తుండగా, మరికొందరు పెండింగ్‌లో పెట్టడంతో మునిసిపల్ ఆదాయం దెబ్బతింటోంది.లీజుకు తీసుకున్న వారు పెద్ద మొత్తంలో సబ్ లీజుకు దుకాణాలను ఇచ్చుకుంటున్నారు. దీనివల్ల కూడా రావలసిన ఆదాయం రాకుండా పోతోంది. మునిసిపాలిటీకి పన్నుల వసూలు కూడా అంతంత మాత్రంగానే ఉంది. ఈ ఏడాది ఆస్తి పన్ను, దుకాణాల అద్దె, కొళాయిల పన్ను కలుపుకుని 50 శాతానికి మించి వసూలు కాలేదని సమాచారం. పన్ను వసూళ్ళలో నిర్లక్ష్యం వహించడం వంటి కారణాల వల్ల మునిసిపాలిటీకి రావాల్సిన మేర ఆదాయం రావడం లేదని తెలుస్తోంది. మాల్స్, వ్యాపార సముదాయాలు, ఇళ్ల నిర్మాణాలు విస్తరిస్తుండటంతో పట్టణం రోజురోజుకు పెరుగుతోంది. అయితే ఆ స్థాయిలో ఆదాయం మాత్రం రావడం లేదు. ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు సమకూర్చా లంటే పన్నుల రూపంలో ప్రజలు ఆదాయం చెల్లించాల్సి ఉంది. అధికార యంత్రాంగం నిర్లిప్తత, కింది స్థాయి ఉద్యోగుల ఉదాసీనత కారణంగా సరైన అస్సెస్‌మెంట్ చేయకపోవడం వల్లే పట్టణం పరిగినంత వేగంగా ఆదాయం పెరగడం లేదని తెలుస్తోంది.మునిసిపాలిటీకి ఆదాయం ఆస్తి పన్ను, మునిసిపల్ దుకాణాల అద్దదె రూపంలో వస్తుంది. వ్యాపార, వాణిజ్య సముదాయాలు, మాల్స్, ఆస్పత్రులు, అపార్ట్‌మెంట్‌లు, సినిమా థియేటర్లు, విద్యాసంస్థలు, షోరూంల నుంచి ఆదాయం ఎంతో రావాలి.

# పౌరసరఫరాల అక్రమాలపై నజర్

**పక్కదారి పడుతున్న బియ్యంపై ఆరా**

హైదరాబాద్,జూలై 6 : ప్రజాపంపిణీ వ్యవస్థ ద్వారా పేదలకు సరఫరా చేస్తున్న నిత్యావసర సరకుల అక్రమ రవాణాకు అడుకట్ట వేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం దృష్టి సారించింది. వివిధ స్థాయిల్లో కొనసాగుతున్న అక్రమ దందాకు చెక్‌పెట్టేందుకు రాష్ట్రవ్యాప్తంగా ఎన్‌ఫోర్స్‌మెంట్ విభాగాన్ని పటిష్టం చేసే పనిలో ఉన్నట్లు సమాచారం. ప్రభుత్వ, ప్రైవేట్ గోదాంలను నిరంతరం పరిశీలించి బియ్యం పక్కదారి పట్టకుండా చర్యలకు ఉపక్రమించారు. ఆక్రమణదారులపై చర్యలు తీసుకున్నా మార్పు రాకుండా అలాగే రవాణా చేస్తే పీడీ యాక్టు కింద కఠిన చర్యలు చేపడతారు. అవసరమైతే రైసుమిల్లర్స్, రవాణా గుత్తే దారులపై చర్యలు తీసుకుంటారు. ప్రస్తుతం పౌరసరఫరాల శాఖకు సంబంధించిన అధికారులు అక్కడక్కడ దాడులు నిర్వహించినప్పటికి పూర్తిస్థాయిలో అక్రమ రవాణా అరికట్టలేక పోతున్నారు. దీంతో అన్ని జిల్లాలకు పౌరసరఫరాల శాఖ కమిషనర్ ఉత్తర్వులు జారీ చేశారు. పలు అవినీతి అరోపణలను ఎదుర్కొంటున్న పౌరసరఫరాల శాఖ పనితీరును మెరుగుపరచడంతో పాటు ఆ వ్యవస్థను పటిష్టం చేసేందుకు కఠిన చర్యలు తీఉకుంటున్నారు. ధాన్యం సేకరణలో రైతుకు కనీస మద్దతు ధర, సీఎంఆర్ పథకం కింద బియ్యానికి మెరుగుపెట్టడం, ప్రభుత్వ పాఠశాలలు, సంక్షేమ వసతిగృహాలు, ఇతర పథకాలకు పౌరసరఫరాల సంస్థ రైసుమిల్లర్ల నుంచి సన్నబియ్యం కొనుగోలు చేస్తోంది. ఏటా సుమారు రూ. 10 వేల కోట్లకు పైగా వ్యాపార కార్యకలాపాలు కొనసాగిస్తున్న శాఖలో అధికారులు, సిబ్బంది కొరతతో పాటు నిర్లక్ష్యంతో వందల కోట్ల రూపాయల సరకులు పక్కదారి పడుతున్నాయి. సరకులను పక్కదారి పట్టిస్తున్న అక్రమదారులను గుర్తించినా స్థానిక అధికారులు వారిపై చర్యలు తీసుకోకుండా ఉదాసీనంగా వ్యవహరిస్తున్నారు. దీంతో యథేచ్ఛగా జరుగుతున్న అక్రమ రవాణాను అరికట్టేందుకు ప్రత్యేక నిఘా బృందాన్ని ఏర్పాటు చేసింది. రాష్ట్రంలో ఐదు బృందాలతో ఎన్‌ఫోర్స్‌మెంట్ విభాగం ఏర్పాటు చేస్తూ పౌరసరఫరాల శాఖ నుంచి ఉత్తర్వులు వెలువడ్డాయి. రైసుమిల్లుల యాజమానులు, బియ్యం రవాణా గుత్తేదార్లు, చౌక ధరల దుకాణ డీలర్ల అక్రమాలను అరికట్టడమేగాక నాణ్యమైన సరకులను సరఫరా చేయడం కోసం ఎన్‌ఫోర్స్‌మెంట్ విభాగం గట్టిగా పనిచేస్తోంది. పౌర సరఫరాల విభాగంలో వివిధ స్థాయిలో వాటి పనితీరుపై తనిఖీలు నిర్వహిస్తారు.

ప్రతి అక్షరం - ప్రజల కోసం
రోమింగ్ న్యూస్
తెలుగు దినపత్రిక
ఆదివారం 7
జూలై 2024



# వరుస విజయాలకు బ్రేక్

## జింబాబ్వే చేతిలో అనూహ్య ఓటమి.. విఫలమైన టీమ్ఇండియా బ్యాటర్లు

**వెస్టిండీస్ గడ్డపై టీ20 ప్రపంచకప్ విజేతగా నిలిచిన వారం రోజుల వ్యవధిలోనే భారత్‌కు భంగపాటు ఎదురైంది. పొట్టి ఫార్మాట్ చాంపియన్‌గా బరిలోకి దిగిన భారత్..జింబాబ్వే చేతిలో అనూహ్య ఓటమి చవిచూసింది. సీనియర్ల గైర్హాజరీలో యువ క్రికెటర్లు విఫలమైన వేళ టీమ్ఇండియా తొలి టీ20లో 102 పరుగులకే కుప్పకూలింది.భారత్ వరుస విజయాల ప్రస్థానానికి చెక్ పెట్టిన జింబాబ్వే సిరీస్‌లో అదిరిపోయే బోణీ కొట్టింది. ఐపీఎల్‌లో మెరుపులు మెరిపించిన అరంగేట్రం హీరోలు అభిషేక్‌శర్మ, రియాన్ పరాగ్, ధృవ్ జురెల్ అంతర్జాతీయ మ్యాచ్‌లో ఆకట్టుకోలేకపోయారు. బిష్ణోయ్ స్పిన్ ధాటికి స్వల్ప స్కోరుకే పరిమితమైన జింబాబ్వే..సమిష్టి ప్రదర్శన కనబరుస్తూ భారత్‌పై చిరస్మరణీయ విజయం సాధించింది.**




హరారే: జింబాబ్వేతో ఐదు మ్యాచ్‌ల టీ20 సిరీస్‌లో యువ భారత్‌కు ఆదిలోనే దిమ్మతిరిగే షాక్ తగిలింది. ఐపీఎల్‌లో పరుగుల వరద పారించిన యువ క్రికెటర్లు..అంతగా అనుభవం లేని జింబాబ్వేపై పూర్తిగా తేలిపోయారు. శనివారం జరిగిన లోస్కోరింగ్ తొలి టీ20 మ్యాచ్‌లో భారత్ 13 పరుగుల తేడాతో జింబాబ్వే చేతిలో అనూహ్యంగా ఓటమిపాలైంది. తొలుత రవి బిష్ణోయ్(4/13), సుందర్(2/11) ధాటికి నిర్ణీత 20 ఓవర్లలో జింబాబ్వే 115/9 స్కోరు చేసింది. ట్కక్లైవ్ (29 నాటౌట్), డియాన్ మేయర్(23) రాణించారు.

ఆ తర్వాత లక్ష్యఛేదనకు దిగిన టీమ్ఇండియా 19.5 ఓవర్లలో 102 పరుగులకు కుప్పకూలింది. కెప్టెన్ శుభ్‌మన్ గిల్(31), సుందర్(27) మినహా అందరూ ఘోరంగా విఫలమయ్యారు. ఈ మ్యాచ్ ద్వారా అంతర్జాతీయ టీ20ల్లో అరంగేట్రం చేసిన అభిషేక్(0), పరాగ్(2), జురెల్(6) స్వల్ప స్కోర్లకే వెనుదిరిగారు. కెప్టెన్ సికిందర్ రజా(3/25), చతార(3/16) టీమ్ఇండియా బ్యాటింగ్‌ను దెబ్బతీశారు. ఆల్‌రౌండ్ ప్రదర్శనతో ఆకట్టుకున్న రజాకు 'మ్యాన్ ఆఫ్ ద మ్యాచ్' దక్కింది.

**బిష్ణోయ్ ధమాకా:**

టాస్ గెలిచిన గిల్..జింబాబ్వేను బ్యాటింగ్‌కు ఆహ్వానించాడు. ముకేశ్ వేసిన ఇన్నింగ్స్ రెండో ఓవర్‌లో ఓపెనర్ ఇన్నోసెంట్ కయా(0) క్లీన్‌బౌల్డ్‌గా వెనుదిరిగాడు. ఆ తర్వాత క్రీజులోకొచ్చిన బెన్నెట్(22)దూకుడు ప్రదర్శించాడు. మరో ఎండ్‌లో ఉన్న వెస్లీ మెద్వెరె..ఖలీల్ ఐదో ఓవర్లో నాలుగు ఫోర్లతో 17 పరగులు పిండుకున్నాడు. జోరుమీదున్న జింబాబ్వే ఇన్నింగ్స్‌ను బిష్ణోయ్ వచ్చిరాగానే బెన్నెట్‌ను ఔట్ చేసి దెబ్బతీశాడు. దీంతో పవర్‌ప్లే ముగిసే సరికి జింబాబ్వే 40/2 స్కోరు చేసింది. ఈ క్రమంలోనే రజా(17), క్యాంప్‌బెల్(0) వెంటవెంటనే ఔటయ్యారు. మరో ఎండ్‌లో బౌలింగ్‌కు వచ్చిన సుందర్..వరుస బంతుల్లో మయేర్స్(23), మసకద్జ(0)ను ఔట్ చేయగా, బిష్ణోయ్..జాంగ్వె(1), ముజర్‌బనీ(0)పెవిలియన్ పంపి మరింత కష్టాల్లోకి నెట్టాడు. ఇక జింబాబ్వే పని అయిపోయిందనుకున్న తరుణంలో ట్కక్లైవ్ బ్యాటు ఝులిపించడంతో మెరుగైన స్కోరు అందుకుంది.

**భారత్ తడబాటు:**

స్వల్ప లక్ష్యఛేదనకు దిగిన భారత్‌కు ఆదిలోనే కోలుకోలేని దెబ్బలు తగిలాయి. యువ ఓపెనర్ అభిషేక్ కనీసం పరుగుల ఖాతా తెరువకుండానే డకౌట్ అయ్యాడు. ఫస్ట్‌డౌన్‌లో వచ్చిన రుతురాజ్ గైక్వాడ్ కూడా నిరాశపర్చాడు. రియాన్ పరాగ్, రింకూసింగ్(0) ఇలా వచ్చి అలా వెళ్లారు. దీంతో పవర్‌ప్లేలో టీమ్ఇండియా 22 పరుగులకే 4 నాలుగు కీలక వికెట్లు కోల్పోయింది. ఒక ఎండ్‌లో సహచరులు ఔట్ అవుతున్నా..గిల్ సంయమనం పాటించాడు. జురెల్‌తో కలిసి ఇన్నింగ్స్ నిర్మించేందుకు ప్రయత్నించాడు. కానీ చతార, రజా వరుస వికెట్లు తీసి టీమ్ఇండియా బ్యాటింగ్‌ను కకావికలు చేశారు. నాలుగు పరుగుల తేడాతో జురెల్, గిల్ ఔట్ కావడంతో భారత్ పరాజయం ఖరారైంది. ఆఖర్లో సుందర్, అవేశ్‌ఖాన్(16) పోరాడినా లాభం లేకపోయింది.

సంక్షిప్త స్కోర్లు

జింబాబ్వే: 20 ఓవర్లలో 115/9(ట్కక్లైవ్ 29 నాటౌట్, మయేర్స్ 23, బిష్ణోయ్ 4/13, సుందర్ 2/11),


భారత్: 19.5 ఓవర్లలో 102 ఆలౌట్(గిల్ 31

# కేకేఆర్‌కు గుడ్‌బై చెప్పనున్న గౌతమ్ గంభీర్..!

టీమిండియా తదుపరి హెడ్ కోచ్‌గా బాధ్యతలు చేపట్టేందుకు మాజీ ఓపెనర్, కోల్‌కతా నైట్‌రైడర్స్(కేకేఆర్) మెంటార్ గౌతమ్ గంభీర్ సిద్దమయ్యాడు. ఇప్పటికే గంభీర్ నియామకం పూర్తవ్వగా.. భారత క్రికెట్ నియంత్రణ మండలి(బీసీసీఐ) అధికారికంగా ప్రకటించాల్సి ఉంది. ఈ నెల చివర్లో టీమిండియా మూడేసి వన్డేలు, టీ20ల కోసం శ్రీలంక పర్యటనకు వెళ్లనుంది. ఆ సమయంలోనే కొత్త కోచ్ పేరును ప్రకటిస్తామని బీసీసీఐ సెక్రటరీ జైషా తెలిపిన విషయం తెలిసిందే. రాహుల్ ద్రవిడ్ వారసుడిగా టీమిండియా హెడ్ కోచ్ బాధ్యతలను గౌతమ్ గంభీర్ శ్రీలంక పర్యటనతో స్వీకరించనున్నాడు. ఈ క్రమంలోనే కోల్‌కతా నైట్‌రైడర్స్(కేకేఆర్) మెంటార్ బాధ్యతలకు గంభీర్ గుడ్‌బై చెప్పనున్నాడు. ఈ నేపథ్యంలోనే తమకు టైటిల్ అందించిన గంభీర్‌కు ఘనంగా వీడ్కోలు పలికేందుకు కేకేఆర్ మేనేజ్‌మెంట్ ఏర్పాట్లు చేసింది. ఐకానిక్ ఈడెన్ గార్డెన్స్ వేదికగా కేకేఆర్ ఫ్రాంచైజీ.. గంభీర్ వీడ్కోలుకు సంబంధించి భారీ ఏర్పాట్లు చేసింది. ప్రత్యేక వీడియో షూట్‌ను కూడా ప్లాన్ చేసింది. ఈ వీడ్కోలు వీడియో షూట్‌లో పాల్గొనేందుకు గౌతమ్ గంభీర్ శుక్రవారం కోల్‌కతాకు వచ్చినట్లు తెలుస్తోంది. ఐపీఎల్‌లో సుదీర్ఘ కాలం కేకేఆర్‌కు ఆడిన గంభీర్ కెప్టెన్‌గా 2012, 2014 సీజన్ల టైటిళ్లను అందించాడు. సుదీర్ఘ విరామం తర్వాత టీమ్ మెంటార్‌గా మళ్లీ కేకేఆర్ జట్టులోకి వచ్చిన గంభీర్..ఇటీవల ముగిసిన సీజన్‌లో జట్టును ఛాంపియన్‌గా నిలబెట్టాడు. 10 ఏళ్ల టైటిల్ నిరీక్షణకు తెరదించాడు. టీమిండియా హెడ్ కోచ్‌గా బాధ్యతలు చేపట్టే అవకాశం రావడంతో గంభీర్.. తప్పని పరిస్థితుల్లో కేకేఆర్‌కు వీడ్కోలు పలుకుతున్నాడు. ఐపీఎల్ నిబంధనల ప్రకారం ఏక కాలంలో రెండు జట్లకు కోచ్‌గా వ్యవహరించే అవకాశం లేదు. దాంతోనే కేకేఆర్‌ను వీడాల్సిన పరిస్థితి గంభీర్‌కు వచ్చింది. గంభీర్ ఫేర్‌వెల్ వీడియో షూట్‌కు సంబంధించిన వివరాలను బెంగాల్ క్రికెట్ అసోసియేషన్ అధికారులు మీడియాతో పంచుకున్నారు. 'శుక్రవారం కేకేఆర్ ఫ్రాంచైజీ తీసిన ఫేర్‌వెల్ వీడియో షూట్‌కు గంభీర్ హాజరయ్యాడు. కేకేఆర్ అభిమానులకు అతను ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియజేస్తూ ఫ్రాంచైజీకి గుడ్‌బై చెప్పాడు.'అని సదరు అధికారి తెలిపాడు. ఇక టీమిండియా హెడ్ కోచ్‌గా బీసీసీఐ ప్రకటించిన వెంటనే కేకేఆర్ గంభీర్‌కు సంబంధించిన ఫేర్‌వెల్ వీడియోను అభిమానులతో పంచుకోనుంది. అయితే కేకేఆర్ ఫ్రాంచైజీ అధికారులు మాత్రం గంభీర్ పర్సనల్ టీమ్ ఫేర్‌వెల్ వీడియో షూట్ చేసిందని, ఫ్రాంచైజీకి సంబంధం లేదని పేర్కొన్నారు.

# భారత క్రీడాకారులను సన్మానించిన మహారాష్ట్ర ప్రభుత్వం

### భారత క్రికెట్ జట్టుకు రూ.11 కోట్ల రివార్డు ప్రకటన




టీ20 ప్రపంచకప్ 2024 టైటిల్‌ను గెలుచుకున్న భారత జట్టు గురువారం స్వదేశానికి తిరిగి వచ్చింది. బార్బడోస్ నుంచి ఢిల్లీ చేరుకున్న భారత బృందం ప్రధాని నివాసంలో ప్రధాని నరేంద్ర మోడీని కలిసింది. అనంతరం విజేత జట్టు ముంబైలో జరిగిన విజయోత్సవ పరేడ్‌లో పాల్గొంది. మెరైన్ డ్రైవ్‌లో రోహిత్ శర్మ అండ్ కంపెనీకి లక్షలాది మంది అభిమానులు చారిత్రాత్మక స్వాగతం పలికారు. అనంతరం మహారాష్ట్ర విధాన్ భవన్‌లో కెప్టెన్ రోహిత్ శర్మను సన్మానించారు. రోహిత్‌తో పాటు సూర్యకుమార్ యాదవ్, శివమ్ దూబే, యశస్వి జైస్వాల్‌లను కూడా మహారాష్ట్ర ముఖ్యమంత్రి ఏక్‌నాథ్ షిండే, డిప్యూటీ సీఎం దేవేంద్ర ఫడ్నవీస్ సన్మానించారు. కాగా, టీ20 ప్రపంచకప్ గెలిచిన భారత క్రికెట్ జట్టుకు మహారాష్ట్ర ముఖ్యమంత్రి ఏక్‌నాథ్ షిండే రూ.11 కోట్ల రివార్డును ప్రకటించారు.మహారాష్ట్ర విధాన్ భవన్‌లో జరిగిన ఓ కార్యక్రమంలో రోహిత్ శర్మ మరాఠీలో మాట్లాడుతూ.. "అందరికీ నమస్కారం.. మమ్మల్ని ఇక్కడికి ఆహ్వానించినందుకు చాలా ధన్యవాదాలు సీఎం సార్.. అందరినీ చూడటం చాలా సంతోషంగా ఉంది.. 2013లో చాంపియన్స్ ట్రోఫీని గెలవాలని చాలా ఏళ్లుగా ఎదురుచూశాం. ఇది కేవలం సూర్యకుమార్ యాదవ్, శివమ్ దూబే వల్లనో, నా వల్లనో జరగలేదు. జట్టు మొత్తం విజయానికి సహకరించింది. ఇలాంటి జట్టు లభించడం నా అదృష్టం. వాళ్లంతా పటిష్టమైన ఆటగాళ్లు" అని రోహిత్ శర్మ అన్నారు. సూర్యకుమార్ యాదవ్ కూడా తన చేతికి చిక్కినట్లు చెప్పారు. స్యూర్య కుమార్ పై జోక్స్ వేస్తూ.. అందరినీ నవ్వించారు.

ప్రతి అక్షరం - ప్రజల కోసం
రోమింగ్ న్యూస్
తెలుగు దినపత్రిక
Roaming News




## చీరకట్టు లో మేడం సార్ మేడం అంతే..!

జబర్దస్త్ షో ద్వారా తెలుగు బుల్లి తెర ప్రేక్షకులకు చేరువ అయిన యాంకర్ అనసూయ, ఆ తర్వాత పలు సినిమాల్లో నటించడం ద్వారా వెండి తెరపై మెరిసింది. ముఖ్యంగా ఈమె రంగస్థలం సినిమాలో పోషించిన రంగమ్మత్త పాత్రకు మంచి పాపులారిటీ దక్కడంతో టాలీవుడ్ లో మోస్ట్ బిజీ నటిగా మారింది. ఇద్దరు పిల్లలు ఉన్నా కూడా అనసూయ పడుచు అమ్మాయిలకు పోటీ అన్నట్లుగా అందంగా ఉంటుంది అనడంలో సందేహం లేదు. తాజాగా ఆమె షేర్ చేసిన ఈ ఫోటోలు చూపు తిప్పుకోనివ్వడం లేదు. ఎరుపు రంగు చీర కట్టు లో నడుము చూపించి చూపించకుండా, సింపుల్ అండ్ స్వీట్ మేకప్ తో భలే ఉందే అనిపించే విధంగా అనసూయ కన్నుల విందు చేస్తుంది. ఈ ఫోటోలను షేర్ చేయడం ద్వారా అనసూయ మరోసారి అందం విషయంలో వార్తల్లో నిలిచింది. గతంలో జబర్దస్త్ చేసే సమయంలో ప్రతి వారం అందాల ఫోటోల షూట్ ఫోటోలను షేర్ చేసిన అనసూయ ఈ మధ్య కాలంలో తగ్గించడంతో అభిమానులు నిరుత్సాహం వ్యక్తం చేస్తున్నారు. ఇలా రెగ్యులర్ గా అందమైన ఫోటోలను షేర్ చేయాలని ఫ్యాన్స్ కోరుకుంటున్నారు. ఇలాంటి ఫోటోలను చూస్తూ ఫ్యాన్స్ మరియు నెటిజన్స్ మేడం సార్ మేడం అంతే అన్నట్లుగా అల్లు అర్జున్ డైలాగ్ ను కామెంట్ చేస్తూ అనసూయ పై తమ అభిమానంను ప్రదర్శిస్తున్నారు. ఈ స్థాయి అందంగా ఉన్న అనసూయ ప్రస్తుతం పుష్ప 2 సినిమాలో కీలక పాత్రలో నటిస్తుంది. ముందు ముందు లేడీ ఓరియంటెడ్ సినిమాల్లో హీరోయిన్ గా కూడా నటించాలని ఫ్యాన్స్ కొందరు కోరుకుంటున్నారు. చాలా మంది టాలీవుడ్ హీరోయి-న్స్ తో పోల్చితే అనసూయ చాలా అందంగా ఉ న్నారు అనేది చాలా మంది అభిప్రాయం.



## చిరుత పిల్ల చెల్లి సూపర్ హాట్ ట్రీట్!

ఇన్ స్టా బ్యూటీ ఐశాశర్మ సూపర్ హాట్ సెన్సేషన్ గురించి చెప్పాల్సిన పనిలేదు. ఎప్పటికప్పుడు సూపర్ హాట్ ఫోటోలతో సెగలు పుట్టిస్తుంది. మోడ్రన్ దుస్తుల్లో..చిట్టిపొట్టి నిక్కర్లలో మంటలు రేపుతుంది. అమ్మడు ఎలాంటి పిక్ అయినా ఇన్ స్టాకి ఎక్కాల్సిందే. అక్కడ రచ్చ జరగాల్సిందే అన్న రేంజ్ లో ఎలివేట్ అవుతుంది. తాజాగా అమ్మడు గాగ్రా చోలీ దుస్తుల్లో తళుక్కున మెరిసింది. క్రీమ్ కలర్ డిజైన్ లో ఐశా ఎంతో అందంగా కనిపిస్తుంది. నెక్ ని నెక్లెస్ తో ఎంతో అందంగా అలంకరిం చింది. చెవులకు మ్యాచింగ్ రింగులు ధరించింది. స్కిన్ అండ్ డ్రెస్ కి ఫిట్ అయ్యేలా హెయిర్ ని గోల్డ్ కలర్ లోకి మార్చింది. అవన్నీ పక్కనబెడితే ఒక క్లోజప్ షాట్ లో చోలీ దుస్తుల్లో సైతం అమ్మడు అందాల విందు చేసింది. క్లీవేజ్ ని అంతే హైలైట్ చేసింది. అమ్మడి సంతోషమంతా ఆ నవ్వులోనే కనిపిస్తుంది. ఆ సిరీస్ కి సంబంధించిన ఫోటోలు కొన్ని నెట్టింట వైరల్ అవుతున్నాయి. అభిమానులు తనివి తీరా చూసి ఆస్వాదిస్తున్నారు. నటిగా సక్సెస్ కాకపోయినా ఇన్ స్టా క్వీన్ గా వెలిగిపోతుందంటే? అమ్మడి బ్యూటీనే కారణం. ఫేమస్ అవ్వడానికి సినిమాల్లోనే నటించాలా? సోషల్ మీడియాతో ఎంత పాపులర్ అవ్వొచ్చని నేటితరం భామలు రుజువు చేస్తున్నారు. అందులో ఐషా శర్మ ముందు వరుసలో ఉంటుంది. అలాగని అమ్మడు సినిమా అవకాశాలు లైట్ తీసుకో లేదు. తన ప్రయత్నాలు తాను సీరియస్ గానే చేస్తోంది. కాకపోతే సొగసరికి టైమ్ కలిసి రావడం లేదు. మరోవైపు సిస్టర్ నేహాశర్మ కూడా సిస్టర్ కోసం పరిచయాల్ని తవ్వి తీస్తోంది. నీ దేనికైనా టైమ్ రావాలి. ఐశా విషయంలో ఆసమయం ఆలస్యమవుతోంది. అప్పటి వరకూ నీరిక్షణ తప్పదు.



## కళ్లు మిరుమిట్లు గొలుపుతున్న అందం

టాలీవుడ్ లో ఒకానొక సమయంలో అత్యంత బిజీ హీరోయిన్ గా సినిమాలు చేసిన రకుల్ ప్రీత్ సింగ్ ఆ తర్వాత కాలంలో కోలీవుడ్ మరియు బాలీవుడ్ లో కూడా ఎన్నో సినిమాల్లో నటించింది. హిందీలో కేవలం ఏడాది సమయంలో అరడజను సినిమాల్లో నటించడం ద్వారా స్టార్ ఆఫ్ ది ఇయర్ అన్నట్లుగా నిలిచింది. ఆ స్థాయి నుంచి ఇప్పుడు ఏడాదికి అన్ని భాషల్లో కలిపి కనీసం ఒకటి రెండు సినిమాలు కూడా చేయలేని పరిస్థితుల్లోకి రకుల్ ప్రీత్ సింగ్ చేరుకుంది. ఆమెకు ఉన్నట్టుండి ఆఫర్లు తగ్గడం అందరిని ఆశ్చర్యానికి గురి చేస్తున్నాయి. అందం విషయంలో మునుపటి కంటే బెటర్ అనిపించుకున్నా కూడా ఆఫర్లు మాత్రం రావడం లేదు. నిజంగానే నడుము అందం చూపిస్తూ, క్లీ వేజ్ షో తో మతిపోగొడుతున్న రకుల్ ప్రీత్ సింగ్ అందం గురించి ఎంత చెప్పినా తక్కువే. ఈ స్థాయి అందంగా ఉన్నా కూడా పాపం రకుల్ ప్రీత్ సింగ్ కు చాలా త్వరగా ఆఫర్లు తగ్గి పోయాయి. ముందు ముందు అయినా రకుల్ ప్రీత్ సింగ్ మళ్లీ బిజీ అయ్యేనా చూడాలి. ఈ మధ్య కాలంలో సినిమాలు రాకుంటే వెబ్ సిరీస్ లు, ఇతర మార్గాల ద్వారా ప్రేక్షకులకు హీరోయిన్స్ చేరువ అవుతున్నారు. మరి రకుల్ ఆ ప్రయత్నాలు చేస్తుందా అనేది చూడాలి. ఇటీవలే పెళ్లి చేసుకుని కొత్త జీవితం మొదలు పెట్టిన రకుల్ ప్రీత్ సింగ్ ముందు ముందు మరిన్ని సినిమాలు చేయాలని ఆశిస్తుంది, ప్రేక్షకులు కూడా అదే కోరుకుంటున్నారు.

Printed, published and owened by GOTTIPARTHI MADHURI, printed at MADHURI OFFSET PRINTERS H.NO 3-133, BC colony yadagirigutta, dist : Yadadri Buvanagiri pin : 508115, Ts Publictions at Madhuri publications. Editor : GOTTIPARTHI BHASKER. RNA TELTEL /2021/80986